శ్రీమత్పరదేవతాయైనమః

శ్రీ

పాండవజననము

శ్రీతిరుపతి వేంకటేశ్వరులచే

రచింపఁబడినది

ఆరవ కూర్పు 1000 ప్రతులు

ప్రకాశకులు:

వేంకటేశ్వర పబ్లికేషన్సు

కడియం P.O.

తూ. గో. జిల్లా.

1972

[వెల రు 2-25

అచల పరిపూర్ణబోధ సిద్ధాంతగురుపీఠ

సాంప్రదాయక గ్రంథముల వివరము.

శ్రీశివరామదీక్షితీయము. చలాచల వాక్యములు సదృష్టాంతములు.	మొదటి భాగము	2—8—0
శ్రీశివరామదీక్షితీయము ద్వాదశీ భావము.	రెండవ భాగము	2—8—0
బృహద్వాశిష్టము షోడశిభావము స్వప్న దృష్టాంతములు.	మూడవ భాగము	4—0—0
బృహద్వాశిష్టము అచలబోధ ద్రాష్టాంతములు.	నాల్గవ భాగము	3—0—0
అచలపరిపూర్ణ రాజయోగీయము నిజప్రబోధ విధానము.		8—0—0
రాజయోగీయ పరిపూర్ణ రాజయోగములు.		3—0—0
ప్రబోధ చూడామణియను శక్తిద్వయ నిరాసకంబైన శుద్ధనిర్గుణ తత్వ కందార్థదర్వులు, కందపద్యములు.		5—0—0
పరిపూర్ణబోధ సిద్ధాంత శిరోమణి.		4—0—0
పరతత్వసుధాబ్ధి చంద్రోదయమను అచలబోధ శిఖామణి పూర్వోత్తర భాగములు.		3—0—0
సత్యవేదాంత సిద్ధాంత సారసంగ్రహం బసవశతకం.		1—8—0
వేంకటేశ్వరావధూత వాక్యత్రియము పరిపూర్ణబోధామృతమను మహాఅద్వైత సిద్ధాంత పరతత్వ కందార్థములు.		3—0—0
సద్గురుభక్త శతకము సాంఖ్యతత్వములు		1—4—0
శుద్ధనిర్గుణ పరతత్వ బోధామృత కందార్థ దర్వులు కందపద్యములు.		1—4—0
సుజ్ఞానదీపమను గురుగీత తాత్పర్య సహితము.		1—8—0
భూమానంద వాక్యత్రియము.		1—8—0
భద్రాద్రిరామశతకము విశేషార్థ సహితము.		1—8—0
భక్తజనముక్తావళి అను సద్గురు సంకీర్తనలు.		1—0—0
శ్రీశివరామదీక్షిత గురుపీఠ అనుష్టానవిధి.		1—4—0
పరిపూర్ణసిద్ధాంత ప్రకాశిక.		0—8—0
శ్రీశివరామదీక్షిత గురుపీఠ రాజయోగాశ్రమ నియమావళి.		0—8—0
సద్గురు బోదామృతము.		1—0—0
అభినవ దీక్షతీయము.		3—0—0

ఈ గ్రంథములు వలయువారు:—

పొన్నాల రాజయోగి అచల గురుపీఠము

నెం॥ 2362, కంజరిగూడెం, రాజయోగాశ్రమము, సికింద్రాబాదు. అని వ్రాయవలయును.

ఓం

శ్రీమత్పరదేవతాయైనమః

పాండవజననము

ప్రథమాంకము

[నాంది]

మ. కరమున్ స్వచ్ఛమొకండు వేఱొకఁడు రక్షశ్చక్రసంహారి భీ
కర మింకొక్కఁడు శత్రువర్గమునకున్, గాండావళీశిక్షకున్
గురు వొక్కం డరికంఠలుంఠనవిధిన్ గ్రూరం బొకం డిట్టి శ్రీ
హరిపంచాయుధముల్ గడంగి జగదాహ్లాదంబుఁ గావించుతన్.

[నాంద్యంతమున సూత్రధారుఁడు ప్రవేశించును]

సూత్ర-(తెరవంకఁ జూచి) ఆర్యురాలా! సభ్యులు నాటకారంభమున కెదురుచూచుచున్నట్లు కొన్ని సూచనల వలనఁ దెలియవచ్చుచున్నను, ఇంకను దెర బయలుదేఱవేమి?

నటి - (ప్రవేశించి) ఆర్యపుత్రా! ప్రకృతోచిత సామాగ్రీ సంపాదన పరాయణత్వమున నింతవరకు నాలస్య మొనరించినందులకు మన్నింపుఁడు. కర్తవ్య మాజ్ఞాపింతురుగాక.

సూత్ర-కర్తవ్యమున కేమున్నది? అటు చూడుము.

తే. గీ. సభయె గా దది సంద్ర మో సరసిజాక్షి!
అందు మన నాటకం బను యానపాత్ర
మిపుడు చరియింపవలెఁ గదా! యింపు గదురఁ
గర్ణధారివిగా నుండి కడపు మీవు.

నటి - (తనలో)మత్స్యగంధిని గమ్మందురు కాఁబోలును. (ప్రకాశము) ఆర్యా! నేను గడపుట యెందులకు? తామే సర్వమును నిర్వహింపఁ గలరు.

నటి - (యోజించి) పాండవజననము కాదుగదా ?

సూత్ర-(సంతోషముతో)

తే. గీ. అంత సులభమునుం గాక యంత దుర్ల
భమ్మునుం గాక మధ్యమపణితినలరు
పద్యమునఁ గల్గు వ్యంగ్యంబు పయికిఁదీయ
నేర్చితివి నీదుభర్త వర్ణింపఁ దగఁడె ?

[కౌఁగిలించుకొనఁబోవును]

నటి - (సిగ్గుతోఁదలవంచుకొని కొంచెము తొలఁగి) ఆర్యా ! దీనికినిఁ గవులు తిరుపతి వేంకటేశ్వరులేనా ?

సూత్ర-నీ కొక్కటే గుఱుతును జెప్పుచున్నాఁడను. భారతకథను దెలుఁగులో స్వతంత్రించి నాటకముగా రచించినవారేలేరు. ఒకవేళ నున్నను పాండవ పదచిహ్నితమగు నామముంచినవారు లేరు. ఉన్నను సుప్రసిద్ధులు లేరు.

క. పారాశర్యమునీంద్రుఁడు
భారతమును వ్రాసెఁ దెలుఁగుపఱచిరి కవితా
స్వారాజు లొక్కమూఁగురు
వీరిరువురు నాటకముగ వెలయించిరిలన్.

(తెరలో) ఎవరక్కడ ? పుట్టనిబిడ్డకుఁ బేరు పెట్టుచున్నారు ? పరిశుద్ధమగు పరాశర శబ్దమున కపత్యప్రత్యయ మనెడి కళంకమును గూర్చు సాహసము గూడనా ?

సూత్ర-(విని) తీర్థయాత్రార్థమై బయలువెడలిన పరాశరమునీంద్రుని మాటలు వినవచ్చుచున్నవి. మన మీపాటికి నరుగుదము రమ్మి.

(నిష్క్రమింతురు.)

ప్రస్తావన.

శ్రీశివరాదీక్షిత గురుపీఠ అనుష్ఠానవిధి

గురుపరంపరధ్యానం

ఓం నమో బ్రహ్మాదిభ్యో బ్రహ్మవిద్యా సాంప్రదాయ కర్తృభ్యో వంశఋషిభ్యో మహద్భ్యో నమోగురుభ్యః సర్వోపప్లవ రహిత ప్రజ్ఞానఘనప్రత్యగర్థో బ్రహ్మైవాహమస్మి అహంపదారరహితః.

శ్లో॥ శ్రీ బ్రహ్మవిద్యా గురువిష్ణుసూర్యం । శ్రీయజ్ఞవల్క్యం జనకంశుకంచ
సాందీపమీశం కృష్ణంచఅర్జునం । వందేగురున్మే గురుపాదుకాంతం॥

శ్లో॥ శ్రీధరస్వామినంనిత్యం । బోధకారణమవ్యయం
భావతీతమహంవందే । సుఖజ్ఞానైకనిర్మలం॥

శ్లో॥ వందారుజనమందారం । వందేహంతన్నిరంతరం
రామద్గువంశజంశుద్ధం । శివరామాఖ్యదీక్షితం॥

శ్లో॥ కామాదిరిపుహంతారం । కరుణ్యామృతసాగరం
కంబాలూర్యప్పరావాభి । దానంవందేద్యమద్గురుం॥

శ్లో॥ శ్రీమత్పరశురామాన్వ । యాబ్ధిచంద్రమనోరమం
నిత్యానందమహంవందే । సీతారామగురుంపరం॥

శ్లో॥ శ్రీమత్కారుణికంమహగుణనిధిం । పూర్ణప్రభాభాసురం
నిర్ద్వంద్వంనిరపేక్షకామమమలం । నిస్సంగమాద్యంవిభుం
నిత్యానందమయంనిరిహమతులం । నిర్ముక్తకర్మాధికం
శ్రీకృష్ణాఖ్యగురుంభజేహమనిశం । శ్రీచిత్తసంతోషణం॥

శ్లో॥ నిత్యంసాంద్రకృపారసంవిదితభా । వాభావమత్యున్నతం
ద్వంద్వాతీతమమత్పరంపరమక । ల్యాణాత్మతత్వంవిదుం
బ్రహ్మానందమయంసుబోధనిలయం । స్వానందభావంసదా
శ్రీమద్భాగవతాన్వయాబ్ధివిలసత్ । శ్రీకృష్ణచంద్రంభజే॥

శ్లో॥ శ్రీవత్సగోత్రకలశాంబుధి పూర్ణచంద్రం । శ్రీకృష్ణపాదకమలామృత ।
పానభృంగం । శ్రీపీలుఖానవంశాంబుధి రేవజాతం ।శ్రీలక్ష్మణార్యమనసా।
స్వగురుంభజామి॥

శ్లో॥ అచలపరపూర్ణ కేవలాత్మసస్వరూపకం। పీలుఖానలక్ష్మణప్రభు దేశికేంద్రకారణం ।
బృహద్వశిష్ఠసద్విచారసాధుమార్గవర్తనం । సచ్చిదానంద వేంకటేశ।సద్గురుంభజే॥

శ్లో॥ వెంకటేశ్వరపాదార । విందామృతరసాయనం
పిపస్మత్తమనోభృంగం । హనుమంతంగురుంభజే॥

శ్లో॥ వేదశాస్త్రవిధిఖ్యాతం । పూర్ణబోధోపదేశికం
సుగుణాకరందయానందం । రాజయార్యగురుంభజే॥

శ్లో॥ అస్మద్గురుసమారంభాం ॥ కృష్ణసాంధీపమధ్యమాం
శ్రీమహావిష్ణుపర్యంతాం ॥ వందేగురుపరంపరాం॥

యిట వచ్చుచున్నాఁడు. నన్నుం గూడ నవలియొడ్డు చేర్చిన పిదపఁ బొమ్మనియెద.

[అంత దాశుఁడు ప్రవేశించును]

దాశు - (తనలో) మరల నెవరో యొక జడదారి గాఁబోలును వచ్చు చున్నాఁడు. నేఁ డేమోకాని యెంతసేపటికిని నాకుఁ గూటికే తీఱి నదికాదు. ఎప్పటితిండి? పొద్దుపొడుపువేళఁ దిన్నతిండి. ఏ మైనను కూడుగుడిచిన పదఁపడిఁగాని యీ యనను దాఁటింపఁ జాలను. (తలవంచికొని పోవుచుండును.)

పరా - (సమీపించి) ఏమోయి మరకాడా! న న్నావలికి దాఁటింతువుగాని రమ్ము.

దాశు - (తేటిపాఱఁజూచి) అయ్యా! దండ మండి. దయచేసి యయ్యెడఁ గూర్చుండుండి. మాపిల్లదాని నంపించెదను. అదిమిమ్మల నవల దింపి రాఁగలదు. నాకు సెలవొసంగుఁడు. కూటివేళ దాఁటిపోవు చున్నది. (నిష్క్రమించును)

పరా - (తనలో) ఓహో! యేమి వీనియోగ్యత? నా ప్రయాణమున కభ్యంతరము లేకుండఁ దన కొమిరె నంపనెంచినాఁడు. కానిమ్ము. ఇంతలో నీ యేటియొడ్డునంగల వృక్షరాజముల సొబగుం దిల కింతుఁగాక. (పరికించి)

సీ. కొమ్మలు దిగవంచి గొడుగుల చందాన
సేవించుచున్నట్టి చెట్లు గొన్ని
జలజలమనఁగఁ బుష్పముల నెల్లెడరాల్చి
కై సేయుచున్న వృక్షములు గొన్ని
పాఱుటాకులను గుప్పలు తెప్పలుగ నించి
ఛాదించుచున్న భూజములు గొన్ని
కడుబెడం గడరు పుష్పొడులచే నొడలెల్ల
మెఱయించుచున్నట్టి తరులు గొన్ని

మత్స్య-(తనలో) ఈ యనఘుఁ డేమో యోజించుచు నా మాట విని పించుకొన్నట్లే లేదు. "త్వరలో నమ్మునివరు నవలి కనిపిర" మ్మని తండ్రి నా కానతిచ్చెగదా! తడవుచేసితినేని జనకు నాజ్ఞ ననాదరించిన దాన నగుదును. కావున నమ్మహాసీయు నిఁక నొక పరి వేగిరించెద. (ప్రకాశము) స్వామీ! తడయక దయసే యుఁడు. మిమ్మవల దింపి నేను వెనువెంటన యిటకు రావలయు.

పరా - (తనలో) ఔరా! యీ మాటల పొందిక! ఇట్టి పలుకులతో నీ కన్నియ యెవరి నేమి కోరినను వృథా పోదు. (ప్రకాశము) ఇదిగో వచ్చుచున్నాఁడను. (పుట్టెనెక్కి మరలధ్యానించుచుండును.)

మత్స్య-(పుట్టెను తెడ్డుతో నడుపును)

పరా - (తనలో) ఇప్పటికిఁ దేలినది. ఈ సుందరి వసువీర్యసంభవ. ఈపె తల్లి నిక్కముగా నచ్చరయే కాని శాపవశమున మత్స్యమై యీ బాలను గడుపున ధరించియున్న కాలమున నీ దాశరాజు భృత్యులకుఁ జిక్కినది. వా రా చేఁప యందమున కచ్చెరువంది తమ రాజునకుఁ గానుక వెట్టిరి. పదఁపడి యద్దాని గర్భమ్మున నిక్కన్నియయు నిఁక నొక బాలకుండును జన్మించిరి. ఈపె సర్వథా మాన్యురాలుగాని కేవల నీచురాలుగాదు. (యోజించి)ఏమో నామన మి త్తరలాక్షిం దగిలి మరలకున్నయది. ఇందుపాయ మేమి? (పరికించి) ఈపె నా వంక కేనియుం జూడక పుట్టె నడిపించుచున్నది. కొంచెము పలుకరించి చూతునా? (సంశ యించి) మాటలాడదేమో? (ధైర్యముతో) ఆడనిచో బలాత్క రించి యేని కృతకృత్యుఁడ నయ్యెద. ఇట్టి రహస్యసమయమున న న్నెవ రేమి సేయుదురు? (యోజించి) ఎట్టి గోప్యకృతులనైనఁ బంచభూతములును సూర్యచంద్రులును బరమాత్మయును జూచు చుందురుగదా? ఇదిగాక నేఁ జింతించిన పని యోగ్యుల కుచి తమా? ఔచిత్యము మాటట్టులుండ బలాత్కరించుట యెంత నీచ కృత్యము? (ఆలోచించి) అయినచోఁ గర్తవ్య మేమి? (నిశ్చ

ఘనులూ॥ శ్రీమించునప్పయ్య శిష్యుడైనపరుశు । రామసీతారామ । స్వామికిభక్తుండు । యామహాభాగవతకృష్ణ । యార్యులకుప్రియశిష్యపరం । ధాముడౌఫిల్ఖానలక్ష్మణస్వామి పారంపరులుశివ । రామదీక్షితులూ । వారికిశిష్యులైనట్టిఘనులూ ॥౫॥

౬ కం॥ ఆలక్ష్మణార్యకరుణకృ । పాలుడుపగడాల వెంకటాచార్యులకు । పాలిటిభక్తుండైన దయాలుడు । హనుమంతయోగి ।యార్యులకిగనూ శిష్యుఁడౌద । యానందుడగునూ । వాలాయముగను పొన్నాలరాజయార్య । మేలైనభక్తుండు । యీ వీరాచార్యులు । చాలగనుశోధించిగ్రంధము । సదమలంబుగ వ్రాయబూనెను । శీలులై యెవరెరిగియున్నను । జననమరణములేదుభూమ । యార్యులకిగనూ । శిష్యుండౌ దయానందుడౌనూ ॥౬॥

౭ కం॥ తెలుగునగలవీపద్యం । బులగనినరయకనుదూర । మునుజేయకుడి కలనైనయాంధ్రిసంస్కృత । ములజదివినవాడగాను । ముట్టిచూడండీ । తప్పులు వదిలిపెట్టిచదవండీ । అలఛందస్సును కావ్యములుజూడకనేపద్య ॥ ములజెప్పితిని తప్పొప్పులుదిద్దెదనియిట్లు । పలికితినిమాగురునికృపచే । ఇలనుచెరుకుకువంకయుండిన దొలగిపోవునెదానిరుచి । కరమపుడెపానముజేసినట్టు॥ ముట్టిచూడండీ । తప్పులువదిలి పెట్టిచదువండీ ॥౭॥

౮ కం॥ తప్పొప్పులులేకుండగ । జెప్పుటనాతరమెకృతిని । జెప్పితివినిమా యప్పులుగనిమీరిందులో । తప్పొప్పులుదిద్దుటకునూ । దయజేయవలెనూ । వేడితిని మీదయకుపాత్రుడనూ । గొప్పవాడనుగాను జెప్పితిమీసుతుని । తప్పుమన్ననజేయ తమరేకనితరూలు । వొప్పజాలరులోకముల మీకెప్పటికిదెలసున్నసంగతె । జెప్ప నెంతటివాడమీమది । కొప్పెనవినిచదివిచెప్ప॥ దయజేయవలెనూ వేడితినీ మీదయకు పాత్రుడనూ ॥౮॥

౯ కం॥ యింపైనపద్యములుగని । సొంపుగవిననేర్చువారె । సురటీలనుచున్॥ పెంపుగజేతురుగనిభమ । కుంపటిలోనుండునట్టి । గుణహీనులెవరూ । దెలియరు దీనిగనుగొన్నవారు । సొంపైనదర్పనపెంపేమిఅంధూన । కింపౌనెసతిచక్కనిరూపు షండుడు । దింపజాలడుయవ్వనమువర్ణింపనేర్చునె పురుషుడైతెను । కంపమును వదిలించుటకునివి । కెంపులనితలపోయనట్టి॥ గుణహీనులెవరూ । దెలియరుదీనిగను గొన్నవారు ॥౯॥

౧౦ కం॥ వినరయ్యచదువరులునా । మనవిదెనాపాలిగురుని । మన్ననకృపచే । వినజెప్పితినీబోధను । విననితరులుగోరియున్న । వినగూడదనుచూ । కపటాత్ముడు వినమనసూవిరచూ । తనగౌరతనుజేయరనెటివానికియిట్టి । ఘనబోధమర్మంబుగనునె పతివ్రతధర్మ । మునువహించనిసతికిమెప్పుగవినుమనుచు పతిభక్తిదెలిపిన । వినదు గదఅటువలెజనుడు । వేడుకతొఘనులేర్పరింపా॥ వినగూడదనుచూ । కపటాత్ముండు । వినమనసూవిరచూ ॥౧౦॥

రించుకొందుగాఁక ! (ప్రకాశము) పిరియభాషిణీ ! పుట్టె నట్టేట మునిఁగిపోవుననియా భయపెట్టెదవు ? మునుఁగ కుండఁగనే నీవు కడపఁగలవు. ఒకవేళ నీ వన్నట్టే మునుఁగుఁగాక.

ఉ. ఈఁదఁగ నేర్తువే కద శుభేక్షణ నీవు. త్వదాశ్రితు న్ననున్
గాదన కెట్టులేని యొక గట్టునఁ బెట్టకపోదువే ? చెలీ !
నీదయకల్మి నేను నొక నీరనిధిన్ తరియింపనుంటి నిం
దీఁదఁగలేకపోదునె ? యిదెంత ? భవత్కుచకుంభ సంభృతిన్.

మత్స్య-(తనలో) సర్వవిధముల నిమ్మహాసీయుని చిత్తము నా యందుఁ జిక్కినయది. వలదందునా ? శపించును. లేదేని కన్యకాత్వము నకు భంగము కల్గును. ఇందేమిగతి ? (పరికించి) ఒడు సమీపమునకు వచ్చితిమి. మరల నీయన నా యున్నచోటికి వచ్చు చున్నాఁడు. ఆహా ! కామాంధకార మెంత యవివేకమును బుట్టించుచున్నది ? (ప్రకాశము) స్వామీ ! యొకించుక తాళుఁడు. పుట్టె మునుఁగవచ్చు.

పరా -(చేయిపట్టుకొని) ఈ పుట్టెతో నిఁక మన కేమి యవసరము ? నన్నీమహా మోహసముద్ర ముత్తరింపఁజేయుటకు నీవే యొక పుట్టె వగుము. తడయకుము. (అని బతిమాలుచు, జుబుకము పట్టికొనఁబోవును.)

మత్స్య-(తొలఁగి) స్వామీ ! తమవంటివారి యాజ్ఞను నే నన నెంత ? ఎవ్వరైనను లోబడియే తీరవలయును. అయినను తప్పుగాఁ జూడక నా మనవి కొంచెము చిత్తగింపుఁడు.

ఉ. నీవు వసిష్ఠు మన్మఁడవు నేనొక జాలరివాని కూఁతురన్
భావమునందుఁ జూడు మిది భావ్యముగా దిటుచేసినన్ గులం
బా వెలిచెందు, మౌనివరులా హసియింతుర్రి, తపంబు నష్టమై
పోవు భవాదృశుల్ వెడఁగుఁబోకలకుం దగువారలౌదురే ?

క. తపమునకును వంశంబున
కుపద్రవము సంభవించు నూహింపక యి

వేమారువందనములనుజేసీ ॥ వెధదీర్పుమనుచూ । చంచలమొందె । మదిదెల్పూ మనుచూ ॥౨॥

౧౬ కం॥ చరణంబులపైవ్రాలిన । నరుగనిచిరునగవునవ్వినంతనెమరలన్ । కరములలేవగనెత్తియు । శిరమునహస్తంబునుంచి । చింతిల్లకురా । యీమాటనిశ్చయమానుకోరా । భ్రాంతిచెనిటురానుపనియేమికలిగెనో । సంతోషమునదెలుపు చింతలెందుకుయింక । రంతుజేయకునీకుయేథావంతమున్ననుదీర్తుసంశయ । మెంతమాత్రమునుంచకికరవ్వంతలోపలితనువుకొరకై॥ చింతిల్లకురా । యీమాటనిశ్చయమానుకోరా ॥౩॥

౧౭ కం॥ యీత్రోవనెవరుజూపిరి । యేతీరునపత్తివిటకునిదిసోద్యంబౌ । యాతోవలన్నివిడిచియు । యీత్రోవకురానుబుద్ధి । నెట్లుగలిగెనురా । సత్పురుషూలునెవరుజూపిరిరా । భూతిసంధానీత । భోగసంకల్పాము నేతీరుదప్పించి । నిటకువెంచేస్తివో॥ నీతలపుయేమున్నదాచక । నీస్థలంబునదెలియజలుకుమి । భీతహామువడబోకునీనాభేదమునువిడనాడుబుద్ధి ॥ నెట్లుగలిగెనురా । సత్పురుషూనునెవరుజూపిరిరా ॥౪॥

౧౮ కం॥ నేనెవ్వడయీజన్మం । బేనెత్తుటకారణంబిదేమిటనుండి । నేనరిగెదమరినెచటికా । నేనెట్టులకల్పనైతినేనుదీన్నెరుగా । లేకనుమీసన్నిధిజేరితినిగా । యోనిర్మలాకారయీనారజన్మము । రానుకారణమేమిరాజీవనయనయీ । మేనుసంబంధంబుతోమునులేనియీవిశ్వంబునాకును । పూనికతౌనైకప్రభేదము । తోనుదోచుచునుండెమో॥ నేనుదీన్నెరుగాలేకనుమీసన్నిధిజేరితినిగా ॥౫॥

౧౯ కం॥ తనుమనధనములమీదను । వినయంబుగునాసలన్నివిడచినగనినీ । కునులెస్సగవినుపించెద । ఘనమగునిజబోధదీన్ని । ఘనులెరగినారూ । విశేషాముగనిరోసినారూ । వినునీవెరుగుదువెట్లో । వినుపించెదనుబోధ । వినినమీదటనీనాపనిదీరుయెరుకాను । గనిభ్రమించుటదగదుకుచ్చిత । జనులకిదినేర్పరచరాదని । యనుచుపెద్దలుచాటుచున్నరు । నరయుమాసాందీపకృష్ణ॥ ఘనులెరగినారూ । విశేషాముగనిరోసినారూ ॥౬॥

౨౦ కం॥ జననమరణప్రవాహము । లణచెటిసబోధలెస్సయతుకగదయచెవినుపింపుమిపుడుమొ్రక్కెద । తనుమనధనములనుమీకు । దారబోసెదనూ । వ్యాసటలన్ని దీరజేయిగనూ । తనయుండుక్షుద్బాధయనియడుగకున్నాను । జననిరమ్మనిపిలచితినుమనదెబలిమీగ । కనికరంబువహింపుడికనేవినకయున్నకొట్టితిట్టుచు । ననుపవిత్రునిజేయుడిక । అనుదినముమీకర్పించితనువూ । దారబోసెదనూ । వ్యాసటలన్నిదీరజేయిగనూ ॥౭॥

౨౧ కం॥ తుమ్మెదకీటకమునుగని । నెమ్మనముప్పొంగదెచ్చినటువలెతనరూ । పమ్మునుజేయుటకొరకై । ఝుమ్మనినారవములేపి । జేసేనాలేదా । మునుపటిరూపుమాసేనాలేదా । రమ్మనీమదిసంశ యమ్ముదూరముజేస్తె । నుమ్మిబోధనుదిను కొమ్మి।

యానతి నిది మొదలుగ నీ
మేనన్ మృగమదపుఁదావి మేకొనుఁగాతన్.

ఇఁక మాఱాడక నన్నాదరింపుము. (మరలఁ జేయి పట్టుకొనును)

మత్స్య-(తన శరీరము నాఘ్రాణించుట నటించి) ఔరా! యీ మహాత్ముఁడు నా కెంతటి యుపకృతి నాచరించినాఁడు, ఇందుల కియ్యనఘుని కేమి ప్రత్యుపకారము చేయఁగలను? ఇట్లగుఁగాక. (ప్రకాశము)

ఉ. తుందుడు కింత చెల్లునె; బుధుండవుగావె? యెఱుంగవే? ధృతిన్
డెందము చిత్తవృత్తి నిటు చిందరవందర చేయనేల? నా
యందము నీ మనమ్మునకు నందినదేని భవన్మనోరథ
మ్మొందగఁదీర్తు నొద్దునకుఁ బోవఁగని మ్మెడుపమ్ము నిమ్మగన్.

పరా-(పుట్టె దిగి యాపె కరమును బట్టికొని దింపబోవును)

మత్స్య-(దిగి పుట్టె నొక కొయ్యకుఁ గట్టి యొడ్డెక్కును)

పరా-(మదనావేశముతోఁ గౌఁగిలింపఁ బోవును)

మత్స్య-(తనలో) ఇఁక నెట్లయిన నియ్యనఘుఁడు నన్ను విడువఁడు. నా తప్పిదము దల్లిదండ్రు లెఱుఁగకుండ నెట్లు దాఁచికొననేర్తును. (ప్రకాశము)

తే. గీ. కన్నియను నేను నాతోడఁ గలయనుంటి
వోమహాత్మ! యమోఘవీర్యుఁడవు నీవు
తల్లిదండ్రుల కే సమాధానమును వ
చింపఁగా నేర్తు? ననఘాత్మ! చెప్పుమయ్య!

మ. తలిదండ్రుల్ తల లెత్తలేక కడు వంతం న్మగ్ని యెగ్గింతు ర
న్నలుఁదమ్ముల్ పెఱవారి మోములు గనన్ శంకించి లజ్జింత్రు నె
చ్చెలులన్నన్ గడు గేలిసేయుదురు వాసిన్ బెండ్లిగాఁబోదు క
న్నెలకున్ జారుఁడొనర్చు వేఁకటుల వెంతేఁ జింతఁగల్పింపవే?

పరా-తే. గీ. నీకు నా పొందుఁజేసి కన్నెఱికమునకు
హాని వాటిల్ల కుండెడు నది యటుండఁ

౩ అచల లక్షణము. ౯

౨౭ కం॥ నీకిపుడుజెప్పబూనుద । దేకనుమిగబట్టబయలు నేకంబగుచున్ । లోకాలోకములెరుగక । ప్రాకటముగనిండియుండె । పాటించవోయీ । పరిపూర్ణాము సాటీలేదోయీ । యేకాంతముగాని నేనునీవనుకోక । సాకారసగుణావి వేకంబులును లేక జోకతోపరిపూర్ణమునకే జోలిబట్టదుచూడునిరతము । రాకపోకడలేకనున్నది । నీకునీవెతెలుసుకోని । పాటించవోయీ । పరిపూర్ణాము సాటీలేదోయీ ॥౧॥

౨౮ కం॥ పరిపూర్ణమచలమచలము । గురుగుహ్యమతీత పరమగోప్యమనంతం । పరమపదమ మృతభూమన । నిరహంకారంబుయనినా । నెరుగూమాబయలూ । అన్యంబేమి నెరుగాదీబయలూ । తిరముతానైతనకే చేటుపాటులులేక । పరిశుద్ధమై యుండె మరికేవలాత్మయౌ । తరుగువిరుగులులేకనిండిన । దానిలోపల దోచిపోయెట్టి । నెరుకతనువుల నెరుగరాకను నేకమై నిలచున్నదదుగో॥ నెరుగూమాబయలూ । అన్యంబేమి నెరుగాదీబయలూ ॥౨॥

౨౯ కం॥ పుట్టదొకప్పుడు నచలము । పుట్టించదుతనువునెరుక భూమండలమున్ । పట్టేమిలేనిబయలును । నిట్టిదియనిచెప్పుటకును । నెరుకలేకుండూ । తన్మాత్రాల కెరుగ రాకుండూ । పట్టాదుముట్టాదు కొట్టాదు సర్వంబు దట్టామైనిలచున్న బట్టబయలును జూడు । గట్టిమృదు శీతలముష్ణము । లెట్టిమలినముకంటకుండును । వట్టిఆశలలో బడకనీ గుట్టుదేశికుతోటిదెలియా॥ నెరుకలేకుండూ । తన్మాత్రాల కెరుగరాకుండూ ॥౩॥

౩౦ కం॥ యీ పరిపూర్ణపులోపల । రూపముశబ్దంబు స్పర్శ రుచిగంధంబుల్ । తాపత్రియములవస్థలు । నేపట్లనుబుట్టలేదు । నిజమూగజూడూ । బయలెరుకాని యెప రన్నాకీడూ । ఆపజ్యోతియుపృత్యా గాత్మసాక్షియుద్రష్టా । వ్యాపారములుమిథ్యా రూపా చిత్రంబులు । పాపపుణ్య విలాపసౌఖ్యము । బంధమోక్షసురాగణంబులు । భూపతులు స్థావరజగంబులు బుట్టలేదీయచలమందు॥ నిజమూగజూడూ । బయలెరుకాని నెవరన్నా కీడూ ॥౪॥

౩౧ కం॥ గుర్రిద్రష్టసగుణబ్రహ్మము । స్ఫురణయుగగనంబు మాయ సూక్ష్మాంశంబున్ । ధరణియుజ్ఞానమవిద్యయు । మరిచైతన్యంబుయాత్మ । మాయగాదోయీ । బయలందెరుక మరుపులేదోయీ । పరిపూర్ణమచలాము బ్రిమలేనిదైయుండు । స్థిరమైన దాంట్లో నస్థిరమెప్పటికిలేదు । మరణజాగ్రత సుషుప్తితూర్యము । నరయగను తనలోన లేక నిరతముగనొకరీతినున్నది । నెరుగుమాతన లోనలేనీ॥ మాయగాదోయీ । బయ లందెరుక మరుపులేదోయీ ॥౫॥

౩౨ కం॥ సురస్వప్నమరయనట్టుల । శిరిలేమినిదెలియనట్లు । చంద్రుడు దర్శం। బెరుగనిచందంబునయీ । పరిపూర్ణంబెరుగదేమి । పాటించవోయీ । పరితిలేనిదీ బట్ట బయలోయీ । హరితామసినిజూడ నగువెరగువైశ్వా । నరుడుచదలుబట్టూ బెరుగజాలని

మ. నిగమమ్ముల్ విడఁదీయువాఁడు సొబగున్నైర్మల్య దయాశత్వముం
డగువాఁ డుత్తముఁ డూర్జితాత్ముఁడు పురాణంబుల్ వెలిన్ జేసి యీ
జగతిన్ బేరును గాంచువాఁడు పరవిద్యాచతుర్యధుర్యుండు నా
దు గుణమ్ముల్ గలవాఁడు నీ కొక సుపుత్రుం డుద్భవించుం జెలీ?
[ముద్దిడుకొనఁబోవును]

మత్స్య-[తొలఁగి] మునీంద్రా! సర్వజ్ఞుండవగు నీకొకరు బోధింప వలసినది లేశమును లేదు.

తే. గీ. "దాశపుత్రిక తోడఁ బరాశరుండు
బట్టపగలు నదీతటీ భాగమందుఁ
దగులు సేసె" నటంచు వింతగ జనమ్ము
లాడికొను మాటలు సహింపనగునె? చెపుమ.

అదియునుం గాక.

తే. గీ. కాలనియమము పశుల సాంగత్యమున క
నవసరముగాని మనుజుల కట్లుగాదు
కాన నా మాట విని రాత్రికాల మబ్బు
దనుకఁ దాళుము పాపకృత్యం బిదేల?

తే. గీ. అరయుచున్నాఁడు నా తండ్రి యవలి యొడ్డు
నందు, మార్గస్థు లెవరేని యరుగుదేర
వచ్చు నేమైన నిటు పశువై ఖరినిఁ జ
రింపుటకు నా మనము సమ్మతింప దనఘ!

పరా - తలోదరీ! ఇప్పట్లు నీవు బోధించిన తెఱంగు గడు రమణీయము. ఇదిగో చూడుము. సర్వదృష్టినిరోధకం బగుమంచుం గల్పించుచున్నాఁడను. ఇంక నీ సందియము దొలఁగెనుగదా?

మత్స్య-(ఆశ్చర్యముతో) ఔరా! ఈ మహానుభావుని తపోమహిమ! ఏది గోరిన నదియె సంఘటించుచున్నాఁడు! ఇట్టి పరమపావనుని తను సంపర్కమున కెంతటి పుణ్యము చేసికొంటినో. (తలవంచి నిలువంబడును.)

౩౨ కం॥ జ్ఞానేంద్రియంబులైదన । మానసబుద్ధియునుచిత్తం మహాదాంకారం । బేనుకర్మేంద్రియంబులు । ప్రాణంబులునైదు సూక్ష్మ । పంచభూతములూ । యీయెరు కానే పంచమాతృకలూ । లేనితనువుసాంఖ్య మూనుగూడుకనాల్గు । మేనులవస్థాది తోనుప్రకాశించి । నేనునేననుచూనుమొదలే లేనిపోనటువంటి భ్రిమలను । పూనికల్ప నజేసుకొను చైతన్యమే యెరుకనుచుదెలియూ॥ పంచభూతములూ । యీయెరుకానె పంచామాతృకలూ ॥౨॥

౩౮ కం॥ భ్రిమనేసుమియెరుకన్నను । భ్రమయే బ్రహ్మంబు విష్ణు భ్రిమనే శివుడున్ । భ్రమనేకులగోత్రంబులు । భ్రమనేసతి సుతులుహితులు । భ్రమనేబాంధవులూ । తలిదండ్రులు । భ్రమనేసోదరులూ । భ్రమనేనీవునునేను । భ్రిమయే వైరాగ్యము । భ్రిమనేజీవాత్మాలు । భందమోక్షములన్ని భ్రిమనే భ్రిమలనుబెట్టుచుండును । భ్రిమనుదెలియని భ్రిమకులందరి భ్రమలముంచియు । జననమరణాపదలలో బడయ జేయుచుండునూ॥ భ్రమనే బాంధవులూ । తలిదండ్రులు భ్రమనేసోదరులూ ॥౩॥

౩౯ కం॥ యెరుకనగయింద్రజాలము । యెరుకనగనుమాయయండ్రు యెరుకన మిథ్య । యెరుకనగస్వప్నమందిర । మెరుకన నాల్గవశరీర మెరిగుండుసుమ్మీ । కదలిక తొడీ న్నెరిగరుగు సుమ్మీ । సురలన్న సురులన్న మరి బ్రహ్మాండములన్న । నరులన్న గిరులన్న మరిచరాచరమన్న । నరకస్వర్గములన్ననాదిగ । తిరిగి జన్మములెత్తు ప్రకృతన నెరుగుమాకాశాత్మకంబున । నెన్నియో గనిపించుకలగా॥ నెరిగుండూసుమ్మీ । కదలిక తొడీ న్నెరిగరుగు సుమ్మీ ॥౪॥

౪౦ కం॥ బలురోగంబులకొంపగు । మలములుమూడుండు చర్మ మాంసముల సికం । బులుయెముకనరముమజ్జా । దులుకరణాద్యవయవములా తోగూడియుండూ । భూతములైదు తోమెలగుచుండూ । జలబుద్బుదముతీరు క్షణకాలమునదోచు । యిల యెండమావులు నిలచుండనటువాలె । దలచిఅస్థిరమైనతనువెరు కలను రోసినచాలు నింతె । వలదుయిగయీ యితరమౌచదు ॥ వులతొపనిలేదెందు కెరుకా॥ తోగూడియుండూ । భూతములైదు తోమెలగుచుండూ ॥౫॥

౪౧ కం॥ పంచతన్మాత్రలాగుణ । పంచేంద్రియములుయవస్థ ప్రాణాదులిలన్ పంచభూతాత్మకంబగు పంచాదశయక్షరములా । ప్రభలమాయసురా । తనకుతానే । పరిణమించెనురా । యెంచి ప్రణవముమూల మంచువేదములూవ । ర్ణించుచుండెనుదాన్ని వేరుగసత్యంబాని । వాంఛలనుబడబోకు ప్రణవము । మించినా బ్రిహ్మంబటంచును । యెంచుకుమి అదియెరుకనేక । ల్పించుకునె ప్రికృతీ పురుషులై॥ ప్రభలమాయనురా । తనకుతానే పరిణమించెనురా ॥౬॥

౪౨ కం॥ రమ్మునిపిలువనిబయలున । తొమ్మిది ద్వారములు గలిగి తోలుప్రతిమమై । యిమ్మహిలోనానావిధ । బొమ్మలుగా మారులేని । పొడువాయెయెరుకా । అంత

ఓం

శ్రీమత్పరదేవతాయైనమః

పాండవ జననము

ద్వితీయాంకము

[అంత విరహావస్థతో శయనస్థుఁడై శంతనుఁడు ప్రవేశించును.]

శంత- (నిట్టూర్పు పుచ్చి)

ఉ. వేఁటకు నెందు కేగితి ? వివేకము నేటికిఁ గోలుపోయి యా
బోటిని గోరితిన్ సరియెపో ! యది సమ్మతిఁ జూపనేల ? య
య్యాటవికుండు దానిపిత యందుల కడ్డు వచింప నేల ? యా
హాటకగాత్రి కూటమి కటా ! యెటు లబ్బెడి నేది దిక్కుఁక౯.

కాలఁదిదినమ్ముల క్రిందటనే కదా నా ప్రియురాలు జాహ్నవి కొమరుని నాకు నప్పగించి "వీఁడు సర్వవిద్యలయందును విద్వాంసుఁడయ్యె నిఁక వీనికి యౌవరాజ్యపదము నొసంగు" మని చెప్పి యంతర్హితయయ్యె. దాశరాజు తన దౌహిత్రునకు రాజ్య మీయవలయుననియు లేనిచోఁ గామిఁ రెసీయ ననియు నిష్కర్షగాఁ జెప్పినాఁడు. అందులకే యొప్పుకొంటినేని —

మ. "కౌమరుం డుండఁగఁ బెండ్లియాడు నవివేకుం" డంచునే కాక పు
త్రు మహీరాజ్యభరంబు పూనుపఁడహో ! దుష్టుండు వీఁడంచు లో
కము నిందించు నశించు ధర్మము యశఃకాముల్ మహీపాలు ర
క్రముఁ డీతండని గేలిసేసి కడు ధిక్కారింతు రెక్కాలమున్.

ఎట్లయినను అ త్తలోదరినిఁ గొనికాని జీవింపఁజాలను. (మెచ్చుతో)

ఉ. ఆ యలరారు చూపులయొయ్యారము నాగమనంపు సౌరు నా
ప్రాయము తీరు నామురువు పల్కుల సొంపును నాయురోజ సు

౫ యెరుకోత్పత్తి లక్షణము లా

౪౭ కం॥ పరమేష్ఠికొడుకుకైనను । తరమాయీయెరుకపుట్టుస్థానముదెలియన్ । నరుడెంతవాడుదెలియగ । గురుపుత్రుండైనగాని । గుట్టుదెలియునురా । నిరహంకార గురువులెరిగిరా । గురుసూచనయులేని నరులునిర్జరులైన । తరమాయెరుకపుట్టూ స్థానంబుదెలియూట । ధరణీశతకోటిసాధన పరులుపండితవరకవీశ్వరు । లెరుగజాలరుబోధ మర్మం । బెరుగువారికెదీనిలోనీ॥ గుట్టుదెలియునురా । నిరహంకార గురువులెరిగిరిరా ॥౧॥

౪౮ కం॥ దారిలొరజ్జువుసర్పము । యేరీతిగతోచబడెనో యీతనువెరుకల్ । నీరెండమావులట్లనె । దారువపురుషునిగదోచె । తనయగుర్తెరుగూ । భ్రమమూలమంచవవోయిమరుగూ । వారాసిలొలేక వచ్చిహెచ్చియుచచ్చూ । చేరీతొఝషములట్లారీతిగనెయెరుక । తోరమౌబయలందులేకనె । దోచెనీస్వప్నా విధముగను । పోరయింతకు వేరుగలదన । లేరుయెంతటివారలైనా॥ తనయగుర్తెరుగూ । భ్రమమూలమంచనవోయిమరుగూ ॥౨॥

౪౯ కం॥ లేనికలగలిగినప్పుడు । నానాచిత్రములు శైన్య నటనలుమాయల్ । నేనుగులుయశ్వరథములు । సేనలు సేనాధిపతులు । క్షితిపాలకులునూ । మంత్రులువేశ్య సతిసోధరులునూ । నానసింధుతరంగ నగములెల్లనుదాటి । దానవారయులౌను తాను గాంచినయట్లు । లేనికలమేల్కొన్నమీదట । తానుతనకలచేష్టరీతిగ । లేనియీయెరుకట్టె తొచియు । గానబడదీబయలులోన॥ క్షితిపాలకులునూ । మంత్రులువేశ్య సతిసోదరులునూ ॥౩॥

౫౦ కం॥ వినరాచైతన్యంబున । జనియించెను మాయజగము జెప్పెదవంధ్యా । తనయులకీతిగదోచెటి । దనురాసంశయమునుంటె । యడుగుమిప్పుడునూ । గురుచరణాము విడువకెప్పుడునూ । మనసందునుంచూమి మరికుందేటికిచెవులు । గనిశృంగములుగభా వనజేసిశాస్త్రముల్ । ఘనముగా రచియించి పండిత కవులుగాబరచేతగలవని । యనిరిగానినబద్ధమేయెరు కనియునీకు వచింపుచుంటి॥ యడుగుమిప్పుడునూ । గురుచరణాము విడువకెప్పుడునూ ॥౪॥

౫౧ కం॥ రాతీవిగ్రహములోపల । నేతీరునయుండుదైవ మెరుగవెనీవు । యీరున యీలేనెరు । కేతానైతోచుచుండె । నెరిగుండులెస్సా గురుకృపలేకవదులాదీపిస్సా । రతామునొకరీతి నిలచున్నబయలందు । నరులుకొందరునీలా మరసిబయలేయానీ । మురసనట్టుల బట్టబయలున । మరియి గేదియుయెరుక జననం । బరయుదురెయెందైనమల్లెల । ఫలములను ఫలియించినట్లు॥ నెరిగుండులెస్సా । గురుకృపలేక వదులాదీపిస్సా ॥౫॥

౫౨ కం॥ సత్యమగు బట్టబయలులో । సత్యంబుగలేని యెరుక జననంబెట్లొ । సత్యమగు గురునిజేరియు । ప్రత్యేకంబుగ విచారా 1 పద్ధాతిజేయా । జనియించదా

పరాయత్త చిత్తులై రాజకార్యములయం దనాదరము గలిగి శయన గృహమ్మునన కాలయాపనం బొనరించుచున్నారఁట! "కారణమే" మని మంత్రులడిగియును కృతార్థులు కారైరఁట! దేహమం దస్వాస్థ్యమేమో యనుకొందమన్న నయ్యది లేశమును గానరాదఁట! ఇఁక నేమి కారణమో కదా? (యోజించి) ఏమేని యగుఁగాక. ఆయన కోరికం దీర్పకపోతినేని నేను బుత్త్రుఁడ నెట్లగుదును?

తే. గీ. బ్రతికి యున్నప్డు మాటను బాటి చేసి
మృతి గనిన పిమ్మటను దగుకృతు లొనర్చి
యెవఁడు తండ్రికి సమ్మోద మెసఁగఁజేయు
వాఁడె పుత్త్రుండు సఫలంబు వాని బ్రతుకు.

క. "శ్రీరాముఁ డొక్కరుండును
బూరుం డొక్కరుఁడు దక్కఁ బుత్త్రులలోనన్
లేరు జనకు నాజ్ఞను గర
మారాధించిన వినీతు" లందురు పెద్దల్.

కావుననే వారి నిప్పటికిని గౌరవ ప్రశంసా పాత్త్రులలో నగ్రగణ్యులుగాఁ జెప్పికొనుచున్నారు.

క. వ్రతములుఁ దపములు జపములు
పితృసేవకు లొచ్చు తనదు పెంపున కెల్లన్
గతి తండ్రియె కావుననే
"పితృదేవోభవ" యటంచు వేదము పలుకున్.

(పరికించి) తండ్రిగారేదియో యోజించుచున్నారు. (సమీపించి నమస్కరించును.)

శంత- (కౌఁగిలించుకొని) కుమారా! ఆయెడఁ గూర్చుండుము.

భీష్మ- (కూర్చుండి) తండ్రీ! "మీ రేదియో తీరరాని విచారము మనమున నిడికొని కుందుచున్నా" రని మన మంత్రులు మొదలగువారు చెప్పికొనుచున్నారు. తమకును దుర్లభములగు కోరికెలు కలుగునా? అట్లయినచో నిఁక జగమ్మునఁ గృతార్థు లెవ్వరు?

౫౭ కం॥ వుళ్లక్కి యెరుకనిజం । బెల్లనునీకేర్పరింతు ప్రియముతొవినుమా । పొల్లనుదంచినబియ్యము । తెల్లనికాకులవిధంబు । దెలియుమీలాగూ । యిల్లెరిగెరుక తెలివినీవెగూ । పిల్లాలువుత్తుత్త బెల్లపొంటలుగురు । గుళ్లవండియుశేంచె గుడిచినట్లుల సుమ్మి । కల్లసంసారమునుగనినరు । లెల్లవిభ్రమజెంది తెలియక । నెల్లసుఖ దుఃఖంబు లోబడి । నెరుగకుండిరి యెరుకచేష్ట॥ దెలయుమీలాగూ । యిల్లెరిగెరుగా తెలివినీ వేగూ ॥౩॥

౫౮ కం॥ నీతాతతండ్రులెల్లను । నేతీరునగలరొవారి నెరుగుమొకటియున్ । నీతనయుడు రాకుండెన । దేతనయునిజూడు మొకటి । నిదిదృష్టాంతమురా । యీ రెంటినీ వెరిగీతెసరిరా । నీతనువుకలిమీని నిన్నట్లుజతజేయు । నేతత్వముండుదాన్నెర గీతివాసరియె । జూతుయిగనేనీచమత్కృతి । జూడుమిరనీనిజమునీవె । యీతరికనీక లిమిమృషయను కోతనయభ్రమలేనిదనుటా॥ యిదిదృష్టాంతమురా । యీరెంటినీ వెరగీతెసరిరా ॥౪॥

౫౯ కం॥ సుకుమారయెరుకభ్రాంతిని । వికసించుటఫలములేదు వినుమెట్లనినన్। వకబూరుగువనమునుగని । శుకములుయాపించిమిగులా । జూచుచుండెనుగా । ఫల ములకొరకై గాచుచుండెనుగా । వికసించియాఫలము బుకపల్గువతుగయ్యి । వెకసిపో యది గగనాముకుముట్టుటయుజూచి । శుకసమూహము లేచినట్టుల । జూడుమురలేనెరు కభ్రాంతియు । నొకరికైనను జిక్కదొబహు రకములైగనుపించెయెరక॥ చూచుచుండె నుగా । ఫలములకొరకై గాచుచుండెనుగా ॥౫॥

౬౦ కం॥ గట్టుకురాళ్ళనుమోసిన । యట్టులయీయెరుకజేయు నానాఫలముల్ దిట్టయినగురునిజేరియు । బట్టబయల్ యిట్టిదనుచు । భావించినపుడూ । భ్రాంతీలేకసే వించీనపుడూ । నట్టేటిలోపల ఘట్టీగలేనెరుక । పుట్టిమునిగినయట్లు బోయెసర్వము తాను । దట్టమైనిలచున్న యచలము కెట్టివస్తువబుట్టలేదని । గుట్టుదెలసిన పిమ్మటను పొయి నట్టెగదగురుశిష్యులిట్లూ॥ భావించీనపుడూ । భ్రాంతీలేకా సేవించినపుడూ ॥౬॥

ఇతి నిజానంద పోలోజు వీరాయాచార్య విరచిత
ద్వయాత్మ దోషరహిత పరమతత్వే
యెరుక మోక్షణన్నామ
షష్ఠోధ్యాయః

---

౭ మతాల లక్షణము ౧౨

౬౧ కం॥ మతవాదులు కొందరుతమ । మతమేగొప్పనుచు లేని మమతలచేతన్। ప్రతిబంధనమొనరించుక । గతిచెడివాదింపుచుండ్రు । గదరాయీనరులూ । నిశ్చలబోధ గనరైరి ప్రజలూ । మితమేర్పాటులుజేసి మేనగుర్తులుబెట్టి । క్షితితీర్థములుకొన్ని వెతకి

దీసికొని చని విద్యాబుద్ధులం జెప్పించి సత్యవాదిని గావున నప్పరమ
పావని తిరిగియు నా కప్పఁజెప్పె. అయిననేమి?

క. ఒకకొడుకు కొడుకునుం గాఁ
డొకకన్నును గన్ను గాదయో? పుత్రీ! యిం
కొకఁడేని యధమపక్షం
బకటా! యుండంగవలదె? యాత్మజుఁ డనఘా!

ఇందులకై నా మనంబు కడు వ్యాకులపడుచున్నయది.

తే. గీ. దాశరా జను నొండొక్క ధన్యతముఁడు
గలఁడు వానికి నొక్కతె గలదు కూఁతు
రాపె నా కిచ్చుటకు నాతఁ డడ్డదిడ్డ
ములుగ నేమేమియో చెప్పె మొన్నఁ దనయ.

దానిపై నింటికి వచ్చి యేమియుఁ దోఁపక యిట్లుంటి.

భీష్మ- (తనలో) "అతఁడు చెప్పిన యభ్యంతర మే" మని తండ్రిని గోరుటకన్న నయ్యెడ కరిగి యతని వలననే వినుట కడు నుచితము గదా! (ప్రకాశము) తండ్రీ! ఇందుల కింత చింతయేల? నే నిప్పుడ చని దాశరాజుం బ్రసన్నుఁ జేసికొని నీ కోర్కె నెఱవేర్తు. నా కాజ్ఞయొసఁగుము. (నిష్క్రమించును.)

శంత- (తనలో సంతోషముతో)

చ. కొమరుఁడ వన్న నీపె యిటు కోరిన కోరిక దీర్చు పుత్ర స
త్తములను వింటిమే? యకట! తప్పని యొప్పని నుంత సందియం
బు మది నెఱుంగకే కడఁగి పూని మదీప్సితముం బొనర్చు నీ
కమరెడిఁగాక స్వేచ్ఛ కనువై తగు జీవిత మేవిత బునన్.

సర్వవిధముల నీ యుద్యమంబు సద్యశఃప్రద మగుఁగాక! నీకు దాశుండు దాసుం డగుఁగాక!

[అంత దాశరాజు సహితముగా భీష్ముఁడు ప్రవేశించును.]

భీష్మ- (నమస్కరించి) తండ్రీ! ఇదుగో దాశరాజు! ఇయ్యనఘుండు తన పుత్రికను నాకుఁ దల్లిఁగాఁ జేయుట కంగీకరించెను.

౭ కం॥ ప్రాణాయామమువలనను । గానంబడు మోక్షమనుచు కాంక్షలుగలిగీ । నానాజనములుబలికిరి । వోనాముద్దుల కుమార । వొప్పాగవలదూ । జననముమరణ తిప్పాలుడుగాదూ । లోనదృక్కునుజేర్చి ధ్యానశీలుడవయ్యి ।జ్ఞానానందముబొంది కళబిందువులుగాంచి । ప్రాణమునుకుంభించి త్రికుట స్థానమందునజేర్చి ప్రణవ । గానమునువినుచున్నవారలు గాంచెదరు మోక్షంబటనిరీ॥ వొప్పాగవలదూ । జననముమరణ తిప్పాలుడుగాదూ ॥౭॥

౮ కం॥ యోగములుధ్యాననిష్ఠలు । యాగముజపతపములన్ని నహామావరణం । బేగదలేనహామైతెను । పోగొట్టుమునిలువకుండ । పోతేచాలన్నా । ఆపైబుట్టెబొయ్యేదేదన్నా । రాగద్వేషముసంచి తాగామికఫలసం । యోగాములేనట్టి యీగురుబోధాను । నీగురునిచేదెలసితివమును । పాగురువులేర్పరచుబోధలు । నేగతియుకొనసాగకనుగుర్తేగుగదపూర్ణమెరగీ । పోతేచాలన్నా ఆపైబుట్టుబొయ్యేదేదన్నా ॥౮॥

౯ కం॥ పామరులునడచెనడుకలు । నేమనివినిపింతునీమనిష్ఠలచేతన్ । భూమిలొగలిపెటితనువుకు । సామాన్యముపాట్లుబడరూ సద్గూరుపుత్రా । వారలనమ్మవద్దూపవిత్రా । కామమిడువలేని కర్మలస్థిరమైన । శ్రీమంతములజూచిచెడియిలనరులంత । యేమిలేనటువంటీకలలో । సామజంబులుదోచిమేల్కొన । కేమిలేకను పోయినట్లుల నెరుగుమిరపంచాదశాక్షరీ । సద్గూరుపుత్రా । వారల నమ్మవద్దూపవిత్రా ॥౯॥

౧౦ కం॥ శిఖరంబుపైకిబోవగ । నొకగ్రామముదాటిమరల నొకటెక్కువిధం । బకళంకమైనయీ । బోధకుపాత్రుండైనవెనుక । తానెహూళక్కీ । దెలిపేదేమి నేనెహూళక్కీ । తానెలేకనువచ్చి తానెతననెరిగిన । తానెలేకనెపాయెతనకుమూలములేక । తానునేననరాకసర్వము । పూనియున్నదిబట్టబయలే । గానిఅన్యంబేమిలేదిగ లేనికలమేల్కొన్నవెనుక । తానెహూళక్కీ తెలిపేదేమి । నేనెహూళక్కీ ॥౧౦॥

౧౧ కం॥ పరిపూర్ణులమైతిమియీ । యెరుకనుమ్రింగితిమటంచు । వెఱ్ఱిజనంబుల్ । పరిపరివాదంబులచే । పరిభ్రమింతెదరుగాని పాటిగాదోయీ । బుద్ధులుబలికేమాటచేటోయీ । యెరుకెవరు తానెవరు యెరుకమ్రింగినదెవరు । గురుతెవరు సాక్షెవరుకూటస్థుడనెవరు । గురునిచెనీవెరుగుయీగురు । తెరిగెయెరుకెలేనిదనుచును । స్మరణజేయుచునుండుమింతియెచాలునె పరిపూర్ణమంటె । పాటిగాదోయీ । బుద్ధులుబలికెమాటచేటోయీ ॥౧౧॥

౧౨ కం॥ యీయాకాశమువల్లను । వాయువువహ్నినప్పుపృధివి । వరుసతోజన్మిం । చీయెరుకమేనుజగములు । బాయకజన్మించెననుచు । బలికీరిగదరా । శాస్త్రములెన్నోనిలిపీరిగదరా । ధీయుతంబుగవంధ్య స్త్రీసంతుగలదన్న । మాయమాటలునమ్మి । మరిభ్రాంతిబడబోకు । తోయదనాల్గవశరీరముతోడనె నీమూడుమేనులు బాయగదఅయ

భీష్మ- (నవ్వి) తాతా! మీ సందియ మింతమాత్రమే కదా? అటులైన నిది వినుఁడు.

ఉ. పెండిలియాడినన్ బిదప బిడ్డలు పుట్టుట గల్గునే నిదే
"పెండిలి మానుకొంటి" నని బిట్టు ప్రతిజ్ఞ యొనర్చితిన్ మహీ
మండలి బ్రహ్మచారినయి మన్ననకుం గుదురౌదుఁ గాక బ్రి
హ్మాండము మున్గిపోవునె? యహో! యొకఁడీగతి నుండిపోయినన్.

శంత -(తత్తఱపాటుతో) తండ్రీ! ఇట్టి దారుణ ప్రతిజ్ఞ నేలపూనెదవు? నా వివాహమున కేమి? మఱియొక విధముగాఁ గావచ్చును. లేదా? కాకపోనిమ్ము. నీ యట్టి కొమరుఁడుండ నాకుఁ బెండిలి మాత్ర మెందులకు? ఒక్కచో సంతానముగూడ లేకుండుటయుం దటస్థించినను రెండవ పెండ్లి కూడదు. విచారించిన దీనియం దెన్ని నష్టములు గలవో పరికింపుము.

సీ. భార్యయుండఁగ నొండు భార్యఁగై కొనువారి
కస్తి కుక్కలకు నక్కలకు నెఱుక
సంతాన ముండియు "సతిలే" దనుచుఁ బెండ్లి
యాడు పెద్దలబుద్ధి యాఁడుబుద్ధి
ఉభయంబు లేదని యుపయమంబు వహించు
వృద్ధుఁడై వేచ్ఛకు నెదురువాఁడు
"వెనుకటిపెండ్లము వినదు మాట" యటంచుఁ
బెండ్లాడు వాఁడొక్క పెద్దమూర్ఖుఁ

తే. గీ. డెట్టులో కొంత జవ్వన మేగు పిదప
గ్రామ్యసుఖమునకై యొక కన్నెఁగోరు
వాఁడు హీనుఁడు తులువ యవ్వాఁడు దేబె
వాఁడు పీఁదె శంతనుఁ డిఁక లేఁ డొకండు.

ఇట్టి చపలునకై నీవు బ్రహ్మచారివి గావు టుచితమా! అది యునుంగాక.

యీ । జ్ఞానామేఆకాశ సూనాముపతుదాని । లోనెబ్రహ్మాండముగానవచ్చునుచూడు । జ్ఞానమజ్ఞానములువేరను మానవులకీగుట్టుదెలియదు । జ్ఞానాతీతముగన్నవారికి । జ్ఞానమే హుళ్ళక్కియెరుక । జ్ఞానమేదోయీ । బ్రహ్మాండముగానరాదోయీ ॥౫॥

౭౮ కం॥ లేనియహమిట్లుదోచియు । నేనైబ్రహ్మాండమయ్యి । యీతనువెరుకై । గానబడుతనకుతానే । లేనిబయల్జూచినంత । లేకపాయగదా । అచలముకెరుక లేక పాయగదా । భానుని తేజాములోనతిమిరములేక । తానైతానరుదెంచి భానునిపొడ గన్న తానుయెక్కడనిలువకుండగ । తానెమాయంబైనయట్లుల । లేని యీయెరుకన్లే గురునితో । తానెతనలేమిడినిదెలసి । లేకపాయగదా । అచలము కెరుకాలేకపాయగదా.

౭౯ కం॥ అనుమానమెందుకింకను । వినుపింపుమినీదుకలిమి వీరూపంబున్ । గనజేయుమిదాత్రిష్టాంతము । గనుగొంటివనీవు నిజమే । గనరామాయయ్యా । సంశయ ముంటెయనరామాయయ్యా । వినజెప్పుమాదీనీవినినెముందరిబోధ । వినపింతుపైదాని విధమెల్లగనిపెట్టు । మునుపునీవితర ప్రబోధలు వినినరీతిదిగాదు సత్యము గనువచింపు మివుండివుంటేగానబడదాయెరుకరూపు । గనరామాయయ్యా । సంశయముంటె । యన రామాయయ్యా ॥౭॥

౮౦ కం॥ ఆకాశముబయలనుచును । లోకంబునబలుకునట్టి । లోకులమాటల్ । నీకెట్లునమ్మకంబగు । ప్రాకటముగబయలు కెపుడుపలుకులేదోయీ । శబ్దంబుంటేపలుకు గాదోయీ । అకాశమనగనీవరయు శూన్యంబాదె । నీకాత్మమైలోకలోకంబులై వెలసె । జోకతోయీబట్టబయలును శూన్యమనియనరాదుయెప్పుడు । ఏకమైనిలచున్నయట్టి యీ పరిపూర్ణంబులోన । పలుకులేదోయీ । శబ్దంబుంటె । పలుకుగాదోయీ ॥౮॥

౮౧ కం॥ ఇదిగలదు గలదుకలదని । యిదిలేదిదిలేధటంచు నెరిగినయెరుకన్ మొదలెరిగిత్రవ్వవలెనని । ముదముతోభాగవతకృష్ణ । మునిజెప్పలేదా । కందార్థముల గనివినలేదా । వదలాక గురుమూర్తి పదపద్మములనమ్మి । విదితంబుగనుమ్రొక్కు । వుదయాస్తములయందు । కదలకను సేవించివింటివ । గాంచెదవుయీబోధమర్మం । బిదియెపరమరహస్యమవిగుర్తెరిగె । యెరుకనువిడచి కృష్ణ । మునిజెప్పలేదా । కందార్థ ములగనివినలేదా ॥౯॥

౮౨ కం॥ గురుతనగసాక్షిద్రష్టన । మరిచైతన్యంబుగగన । మనమాయయ ౯న్ । యెరుకనగచూడుదీనం । దరయుమిబ్రహ్మాండమంత । నగుపాడెగదరా । యిది ౯కుంటె నగుపాడదౌరా । తురగంబునకు కొమ్ములరుదెంచినట్టుల । నరుదెంచెగదర ౯నందు నెక్కడలేక । నరసితివకనకంబులోపల । పరిమళంబుదయించినట్టుల । నరు కుస్వప్నములోనరాజై । కరినిపైగూర్చుండినట్లూ । నగుపాడెగదరా । యిదిలేకుంటె నగుపాడదౌరా ॥౧౦॥

మాయాసంగతి, దేహదార్ఢ్య మెసఁగున్, మానం బవిచ్ఛిన్నమౌ,
నే యెగ్గుల్ 'నహి' బ్రహ్మచారులకు, నాత్మైక్యంబు గల్గున్‌దుదిన్.

శంత- తండ్రీ! చక్కఁగా విచారించినచో గార్హస్థ్యమును సమస్త పురుషార్థ సాధకముగాని వేఱొండు తెలుఁగు గాదు.

మ. అతిథుల్ పూజితు లౌటచే శ్రితులయం దాసక్తి గైకొంటచే
సుతులన్ గాంచుటచేఁ గుమారికల నచ్చున్ భర్తతోఁగూర్చి పెం
డ్లి తగం జేయుటచే గృహస్థిహమునం దేజోధికుండై పయిన్
మృతుఁడై, మోక్షపదంబు గైకొనెడిఁజుమ్మీ! దేవతా సేవ్యుఁడై.

భీష్మ- నిజమ్మనను గార్హస్థ్య మట్టిదియే కావచ్చును. ఐనను ఎక్కడనో కాని యిందుఁ గృహాస్థుఁడు చూపట్టఁడు.

మ. ధనమున్నన్ సతి లేక తత్సుఖము సందర్శించినన్ సంతతిన్
గన కాభాగ్యము గల్గ వేఱొకటి యక్కామ్యంబు చేకూఱ నిం
కను నొక్కండది గల్గ నొక్కఁడదియుం గల్గన్ మఱొక్కండు లే
దనుకో ల్దప్పదు తృప్తి యెక్కరణి లభ్యంబౌను సంసారికిన్?

శంత- (తనలో) ఓహో! వీని మనోనిశ్చయము కడు దుర్వారమై యున్నయది. చక్కఁగాఁ బరిశీలింప నిది యంతయు నాకు బుద్ధి చెప్పుట గాని వేఱొండుగాదు. కానిమ్ము. ఇట్లు గూడఁ జెప్పి చూచెదను. (ప్రకాశము) కుమారా: సర్వ విధములను "గార్హస్థ్యము నింద్య" మనికదా? నీవు సమర్థించుచుంటివి; అట్టియెడ నాకు మాత్ర మయ్యది సుఖకర మెట్లగును? నేనును జాలించికొనియెద, మన మిరువురమును నిట్లే యుందము. (దాశునిదిక్కై) రాజా! నీ కొమిరెను నీ యిష్టము వచ్చిన వరున కిచ్చి వివాహం బొనరించుకొమ్ము నీవు కోరిన హిరణ్యాశ్వరమ్మలు మ మ్మింతవఱకుఁ దెచ్చినవి.

దాశ -(తనలో) ఓహో! తుద కీప్రశంస వంశచ్ఛేదమునకు సూచకమగుచున్నదే? కానిమ్ము. ఇందులకు గాంగేయుం డేమి యుత్తర మిచ్చునో వినియెదఁగాక!

౭౯ కం॥ నీవున్నచోటయీజగ । మైవున్నదిసర్వవివిధమాయాత్మకమై । నీవు లేనట్టిచోటను । నీవివిధజగంబులేదు । నీవెమూలంబూ । బ్రహ్మాండముకు నీవెస్థానం బూ । నీవులేకుంటైతె తావెలేకున్నాది । నీవల్లనెకల్గెనీవివిధజగమెల్ల । నీవుయెవ్వరో చూచుకొమ్మిగ । కేవలంబైయున్న బయలున । లేవుసుమివొకనాటికైనను । నేవికార ములేనిదాంట్లొ । నీవెమూలంబూ । బ్రహ్మాండముకునీవెస్థానంబూ ॥౧౭॥

౮౦ కం॥ యెరుకననాల్గవమేనగు । మరుపనతనలోనిమూడుమరిమేనులగు౯ । యెరుగెరుకలేమినరసి । సరిపెట్టుటకులేనిదాంట్లో సరిపోవుగదరా । ఆపైనుండీనెరిగెదె వ్వడురా । యెరుకాపెఅచలమిల్లైరిగియెరుకనువీడి । తిరిగిచూడకుచూస్తెనరకామయి దెసుమ్మి । గురుతులేనటువంటి అచలము కెరుకనెలేదనియుమరల । నరయకిగ మీగు రునితోడెయాసబెట్టివచింపుచుంటీ । సరిపోవుగదరా ఆపైనుండీ నెరిగెదెవ్వడురా ॥౧౮॥

౮౧ కం॥ నీకలలోనానావిధ । లోకంబులుమునుపులేని । లోకులుదోచి । నీకలను మేలుకొన్నను లోకంబులునీకుదోచు । లోకులేరోయీ । మూలముయేడ నీకులేదోయీ । లేకతోచినవెనాలోకంబులోకూల । నాకేర్పరించుమి నీకలిమికలనేనీ । రాకపోకలు జూచుకొయిగ । నీకలనెదృష్టాంతమునుబె । ట్టీకలనుమేల్కొలిపితిగయెరు । కాకలలో గనుపించిపోవు । లోకులేరోయీ । మూలముయేడనీకులేదోయీ ॥౧౯॥

౮౨ కం॥ లేనెరుకసవిస్తారము । నేనీకునుజెప్పలేదనీభ్రమదొలగు౯ । తానారి యయ్యితనకును । తానెపురుషునిగనయ్యి । తానెభ్రమించూ । మూలములేని మేనుసృ జించూ । తానెమాత్రువుతనకు । తానెపితృవుసకలా । మేనులైవేర్వేరుతానుండుతనవల్లి తానెతన లేమరసిచూసిన । రానివెతనరాకపోకలు । దేనియందునదిరుగుచున్నవో । దాన్నిగన్నులేనటంచూ । తానెభ్రమించూ । మూలములేని మేనుసృజించూ ॥౨౦॥

౮౩ కం॥ లేనిదిలేనెలేదిగ । పూనున్నదిసచలమొకటి । పూతంబగుచు౯ । గానని కేలచింతిగ । మానసమునసుంచవలదూ మానీతివంతా । అనుమానముమదినుంచకింతా । లేనినీకలలోన మేనునిమిషముపేపు । లేనిభ్రమలనుబొంది । తానుమేల్కనుజూస్తే లేనెలే దా యెరుకమాటలు । నీనిజముగుర్తెరిగినంతలో । మానెగదనీకలవరింతలు । లేనిభ్రాంతిని జూచివిడువు । మానీతివంతా । అనుమానముమదినుంచకింతా ॥౨౧॥

౮౪ కం॥ వింటివియెరుకచరిత్రము । గంటివిగదబట్టబయలుగనినంతనెలే । నం టివిగదమరియెచ్చట । తంటలుయిగదీరిపోయె । దానిజోలిడువూ । తెలిసినన్నదానిజోలి డువూ । లేనియీజగమెరుక లేనెలేదనిచూడ । లేనివారితోకలహ మేలజేసెవుమళ్ళీ । పూని యున్నదిబట్టబయలె । నేనునీవనరాకస్థిరమూ । దానిలోలేనెరుక రూపముగానరాదిగనేను మేనో । దానిజోలిడువూ । తెలిసితినన్న దానిజోలిడువూ ॥౨౨॥

౮౫ కం॥ కనవచ్చెనయీయెరుకను । గనుగొంటివచూపుదాన్ని గలదెక్కడనో । విన్నపింపుమినాయెదుటను । గనిపింపదుదీనిమొదలు । గానరాదోయీ । స్వప్నములోని మే

సలుపుము దీని హేతువున సద్గతి నీకును నాకుఁ గూర్పు మి
క్కలికి నిఁకేరు గోరెనను గైకొన నీయకుమన్న ! గ్రిన్ననన్.

దీనింబట్టి చూడఁ దన చెలికాఁడగు వసురాజు కోర్కె చెల్లు నని దేవేంద్రుఁ డిట్లొనర్పించి యుండును.

భీష్మ- తండ్రీ ! నీ వియ్యనఘుం దోడ్కొని తగు గౌరవమ్మునఁ జూచి మన్నించుచుండుము. నే నిప్పుడ యీయన యానతింజేసి యరిగి

ఉ. బంగరు తేరిమీఁద నల భార్గవివోని మదంబ నుంచి పే
ర్మిం గొనితెచ్చి యెల్లరును మెచ్చుకొనందగు మేటి కల్మి న
ర్ధాంగిగఁ జేతు నీకుఁ జరితార్థుఁడ నౌదు మదంబకన్న నా
పెం గడు భక్తిఁగొల్తు నిఁక వేఱు వచింపకుమయ్య! క్రొమెక్కెదన్.

(అందఱును నిష్క్రమింతురు.)

గద్య

ఇది శ్రీ...తిరుపతి వేంకటేశ్వరులచే రచియింపఁబడిన
పాండవ జననమ్మున ద్వితీయాంకము.

యెంత । ఆశ్చర్యమన్నా । గురుతేమితేనట్టి పరిపూర్ణమిదియాని । యెరుకెన్నదెరుగాదు । యెరిగేననొకవేళ । వరుసతొకలజాగ్రితనుసెల్లెరుగ నేర్చునొతద్విధంబున । హరునీ మిరముజూడబోయినకరణిగానిలచుండినట్లై నచలాముగన్నా । నిల్వదుయెంత ఆశ్చర్యమన్నా ॥౧॥

౧౦౧ కం॥ లవణంబునీటగూడిన । దృవ్యమైనసులేకపోవు । దానివిధముగన్ । చవిబుట్టబోధపిన్నను । ఘననాశస్థితులయెరుగ । భ్రిమయల్లెచనును । కీల్ దెలసినాశ్రిమలులేవిగనూ । పవిమాలముగగురునిపదపద్మములనమ్మి । స్థపమాచరించేటిసాధునత్పురుషూలు । అవనిలొయిగబుట్టబోరని । అర్యతేరణభేరివేసిరి । చవినబెట్టపయెరుకలేదని । జెప్పితినిపరిపూర్ణమెరగి । భ్రిమయల్లెచసునూ । కీల్ దెలసినాశమలులేవిగనూ ॥౨॥

౧౦౨ కం॥ సిరిగన్నఅగ్గసమిణియు । మరిదూరంబైనయట్లు । మాగుణశాలి । పరిపూర్ణబోధపడశిన । మరియెందునలేనియెరుగ । మటుమాయమన్నా । యీబయలందు యెటునిల్వదన్నా గురుమంత్రమని యేటిదురుసాయుధముతోటి । యెరుకపృథ్వి ముమూల । మెరగినరుకనివారు । తిరిగిపుట్టుదు రెప్పటికినస్థిరపుయెరుకను నెరిగినరికిన । తిరిగిపుట్టనెపుట్టలేనెరుగ గురునిచెమేలుకొంటె । మటుమాయమన్నా । యీబయలందు । యెటునిల్వదన్నా ॥౩॥

౧౦౩ కం॥ మరణసుషుప్తిలొస్వప్నం । బెరుకజగంబేడలేక । యేతెంచునొయీ । పరిపూర్ణబయలులోపల । నరుదెంచును తనకుతానె । నాపుత్రవినరా । బయలునుజూస్తే నగుపడదొరా । యేపగిదిగనుపించినేగూనొకదయెరుగ । యాపగిదెకలమెల్కొజూపెట్టు మీరెండుతేపతేపకువచ్చిపోవున । దెంట్లనొఅదిమొదలెరింగితె చూపురూపులమెరుగ యిదిఅదిజూచెవారెవరుండెరపుడు । నాపుత్రవినరా । బయలునుజూస్తే నగుపాడదొరా ॥౪॥

౧౦౪ కం॥ రోగిష్టినౌషధంబును । బాగుగచేకొన్నవ్యాధి బాధలువిడునో । యీ గురుబోధట్లులనె । పేగంబునగొన్నవారి । కేదిరాబాధా । చింతలుదీరె । లేదుయెవేదా । మోహంబుగలభ్రాంతి తోగూడుయెరుకాను । నీగుర్తుచేతానునీపెరగిపరిపూర్ణము । పేగమునదర్శించినిపెటకేగుదువానీతోటిసర్వం । బేగుగదపరిపరివిధంబుల । నీగురుతునెరిగేశరీరా । మేదిరాబాధ । చింతలుదీరెలేదుయెవేదా ॥౫॥

౧౦౫ కం నిప్పుకర్పూరములుగలి । సప్పుదెనొకకొంతసేపు । నగుపడిమరలన్ । నిప్పుకర్పూరములుచను । నప్పగిదితేనియెరుక । నగుపాడెగదరా । బయలందేడ నగుపాడదొరా । తిప్పాలుగలయెరుక । తప్పునరుదెంచి । అప్పుడెగురుశ్యుక్తై మాట్లాడినమీద । చెప్పకనుమటుమాయెగదర । చెప్పుటకునెపరై తెలేరిగ । చెప్పెదేమనగు చెప్పరానిదె । చెప్పితినియెడతెగనిదాంట్లో నగుపాడెగదరా । బయలందేడ నగుపాడదొరా ॥౬॥

బోధప్రతాపన్నామ నవమోధ్యాయః

ద్వితీ - తే. గీ. "సాళ్వభూపాలకునియందుఁ జాలవలపు
గలదు నాకు నాయందును గల దతనికి
బలపరాక్రమశాలివై పట్టితెచ్చి
తీవు ధర్మజ్ఞుఁడవు చెప్ప నేమి గలదు ?"
ఈ మాటకు భీష్ముండు సమ్మతించి సత్యవతి యనుమతిఁ గూడఁ గైకొని "నీవు నీ యిచ్చఁ జను" మని వదలిపెట్టెను.

ప్రథ - (స్మృతి నభినయించి) పదఁపడి వృత్తాంతము నేనును గొంచెమెఱిఁగినదే. ఆ రాజు "నీవు భీష్మునిచే నంటఁబడి రథమ్మున నుంచఁబడితివి గాన నిన్ను నే నొల్ల" నన నామె తిరిగియు భీష్మునియొద్ద కేతెంచి తన యవస్థ నివేదించుకొన నతండు "నీ వన్యసంగత చిత్తవుగాన నిన్ను నా తమ్మునికి వివాహము సేయ నొల్ల" ననుటయు నంబ జగదంబయై యుండెనఁటగదా!

ద్వితీ - (నవ్వి) అవును. పేరు విచారించినచో నీమె మాత్రమే కాదు. ఈ ముగ్వురును జగన్మాతలుగా నుండఁదగినవారే. కానిమ్ము దీని కేమి. పిమ్మట "రెంటికిం జెడ్డ రేవణయై" ఋష్యాశ్రమముల పొంతఁ దపం బొనర్చుచుండ నొక్కతఱి యీమె మాతామహుం డరుదెంచి చూచి యావద్వృత్తాంతమును విని యోదార్చి "అమ్మా! పరశురాముండు నాకుఁ బరమ మిత్రుఁడు కావున నీ వయ్యనఘునొద్దకుం జని చెప్పుము. అమ్మహనీయుండు భీష్మునిం బిలిపించి నీ యవమానము నెట్లేనిఁ బాపఁగలఁడు" అని చెప్పఁగా మంచిదని యాపె భార్గవు నాశ్రయించెను.

ప్రథ - సరే, ఈ విషయమై జామదగ్న్యముని తన శిష్యుఁడగు భీష్ముని మందలించుటకే కాఁబోలును రమ్మని వార్త చేసియున్నాఁడు.

ద్వితీ - (దృష్టినిగిడ్చి) అడుగో దేవవ్రతుఁడు, గురుదర్శనార్థమై వచ్చుచున్నాఁడు. మనము శీఘ్రముగా సమిదాహరణం బొనర్చికొని పోయి వీరికిఁ బరస్పరముం జరగు ప్రసంగము విని యానందింతము. (నిష్క్రమింతురు.)

కరునందు । కేవలంబుగజూడుమిరదీ । పావుశలముట్టించయావెలు । గేవిధంబుననిశ్రప్వ యోజన । గావెభాస్కరుడుదయమైతె । రావుశశికళలూ । అధికముగున్నలేవుశశి కళలూ ॥౬॥

౧౧౨ కం॥ జీవంబులేనియొుడలున్ । జీవంబుగలేచిసూర్య చంద్రులవతుగన । భావశ్యముగనుగనుపడి । దేవతలజయించినట్లు దెలుపవచ్చిననూ । భ్రమజెందాదేవరావు జూపిననూ । యేవింతలునుగన్ననావంటివనిదెలసి । భావించువారినేవగిదిగుత్తెరుగూట। యీూ విచిత్రములన్నిమొదలె । నెరిగియెురుకనువిడచియుండిన । కేవలాత్మలువారెరుం గనిదెమరుగులేదౌను । పరులూదెలుపవచ్చిననూ భ్రమజెందాడె । వలపుజూపిననూ ॥౭॥

ఇతి నిజానంద పోలోజువీరయాచార్య విరచిత
ద్వయాత్మదోషరహిత పరమతత్వే
బోధస్థితిలక్షణన్నామ
దశమోధ్యాయః

---

౧౦ గురుని లక్షణము ॥

౧౧౩ కం॥ భ్రమవలనవచ్చుశిష్యుని । భ్రమదీరెటిబోధదెల్పు ప్రభుడేగురుడో । భ్రమదీయతెరవెరుంగని । భ్రమిెపుతు సద్గురుడుగాడు । పాటించవోయీూ । అగురువల్ల । భ్రమదీరదోయీూ । కమనీయమైనట్టికాంతషండునితోటి । భ్రమధీరసంతాతిబడయనట్టుల నుమ్మి । యమనియమప్రాణాయములచే । నెరుగునావజ్యోతెబయలని । శ్రమలుబెట్టెటి బాధగురువులుజెప్పగనెతాలేకచనున । పాటించవోయీూ । ఆగురువల్ల భ్రమదీరదోయీూ ॥

౧౧౪ కం॥ వుపదేశమనదెపంగక । నుపదేశంబిత్తుననుచు । నూహించెటియూ । చపలాత్మలగొసియాడకు । కపటాత్ముడుగురుడుగాడు । గనిపెట్టిచూడూ । యీూపరి పూర్ణ । క్రమమెరుగలేడూ । కపటవేషమువేసికాపీనమునుగట్టి । వుపవాసములు సలుపుచుండు లోకులుమెచ్చ । జపముతపములుజేయుచుండియు । జనులకెల్ల భయంబు జూపుచు । నెపములునులేనట్టుగనుపడి । వుపముచేతను భ్రితుకువాని । గనిపెట్టిచూడూ । యీూపరిపూర్ణక్రమమెరుగలేడూ ॥౨॥

౧౧౫ కం॥ కోరికతోవచ్చిష్యుడు । యేరీతిగగలిగెభ్రాంతి నెవ్వడననుచున్ । యీూ రీతియడుగనేనియు । దూరున్ప్రతివాదియనుచు । దురహంకారుడురానమ్మితెము క్తి । దొరకునంచునురా దరిలేనిఘోరసంసారమువాటించె । పరిపూర్ణబోధనేర్పడదెలియనే రాక । గురుపులముమేమనుచుయెరుకె । స్థిరముగలపరిపూర్ణమనుచును । నరులనందరి జెరుపుగదవా । నరముపనమునుజెరచినట్లూ । దురహంకారుడురా । నమ్మితెముక్తి దొరుకునంచనురా ॥౩॥

అంబ- (తనలో) ఔరా! ఈ మహాసీయునికి శిష్యునియం దెంత గౌరవ మున్నది.

భీష్మ- (సమీపించి యంజలి ఘటించి)

సీ. ఏమహాభాగునం దిషువిద్య వెదఁజల్లి
మృత్యుంజయుఁడు కృతకృత్యుఁడయ్యె
ఎవని శక్తికి మెచ్చి యవనీధర కుమారి
కొమరునికన్న నెక్కుడుగఁ జూచె
ఏ మహావీరు పే రెదనెంచి భీతిమై
నృపు లాఁడుపోఁడుముల్ నేర్చుకొనిరి
ఎవఁడు కారణముగాఁ నవనీసురుల కవ
నీపాలకత్వంబు నివ్వటిల్లె
తే. గీ. నెవనిపితరులు రాజన్య నివహరక్త
ధారలన్ దృప్తులైరి యే ధన్యతముఁడు
శాపమునఁ జాపమునఁగూడ శక్తి నెఱపె
నట్టి నీకు నమస్కార మనఘమూర్తి!

పర - (కౌఁగిలించుకొని) అబ్బాయీ! అటు గూర్చుండుము.

అంబ- (భీష్మునివంకఁ గోపదృష్టితోఁ జూచుచుండును.)

భీష్మ- (అంబవంకఁ దిరిగి తనలో) ఓహో! ఈమె యీ మహాసీయునికడ కేలరావలయును? (యోజించి) నన్ను గురువుగారు పిల్పించుటకుఁ గారణ మీ కుహనాయోగినియే యైయుండదుకదా?

పర - గాంగేయా! నీ లోకోత్తరమ్ములగు గుణమ్ము లన్నియు విని నేను సంతసించుచుంటిని. నిన్బోంబోల నౌరులకుఁ గాదు.

చ. "జనకుని పెండ్లిచేసి గుణసత్తమతన్ గయికొంటి" వంచుఁ "వ
మ్మునికి వివాహమున్ సలిపి ముజ్జగముల్ నుతికెక్కె" తంచు నీ
గొనములు మౌనిసత్తములు గూడి ప్రశంస యొనర్పఁగాఁ గడున్
వినివిని నీ వివేకమును వేగతులన్ మది నెంతు నిచ్చలున్.

జరుపుమిరనిట్లంగసేవలు । సాధనంబుల భ్రాంతివిడచి । తిలకంబునొసటా । పరిమళ
ద్రవ్య ములనుంచుమెదుటా ॥౩॥

౧౨౧ కం॥ గురుడేతల్లియుదండ్రియు । గురుడేబ్రహ్మంబు విష్ణు గురుడేశివు
డున్ । గురుడేభాంధవుభూపతి । గురుడేనాకతిగతనుచు । గొనియాడవలెరా । గురునామ
మిట్లనుదినమౌరా । గురుడేగ్గుదెంచిన గూర్చుండరాదాను । గురుభక్తితెరవెరగు గురుగీత
లనుజూచి । గురునితీర్థప్రసాదములనె గొనుచుగురుమంత్రంబు మరువక । గురునిచే
యీబోధగొంటివ । తిరిగిపుట్టివిగెవుడుగురునె ॥ గొనియాడవలెరా । గురునామమిట్లను
దినమౌరా ॥౪॥

౧౨౨ కం॥ గురునిందజేయరాదిగ । గురుబోధనుదెలసి దూరగూడదనుమ్మీ ।
గురువాజ్ఞవాటరాదిగ । గురుమూర్తికియెదురుబల్కు ।గూడదోయన్నా । గురుసేవల కోద
రాదన్నా । గురువాక్కుతగురీతినెరగితిరగుచునుంటె । గురుబోధమర్మంబుగురునిచెదెరి
సేవు । గురునికన్నను దైవమెక్కడనెరుగజాలను చూడునిజమౌ గురునిజేరనిజన్మ
వ్యర్థము । మరిమరిజన్మించిచావ । గూడదోయన్నా గురుసేవాల కొదరాదన్నా ॥౫॥

౧౨౩ కం॥ పతిదైవంబనుపతివ్రత । పతిధ్యాన్నముమరువనట్లు భావములోనన్ ।
మతిమంతుడైన శిష్యుడు । సతతముగురుమూర్తి స్మరణసలుపుచుండునురా । అట్లనె
నీవు సలుపుచుండుమురా । చెతనొందదతిలోభివతుగసద్గుణశాలి । హితభక్తిభయముం
చునతడె సచ్ఛిష్యుడు । కుతుకముతొగురుమూర్తినరుదెంచితెనుమరలెపుదేగునోయని ।
పితుకుజెంపటిశాడుపూర్ణ । స్థితినెరుంగునెహితవృడైతె । సలుపుచుండునురా । అట్లనె
నీవు సలుపుచుండుమురా ॥౬॥

ఇతి నిజానంద పోలోజు వీరయాచార్య విరచిత
ద్వయాత్మ దోషరహిత పరమతత్వే
శిష్యుని లక్షణన్నామ ద్వాదశాధ్యాయః

---

౧౩ శిష్య విజ్ఞాపన ౫

౧౨౪ కం॥ మీశరణుజొచ్చినప్పుడు । నాశిరమునహస్తముంచి నానొదుటవిధీ ।
వ్రాసినవ్రాతలుదూడచి । వేసియునాశంకలన్ని । విడిపిస్తిరయ్యా । నాదురవస్త వెతదీ
రెనయ్యా । మీసాటివారుదిగ్దేశంబులనుగలరె । యీశుడెయీరూప మేసినట్టులవచ్చి
దానులకు పరిపూర్ణబోధను । జెసియిగజన్మించకుండగ । ఆశపాశముల్నన్ని విడుదల
చేసినా భ్రమనిలువకుండ । విడిపిస్థిరయ్యా । నాదురవస్త వెతదీరెనయ్యా ॥౧॥

౧౨౫ కం॥ మోక్షంబుకొరకునేనా । పేక్షలనెంతెంతొపొంది ప్రియముదలర్పన్ ।
యీక్షితిగలదేశములు ప । రీక్షించితిగాని మిగుల । యీచారంబూ । యెచ్చటగనను ।

ఆ. వె. అబల లస్వతంత్ర లగుటచే నంగనల్
వారిఁ బ్రోచుచుండవలయుఁ బురుషు
లెచట స్త్రీజనంబు లెలమిమై వర్తింతు
రచట నిల్చు లక్ష్మి యనవరతము.

ఉ. అంగనలన్ వృథాగ నెవఁ డాఱడిపెట్టి తిరస్కరించు నా
వెంగలికిఁ యశోబల వివేకములెల్ల నశించు నయ్య నా
త్ష్యం గడు నిందసేయుదురు యోగ్యులు "వీఁ డధముం"డటంచు;స
త్సంగతిగల్గు నీకిది యశస్కరమౌనె ? తలంచి చూడుమా.

భీష్మ- (తనలో) ఓహో ! తుదకీ యనాత్మజ్ఞ యీ యుపాయ మాలోచించి యీ మహాత్ము నాశ్రయించినది. ఆశ్రిత పక్షపాతిత్వము మహామహులకు సహజం బగుటచే నియ్యనఘుం డిందులకుఁ బూనుకొన్నాఁడు. కానిమ్ము. యథార్థము నివేదించిన వినక పోవునా ? (ప్రకాశము)

మ. "ఎద నే సాళ్వునిఁ గోరియుంటి" నని తా నీ కన్నె నాతోడ దీ
నదశన్ జెప్పఁగ "నన్యసక్తహృదయన్ గైకొంట త" ప్పంచునా
ప్పాదవన్ బొమ్మని యానతిచ్చితి మహాయోగంబు చేకూరిన
ట్లది వేడ్కం జని వెంటనే మరలి తా నేతెంచె మా ప్రోలికిన్.

అట్లు వచ్చి సాళ్వుండు తన్నవమానించుటకుఁ గారణంబు నేను రథమ్మననుంచి తెచ్చుట యని చెప్పి తన చెల్లెండ్రతోఁ బాటు మదనుజునకుఁ దన్నుం గూడఁ బరిణయంబుఁ గావింపు మని వేఁడుకొనఁగ నే నంగీకరింపనైతి ; అందులకుఁ గారణంబు సర్వజ్ఞులగు తమకు నేను వక్కాణింప నవసరములేదు.

క. కొండిక లగు కన్నియలకుఁ
బెండిలి యగు మీఁద నెట్లు పెండిలియౌ ? నీ
యండజయానకు ; నది గా
కొండొరు వలచిన లతాంగి నొప్పునె కొనఁగన్ ?

పర - (కోపముతో) ఇంతకును నీవు చెప్పఁబూనిన ముఖ్యాంశమేమి ?

నీదు మదికద్దూనమ్మి । పదిలంబుదీన్నిదియే పరులాకుజూపేవు 1 కుదురైనయీబోధ గుణవంతనీకిస్తి । మదిలోసంశయ మ్ముంచకికయే । పాత్రమింతకు వేరులేదిక । తుద మొదలుగు త్తెరిగిజెప్పితి । నిదియుదప్పనిగేమిలేదు । చదువుకొసుమ్మీ । నిత్యమునీదు మదికద్దూనమ్మి ॥౨॥

౧౩౧ కం॥ కొందరునీగురుబోధను । పొందుదుమనిశరణుజొచ్చి బొగడినయపుడె 1 పొందింపకుతరువాతల । జెందునుమొదలై తెతరచి । జెప్పూమిపనులూ । తిప్పలబెట్టి నొప్పేనాపనులూ । సందేహములుమాని సద్విచారుండై తె । బంధముక్తులులేని బట్టాబయలును జూపి । యెందులేనటువంటి యెరుకను 1 నేర్పరచివిడిపింపజేసిన । అందరిలొనధికుండుయగు 1 నహమెందులేకను పోవునట్లూ । జెప్పూమిపనులూ । తిప్పలబెట్టి నొప్పేనాపనులూ ॥౩॥

౧౩౨ కం॥ పొట్టకొరకయ్యికొందురు । పట్టుమియీబోధయనుచు బలిమినదెలిపీనట్టులనీవెరగింపకు । వొట్టుసుమీయిదియెనీకు 1 వలదుకుచ్చితుకూ । అపహాశ్యమై నిలదుతుచ్చునకూ । పట్టిపాముకుపాలు పడబోయగనెవిషము । లెట్టువిడచునువిడువా దట్టులెరగియు తెలుపు । పట్టభద్రంబైనబోధను పట్టుమనిబలిమిన నొసంగుట 1 పట్టగొలుసులు కోతికాళ్ళకు । బెట్టిసొంపుగనుంచినట్లు । వలదుకుచ్చితుకూ । అపహాశ్యమే నిలదుతుచ్చునకూ ॥౪॥

౧౩౩ కం॥ సవమలమగుయీబోధను । కుదిరించియుతెలుపగోరు గుణవంతులకున్ । వెదకెదరులేనితప్పులు । అధములుమరియెట్లటన్న । నదివినవోయీ । నిపుణులమనసు చెదరింతురోయీ । కుదురైనకస్తూరి గురుగంధములవదలి । రుధిరదుర్గంధాముల్ వెదకు చర్మణితీరు । మదినహింపక దూలనాడిన । మాన్యులకుకొరతేమి యారశ । నిధినిపరిహాసరించుబకముకు । కుదిరెనాగ్రిహతేశు ప్రిథన । మదివినవోయీ 1 నిపుణులమనసు చెదరింతురోయీ ॥౫॥

౧౩౪ కం॥ గడచినపనిచింతింపకు । నడకలనెంచకుమిపరుల నడుపడిగనిసన్ । నడుపుమిజనులవిధంబున । కడుతృప్తియుబొందియుండు । కలిగినంతలనూ । దృఢపడుమెరుక గానలేవిగనూ । నుడువాకుపరద్రవ్య మూహించిభ్రమచేత । చెడకుతేనిదిగోరి నడకయట్టులగాదు । ఝడియకుమిసంసారమందున । యుడుములధికంబైనబోధను విడువకుమియెరుకనెటిస్వప్నం । బెపుడుదోచితెనపుడెమేల్గా । గలిగినంతలనూ । దృఢపడుమెరుక గానలేవిగనూ ॥౬॥

ఇతి నిజానంద పోలోజు వీరయాచార్య విరచిత
ద్వయాత్మ దోషరహిత పరమ
తత్వే అనుగ్రిహన్నామ
చతుర్థాధ్యాయః

చరసి యది దిద్దుకొనుటయె
మరియాదసుమీ ! వివేక మహితుఁ కెందున్.

భీష్మ- (తనలో) ఈ యనఘుండు తా నేది తలఁచిన "నది యట్లు కావలయు" ననువాఁడే గాని యొకరు చెప్పు త్రోవకు వచ్చు వాఁడు గాఁడు. పోనిమ్ము. "గుర్వాజ్ఞగదా ?" యని యిందుల కొప్పుకొందుమన్న నియ్యది యనురక్త దాంపత్య మగుటచేఁ గులనాశనంబునకు హేతువౌను. కావున నేదేని తెఱంగున నీ మహాత్ము నొప్పించుటయు నొప్పకున్న నియ్యనఘు నాజ్ఞచొప్పున నాహవంబునకు దిగుటయు నిందుఁ గర్తవ్యములు. (ప్రకాశము)

చ. గురువరులయ్యు మాయెడలఁ గూరిమిగల్గిన వారలయ్యు నొం
దొరుల తెఱంగునన్ బలుకు టొప్పునఁటయ్య ? పరానురక్తయౌ
తరుణి కుటుంబమున్ జెఱుపదా ? యిటు దా ముపదేశముం బొన
ర్తురె ! "వినలే" దటంచు నను దూఱుదురే ! యిది నాదు దోసమే?

క. గురు లేమనినను శిష్యులు
త్వరపడఁగా రాదు వారె దయఁ జూతురు కో
పరసము కొండొక మరలిన
తఱినట్లగుటన్ బ్రశాంతిదగు శిష్యులకున్.

తా మేమి వచించినను నయ్యవి మా కాశీర్వచనములు. తమతో మాకు వివాద మెన్నఁటికిని సమంజసముగాదు శాంతి వహించి యీ దీనుని మన్నింపఁ బ్రార్థించెదను. (అంజలిపట్టి నిల్చును.)

పర - (కోపముతో)

మ. "గురుపీతం" బని పూర్తిగా నెఱిఁగియున్ గూర్చిరుండవేకాక ధి
క్కరణంబుం బొనరింతువే ఖలమతీ ! కార్యం బకార్యంబు నా
నెఱుఁగం జాలక యేను జెప్పెదనె ! నీవే నాకు బోధించుటల్ ?
గరువం బింత జనించెనే ? సరి సరే కానిమ్ము యుద్ధం బిఁకన్.

ఓరీ ! గురుద్రోహీ ! క్షత్రియకులాంకూరమా !

౧౬ గ్రంథ సమాప్తి ౧

౧౪౦ కం॥ పరిపూర్ణములోలేనిదె । గురుశిష్యులుగయ్యి యెరుక గూఢార్థంబుల్ । మరుగెరగినంతలోపల । మరియెక్కడలేకపోయిరి । మరివినరయ్యా।నరులారయా మరుగెరుగరయ్యా । గురుడుదెలిసినదేమొ । నెరిగెనేమదౌశిష్య । దెరుగబోయినయెరుకె । మరిగానరాదాయె । యెరుగునదియేమాయెనోకద । యెరుకపూళ్ళకైనమీదట । యెరుక మరుపులులేనిబయలె । నెప్పటికి యెడతెగకనుండె । మరివినరయ్యా । నరులారయా మరుగెరుగరయ్యా ॥౧॥

ఇతి నిజానంద పోలోజు వీరయాచార్య విరచిత
ద్వయాత్మ దోషరహిత పరమతత్వే
గ్రంథసమాప్తిన్నామ షోడశోధ్యాయః

కందార్థములు సంపూర్ణము
శ్రీ నిజగురు చరణారవిందార్పణమస్తు

శ్రీ దయానందాయనమః

ద్వయదోషరహిత

(అచలతత్వకంద పద్యములు)

౧ కం॥ శ్రీమద్గురు చరణంబులు । నామదిలోనిలిపివంద నములర్పించి । యీమించునచలబోధను । క్షేమంబునుగలుగజేయు జెప్పెదవినుడీ॥

౨ కం॥ యీకందంబులసాంతము । సాకల్యంబుగనుమీరు చదివివినుడినే । నీకలలోరచియించితి । నాకలనేమీకలనుచు నందరుదెలియన్॥

౩ కం॥ ముందుగపండితసభకును । వందనమొనరింతునాదు వాక్కులగనిమీ । రందరుమీతనయునిపలు । కందులౌనొకపలుకు సమము గాజూడవలెన్॥

౪ కం॥ యెవరోయివివినువారలు । సవరింతురుతప్పులుంటె సాధువులైనన్।యివి గొప్పజేతురెట్లన । శివుడుకళానిధినిచక్కజేసినరీతిన్॥

౫ కం॥ మామాటవినరదేమొ । మీమానసమునకెయెరుక మేమదిగనమే । మీమాటలైతెవింటిమి । మామాటేమాకుజూడమాయగదయ్యా॥

౬ కం॥ మనమందరమునులేకనె । మనమైతిమిదేమిమాయ మర్మంబరయన్ । మనలమనమెరిగిపోయితె । మనమాటలుదీరు యిగను మాసభులారా॥

నాకుఁ దటస్థించుచున్నది. కానిమ్ము. ఇందులకుఁ బ్రతిక్రియ కన్పట్టదు. నే నొకటి చెప్పిన వేఱొకటిగాఁ బరిణమింపఁ జేయు నీ మహామహునితో నేమి వచించినను గలహకారణమే యగుచున్నది. (ప్రకాశము) స్వామీ! తా మిప్పు డూహించినట్లు నేను దమ్మను జయింతునని కాని తాము శ్రీరాముని కోడిపోవుటచే నస్మదాదులకుఁ గూడ లొచ్చని కాని నా యభిప్రాయము కాదు. నే నేమి మనవిచేసికొన్నను దమ హృదయమున కది యన్యథా పరిణమించుచున్నది. కావున—

ఉ. దేవరయాజ్ఞ చొప్పున నిదే యనిఁ జేయగ నియ్యకొంటి మీ
సేవ పొనర్చి మున్ను కృషిచేసి గడించిన శస్త్రవిద్యయే
పావన తేజ! నా కిపుడు బాసట సేసెడుఁగాక సేన లిం
కేవియు నాకు నేటికి? మహీయము మీ పదభక్తి చాలదే?

ఆజ్ఞయొసంగుఁడు. రథినై యరుదెంచెదను. (నిష్క్రమించును.)

అంబ- చూచితిరికద. మీ శిష్యుని దురహంకారము? నాకై యమోఘ వచస్కులగు తమ వాక్కుఁ గూడ వ్యర్థాగా వినియోగించితిరి. మిమ్మలనే యవమానించువానికి నాబోఁటి బోటి యొక లెక్కా?

పర - (కొంచెము కోపముతో) కుమారీ! ఇందు నీ లోపముఁ గూడ నున్నది గాని లేకపోలేదు. ఏమైనను మచ్ఛాసన మతిక్రమించుటఁ జేసి యవశ్యము నతని శిక్షించితీరెదను.

అంబ- అతఁడట్లు సమర్థించెనే కాని నా లోపము లేశమును లేదు. ఏమంటిరా? నే నీ స్వయంవరమునకు మున్నే సాళ్వుని వరించియుంటిని. నా చెల్లెండ్రకొఱకు మాత్రమె స్వయంవర మేర్పడినది. వినోదముగాఁ జెలికత్తియలు నాకుఁ గూడ స్వయంవరోచితాలంకారమును జేసిరి. అంతియ కాని నే నిం దుద్దేశింపఁ బడిన దానఁ గాను. ఇది యిట్లుండ—

తే. గీ. బ్రహ్మచారిగదా! తాను బడఁతి నెట్టు
లంటె? నిదియు స్వయంవర మగుట యెఱిఁగి

౨౨ కం॥ నేనన్నదేడనుండదో । నేనీవనరానిబయలు నిండున్నదిగా । నేనన్న
దానిలోపల । లేనివిచిత్రములుజగము నిమిడున్నదిరా॥

౨౩ కం॥ పరులోరులితరులునేనని । నరసించెటియెరుకరీతి ననదీయచలం । పరు
లోరులితరులునేనని । యెరుగుటమరచుటలు సహజ మెరుకకుసుమ్మీ॥

౨౪ కం॥ యిచ్చటనచ్చటయనకను । యెచ్చటనైనున్నదదుగో యీపరిపూర్ణం ।
బొచ్చుటచచ్చుటలేనిది । యిచ్చతోనీ వెరగియుంటె యిచ్చనెచనురా॥

౨౫ కం॥ యేనాడులేనియెరుక । నేనస్థిరమనుచుబయలు నెప్పటిదనుచున్ ।
తానెరిగినంతలోపల । భానునితిమిరంబుగన్న పగిదిగపుత్రా॥

౨౬ కం॥ తిప్పలుగలయీయెరుకను । యెప్పుడులేదనుచు అచల మెరిగినయపుడే ।
చప్పుడుబందాయెనుమా । యప్పానివు నేనులేను । యచలమునందున్॥

౨౭ కం॥ యేకష్టములనుబొందక । నీకలనీమేనునిన్ను నేకముజేసీ । ప్రాకట
ముగగురుకృపచే । నీకలమేల్కొంటివేని గేమున్నదిరా॥

౨౮ కం॥ యీబట్టబయలులోపల । నేబుట్టుటబద్ధమనియు నీకీలెరుకై । తేబుట్ట
బోవటంచును । కాబట్టియుదెలుపుచుంటి గనరాతనయా॥

౨౯ కం॥ వినుమీయచలముయెరుకను । వినుపించితిరెంటి నీవు వినితెలిసితివా ।
వినికనగలేనిదచలము । గనినాననుయెరుకనిల్వగలదేచూడన్॥

౩౦ కం॥ యెక్కువముచ్చటెందుకు । నిక్కముగనుబయలెరంగి నేనీవనియే ।
దొక్కటివిడచినచాలును । యిక్కడితోజన్మ మళ్లి యెత్తవపోరా॥

౩౧ కం॥ తెలివేసుమిజ్ఞానంబన । తెలివేసుమియెరుకయనుచు దెలసినతెలివిన్ ।
నిలువనివకుయచలంబున । కలకాలములేనిదాని కాంక్షయుయేలా॥

౩౨ కం॥ నాకండ్లుముక్కునాచెవి । నాకాళ్లవయంగవములు నాయనునట్లే । యీ
కారణకార్యంబులు । లోకులులోకములు యెరుక లోపలవెలయున్॥

౩౩ కం॥ నీతోటిజన్మమాయను । నీతోడేపోవుసుమ్మి యీ జగమెరుకల్ । నీతీరు
గాకయింకొక । టేతీరనరాదుచూచి నీవేగుమిరా॥

౩౪ కం॥ నీమూలమెదకిచూచున । యేమాత్రముగానరాదు యీ బయలం
దున్ । నీమేలుకస్వప్నంబులు । తామైతమెవచ్చిపోవు తనమూలమునన్॥

౩౫ కం॥ పుట్టనిచావనిదానిలో । పుట్టినదటలేనియెరుక పుట్టుటమెట్లో । ఘట్టిగ
వంధ్యకుసూనులు । పుట్టినరనుచున్నయట్లె పుట్టెనుసుమ్మీ॥

౩౬ కం॥ పుట్టించెబ్రహ్మయనినను । గట్టిగయాబ్రహ్మమెరుక గాయనవచ్చున్ ।
చెట్టయితెవిత్తయందున । బుట్టునువిత్తైచెట్ల బుట్టునుగదరా॥

అంబ- (తనలో) ఈపె వలన నీ రణము విచ్ఛిన్నమైనదని యను కొంటిని కాని యవంధ్య ప్రయత్నుం డగుటచే నీ వ్మహనీయుం డీపె మాటలను వినిపించుకొనసేలేదు. (పండ్లు పటపటం గొఱికి) ఎట్లేని వాని శిరము ధరం ద్రెళ్ళవలయు. నా పరిభవానలము చల్లారవలయు. స్త్రీననికదా? నన్నింత నైచ్యముగాఁ జూచుట! కానిమ్ము.

ఆ. వె. స్త్రీల పట్టువలయు స్త్రీల సామర్థ్యంబు
స్త్రీల యోగ్యతయును స్త్రీల మనముఁ
దెలిసికొనెడిఁ గాక దేవవ్రతుం డొక్క-
యంబ కారణమున ననద యగుచు.

[భీష్ముఁడు రథసహితముగాఁ బ్రవేశించును.]

భీష్మ- (వినయముతో)

తే. గీ. అంజలి ఘటింతు మీకు వీరాగ్రగణ్య!
మ్రొక్కెదను మీ పదముల కమోఘచరిత!
ఇదె నమస్కారమయ్య మునీంద్రవంద్య!
అయ్య! సాష్టాంగ మిదుగో లోకైకపూజ్య!

ఈ నా మనవి యొకటి చిత్తగింపవలయు.

ఉ. నే రథమందు మీరు ధరణీతలమందును నుండి పోరు నీ
తీరు నుతింతురే? రణవిధిజ్ఞులు నన్నిది వీడు మందురో
తేరికి మీరుఁగూడఁ బ్రియతింతురొ యూనతి యీఁదగున్ మహో
దారచరిత్ర! మీ కొరులు ధర్మము చెప్పెడిపాటివారలే?

పర - (సంతోషముతో) గాంగేయా! నీ తెలివితేటలకు నాకుఁ గడు సంతోష మగుచున్నది. నీ విప్పుడు నమస్కరింపవేని నిన్ను శపించియే యడఁచివేయుదును. ఇఁక నిన్నాశీర్వదింపవలసి యున్నను నే నిన్ను జయింపఁ బూనుకొంటచే విజయము తప్ప దక్కిన శ్రేయస్సులు గలుగున ట్లాశీర్వదింపఁబడితివి. మాకు రథాదికము సర్వమును నచ్చటనే సంసిద్ధము కాఁగలదు. రణో

౪౨ కం॥ ప్రాణంబులుబిగబట్టియు । మానవులువిపత్తులొందు మార్గపురీతిన్ । గానంబడదీబోధను । పూనినకష్టములు దొలగి పోవుసుసీలా॥

౪౩ కం॥ యిత్తడికనకంబెట్లగు । సత్తునురజితంబుయగునె జడమగుదేహం । బెత్తెరగునపావనమగు । చిత్తరువులవస్త్రమెట్లు చేతికివచ్చున్॥

౪౪ కం॥ పావనమయ్యేదననుకొని । భూవలయమునందు కొన్ని పుణ్యానిధుల కున్ । బోవుటచేయేమాయెను । యీవుత్త శరీరభ్రాంతు లెందుకునీకున్॥

౪౫ కం॥ లోపలమలమూత్రంబులు । ఆపైమాంసంబురక్తమస్థులుచర్మం । బీపాడుదేహమందున । జూచెదవాయెరుకరూపుజూచివిడువురా॥

౪౬ కం॥ లేనిదిలేదనిచూడక । నేనిజమనియాగయోగనీమమునిష్టల్ । తానెన్ని జేయుచున్నను । మేనెరుకలునిలువకేగుమిదిసత్యమురా॥

౪౭ కం॥ దేవతలనుచునురాళ్ళను । భావించియుపూజజేయ భ్రమవిడగలదే । ఛీవెర్రిభ్రాంతియదిగన । వావుత్తదిచిరుతలాట వసుధలొసుమ్మీ॥

౪౮ కం॥ దేవతలటమనుజులపై । ఆవాహనమయ్యిపూపిఆడించునటా । యేపె ర్రితనమొపైత్యమొ । భావజ్ఞులనగరెనరులపాటులజూచీ॥

౪౯ కం॥ దేవుడుపుట్టడుచావడు । దేవుడుమాట్లాడబోడుతీవ్రముపడడా । దేవు డుసర్వమునిండెను । దేవునికేకర్మలేదు దెలియరతంటీ॥

౫౦ కం॥ కష్టముఫలితంబంటిరి । కష్టముమాకేమిలేదుగద దున్నకనే । సృష్ట ముగవిత్తులలికితె । కష్టముచెయ్యానిదెపండె కలతేమియురా॥

౫౧ కం॥ మాటలపందిరివేసిన । మేటికిమాకింకచింత యిదిచల్లగనే । తూపైన లేకనున్నది । కోటిలొనొకరెరిగెవారి గూడార్థంబున్॥

౫౨ కం॥ యెరుకేయెరుకకుకొమరులు । యెరుకేయెరుకకును మాతృ వెరుగవె పితృ । యెరుకేయెరుకకుబంధువు । యెరుకేతను బంపముంప యెరుకేసుమ్మీ॥

౫౩ కం॥ జనియించెనెవడొమేనును । గనినేననిభ్రమసెనెవడొ గానగరాదొ । పనిపాయెనెవడొతెలియదు । వినుమా యిది యింద్రజాల మేయనవచ్చున్॥

౫౪ కం॥ నిప్పుకుచెదలెక్కినగతి । యెప్పుడులేనట్టియెరుకయీబయలందున్ । ప్పుడులేనిదెకనుపడె । అప్పుఆకాశపుష్పమగుపడినట్లా॥

౫౫ కం॥ హూమగుండంబులోపల । తామెరలునుబూసెనంటె దగనమ్ముదురే । మేనుగానియచలము । కీమేనులుబుట్టునంటె నిదిదబ్బరయా।

౫౬ కం॥ యిదిజూడపాచితీగెకు । మొదలెక్కడదొరకనట్లు మోదంబలరన్ । మొదలులేనిబయలులో । యిదిలేకనెతోచుచున్న దెరుగుసుసీలా॥

గ్రిసరునిపైఁ బ్రిసారితముగా నొనరింతె ? యెఱుంగఁడీ శర
ప్రసరణ మాగుమంత్రిమును రాముడు నీమది నేమియెంచితో !

భీష్మ- (ప్రవేశించి) మునీంద్రా! అయ్యసఘుఁ డిద్దాని నాగుట యెఱుంగఁ
డను హేతువుననే నే నిది ప్రయోగింపఁ దగ దనుట యంత
యుక్తి యుక్తముగాఁ దోఁచదు. మీ రనేక రణమ్ములు చూచి
యుండియును నట్లు వచించుటకుఁ గత మారయఁ జాలకున్నాఁడ.

నార - (తనలో)ఇప్పట్లనీతనికిఁ జెప్పఁదగిన యుక్తియే లేదు.(యోజించి)
ఇట్లగుఁగాక. (ప్రకాశము) గాంగేయా ! నీగురుండుసైన్యసమేతుం
డవైయనికి రమ్మన్నప్పుడు నీ వేమంటివోజ్ఞప్తికిఁదెచ్చికొనుము.

భీష్మ- (స్మృతి నభినయించి "దేవర యాజ్ఞచొప్పున" అనునది
మరలఁ జదువును.)

నార - అదిగో" మీ సేవ పొనర్చి మున్ను కృషిచేసి గడించిన శస్త్ర
విద్యయే" అని కదా ! చెప్పితివి. దాని కర్థమేమి ? నేను మీ
యొద్దఁ జదువుకొన్న శస్త్రవిద్యచేతనే మీతోఁ బోరాడెదఁ గాని
యితరము లేశమును సహాయముగాఁ గొననని యభిప్రాయము
స్ఫురించుచున్నది. ఈ మోహనాస్త్రము నీవు వెనుకటి జన్మ
మునం దెఱిఁగినదియు నిపుడు వసువులచే స్మారితమైనదియుఁ
గాని జామదగ్న్యుని కతన సంపాదించినది గాదు కావున —

ఆ. వె. సత్యసంగరుఁడవు సత్యప్రతిజ్ఞుఁడ
వనఁగ వినుతి కెక్కి నట్టి ఘనుఁడ
వింత స్వల్పమునకు నిట్లేల వ్రితభంగ
మాచరించుకొనెదవయ్య వృథగ ?

భీష్మ- (తనలో) ఈ మహాముని కలహాశనుం డయ్యును నియ్యెడ
నెందులకో వారింపఁ బూనుకొన్నాఁడు. (ప్రకాశము) మునీంద్రా!
ఇప్పట్ల మీరు చెప్పఁబూనినది కొంత యుక్తి యుక్తముగనే యు
న్నను, సమంజసముగా మాత్రము లేదు. ఎవ రేమి చెప్పినను
నేను రణమునుండి మరలువాఁడను గాను.

౮౨ కం॥ చులుకనియీబోధెరుగక । కలకాలమునరులకెంత కష్టముగలిగెన్
పలుమారుతినుమటన్నను । పులివల్లని మాడ్కిజనుల బుద్ధులుజూడన్॥

౮౩ కం॥ తెలియనివారికిబోధను । దెలుపుటదుస్తరము గొప్ప తెలివిగలిగినన్।
కులగిరులనెత్తినట్టుల । బలుకష్టముగురునికౌను పావనచరితా॥

౮౪ కం॥ సులభంబుసూక్ష్మగ్రాహికి । నలసడయింతైనలేక నతుకునుబోధా।
తలమీదపుష్పమనుచే । తులతోడనుదాల్చినట్లు తొందరగగనున్॥

౮౫ కం॥ అందరితనవతుజూచును । మందుడుయీబోధదెలియ మాన్యులనైనన్ । అందరునావతుగనిమది । యందునదల పోయుజారు లట్లనెవినుమీ॥

౮౬ కం॥ పరులునను మెచ్చవలెనని । మరిమరిడంబములుజూపె మనుజునిభక్తి।
నరయగకోతికికొబ్బెర । తరమౌనెపగలగొట్టి తాభుజియింపన్॥

౮౭ కం॥ బూటకవేషపువారల । మాటలుగనిభ్రాంతిపడెరు మరియీజనముల్ ।
దీటైనబోధెరుంగరు । పాటకుభ్రమియించి చిక్కు బడునష్టముగన్॥

౮౮ కం॥ నానీయందనగలిగే । నానాగమమంత్రశాస్త్ర నటనలుమాయల్।నానీతో
చేచనుగద । లేనివిచిత్రంబువిశ్వమేదైనసుమీ॥

౮౯ కం॥ తనగర్భమందుకలలో । జనియించిరిసతిసుతాది జననీజనకుల్ ।
ఘనమంత్రులురారాజులు । తనమేల్కొలాలేకపోయిరి తనకలిమిగనన్॥

౯౦ కం॥ యీపుత్తబట్టబయలును । నీవిప్పుడువుండజూచి నీనాయెరుకన్ ।
యేవేళ్ళలేదటంచును । నీవేనిన్నెరిగిపో యిగేమొ అవలన్॥

౯౧ కం॥ మూలంలేనిశరీరం । బేలాగరుదెంచెచూడు మీబయలందున్ । మూల
ములేకచెపాయను । ఆలోచనమేలలేనిదనురాయెరుకన్॥

౯౨ కం॥ తనతల్లిజచ్చికలలో । గనుపించియుతననుబట్టె గదయన్నటులే ।
మనులేనియెరుకదయ్యము । నినుబట్టెనుగురుడు మంత మేసినచనురా॥

౯౩ కం॥ తనువుకుబిందువెమూలము । ననువగుబిందువుకు మూల మగుతను
వెపుడున్ । తనబిందువులకుమూలము । వినుపింపగజేయుటకును విధివదువశమే॥

౯౪ కం॥ చిక్కులమెరుకనెరుంగుట । మక్కువనీకేలవలదు । మాగుణశాలీ ।
చక్కనియీబోధాగ్నిచె । చిక్కులమెరుకను దహింప జేయుమిపుత్రా॥

౯౫ కం॥ పటుమనినీవీబోధను । చిటుకునజెప్పంగవలదు చంచలమతికిన్ ।
అటుకులగొట్టకరుచికర । మెటులుండునుతరచిచెప్పు మెవ్వరికైనన్॥

౯౬ కం॥ తనయానీమదినేగని । యనుమానములేనిబోధ నతికిస్తిసుమీ । గను
మాచొక్కముదీనిలొ । అనుమాత్రముశంకలేని దగురాతంద్రీ॥

నార - కుమారా! చూచితివా? జమదగ్ని తన తనయున కెట్లు శాంత వచనములు బోధించుచున్నాఁడో? నీ వీ సమయమున గురుని కటమునకు నరిగి మ్రొక్కితివేని నిన్నాతఁడు మిగుల గౌరవించును. ఇంతకన్న నీ వయ్యనఘు నిర్జించుట యశస్కరంబని తలఁపకుము. నామాట వినుము.

(పరశురాముని యొద్దికిఁ దీసికొని చనును.)

భీష్మ- (తనలో) ఈ మునివచనం బుల్లంఘించితినేని మూర్ఖతగా నుండును. అంత గురుఁడు నన్నవమానించినచో నెప్పటిసమరము స్థిరమయియే యున్నదిగదా! (నమస్కరించును.)

పర - (తనలో) ఈతండు మోహనాస్త్ర ప్రయోగాభిముఖుండయ్యును నిమ్మని వచనంబులకతన వైరంబుడిగి నమస్కరించుచున్నాఁడు. ఇఁక నాకుఁ బంతమెందుకు? ఇట్లగుఁగాక (ప్రకాశము) శాంతనవా? నీ కతననేను ధన్యుండను కృతకృత్యుండను.

ఉ. నన్ను జయించి తీవు మునినాథులుసాక్షిగ మోహనాస్త్ర సం
పన్నతఁ జేసి నీజయ మపారముదం బొనఁగూర్చె నాకు నీ
కన్న ధనుర్ధరుండు త్రిజగమ్ములయందును లేఁడు నీకు సా
టెన్నఁగ నీవె నీకతననే యిఁక నే బలవంతుఁడంజుమీ.

(అంబ దిక్కై చూచి)

ఉ. ఈతఁడు నాకె కాదు త్రిదశేంద్రులకేని యజేయుఁ డింకనో
పూతచరిత్ర! నీ వెటకుఁబోయెదవో యటఁబొమ్ము దూచితే
చేఁతకు మించినంతపనిఁ జేసితి శక్యముగాక పోయె నీ
వాంఛితకు నే నెవండ? మగువా! నగుఁబాటిఁక నేమి చేసినన్.

అంబ- (లజ్జాదైన్యములతో) గురువర్యా! మీ శక్తివంచనలేక యుపకృతికై ప్రయత్నించితిరి. ఇంతకన్న నేమిసేయుదురు? తమకు వృథాగా నింత పరిశ్రమ మిచ్చినందులకయి నన్ను క్షమింప వేఁడెదను. నా యవమానమా? ఇది యెన్నఁటికి నే విధమునఁ దీఱవలయునో అప్పటికి నా విధమునఁ దీఱఁగలదు. నాకు

౧౧౨ కం॥ ఏనోము నోచినాడనో । నేనెరుగుటకయ్యె వస్తి రీరూపమునన్ ॥
మానవునిగ మిము జూచిన । వానికి నరకంబు గాదె వసుమతిలోనన్॥

౧౧౩ కం॥ మీకై మీరరుదెంచియు । నాకేర్పరచితిరి బోధనానాయిన్నా । ఓత్రే
మీ నొసగు దిప్పుడు । నాకేది గద దోచదాయె నజనుత చరితా॥

౧౧౪ కం॥ మీరొనరించు సుకృతవుప । కారమునకు ప్రతియొనర్ప గానగరాదే
ధారుణి సంపదనిడినను । తీరదు గద మీ ఋణంబు దేశికవర్యా॥

౧౧౫ కం॥ యెన్నివుపాదుల జూచిన । తిన్నగ గురుఋణము దీర్ప దెలియగరాకన్॥
నన్నే గురుదక్షిణముగ । పన్నుగ మీకర్పజేతు పావనచరితా॥

౧౧౬ కం॥ అనియిట్లు ధారబోసిన । వెనుకను మారకముని నిలచె విగ్రహము వలెన్॥
తనహస్తము తలమీదను । మునిచియు భళిరాయటంచు నుడివెను గురుడున్॥

౧౧౭ కం॥ అబ్బెను నీకీబోధయు । షబ్బాసు రభువిలో నీతో సరిరారెవరున్ । దెబ్బ
తక్కైనను వోర్చితి । వబ్బా నీమది యభీష్ట మరసితి పుత్రా॥

౧౧౮ కం॥ నను దిట్టి కొట్టె గురుడని । మనమున దలపోయబోకు మాగుణశాలీ ॥
మనసరయగోరి బహువిధ । నిను బాధల బెట్టియుంటి నీ పెరుగుటకై॥

౧౧౯ కం॥ తెలియని వానిగ నీవును । యిలలో వర్తింపుచుండు నీ కష్టసుఖం । బులు
కలనుదోచునటువలె । దలపుచు కాలంబు గడుప దగు నొకరీతిన్॥

౧౨౦ కం॥ కొట్టకుమీ నిరుపేదల । దిట్టకుమీ సాధువుల నతీక్షణ జేసి । ముట్టకుమీ
పరధనమును । బిట్టకుమీ పరుల మాట బిట్టిన చేటౌ॥

౧౨౧ కం॥ పెద్దల పొడగన్నను మది । కద్దియు వందనము జేసి కడు పేదుకనేమె ॥
సుద్దుల నడిగి తెలుసుకొన । ముద్దుగ మాన్యులకు భక్తి ముక్తులు దెలియన్॥

౧౨౨ కం॥ సత్యంబు దప్పబోకుము । సత్యంబగు యెరుకజూపి చెవి బెట్టనమా ॥
అత్యంత భక్తి గురునికి । నిత్యుడవై జేసి వినుమి యీ బోధేపుడున్॥

౧౨౩ కం॥ కోరకుమీ యేవాంఛల । బారకుమీ బోధలభిత భాషణలందున్ । మీరక
కుమీ గురువాజ్ఞయె । మారకుమీ సుజన చెలిమి మాగుణశాలీ॥

౧౨౪ కం॥ అందరివలె పనులన్నియు । తొందరపడకుండ జేసి తుదదాగుసుమీ
కొందరు మెచ్చగలేదని । గుందుటమాన మెంత్రత్రిదివ కులవశమౌనే॥

౧౨౫ కం॥ యించుకయైనను సంశయ । ముంచకుమీ మానసములో సుపమీబో
ధన్ మించినదుండు నాయనుచువ । హించకుమిగ వేరెలేదు నీతోడుసుమీ॥

౧౨౬ కం॥ గురునిందజేయుచుండిన । తెరగున నిలచుండి వినిన దేశికు వలనన్ ॥
గురుబోధ దెలిసి దూరిన । నరునకు నరకంబు వాని నరయకుమూనా॥

ఓం

శ్రీమత్పరదేవతాయైనమః

పాండవజననము

చతుర్థాంకము

[అంత వ్యాసులు ప్రవేశించును.]

వ్యాసు-(తనలో సంతోషముతో)

మ. యమునా ద్వీపమునందు నన్నుఁగని కన్యాత్వంబు లోపించునం
చు మదిన్ జంకి త్యజించి పేర్మిమెయి నిచ్చో నన్ను ధ్యానించె నా
కమరె న్నేఁటికిఁ దల్లిఁ గాంచఁదగు భాగ్యం బెంతపుణ్యంబు నే
మమునైమున్నొనరించికొంటి నొ కదామాతల్లి నీక్షింపగన్ !

(స్మృతి నభినయించి) అవును. అప్పుడు తల్లితో "నన్ను నీ వెప్పుడు స్మరింతువో అప్పుడ నీ యెడకు వత్తు" నని చెప్పియుంటిని. కావునఁ బోయెదను (పరిక్రమించి) హస్తిపురికి వచ్చితిని. (యోజించి) తల్లి నన్నుఁగనిన పదపడి యేమైనదియు నెచ్చట నున్నదియు నుంతేని యెఱుంగక తపస్సమాధిలో నున్న నాకుఁ దల్లి యెక్కడ నున్నదియు నెట్లు తెలిసెడిని ? అక్కటా ! యెక్కడకేగుదును ?

(ధ్యానము నటించి)

ఉ. నా జనకుండు సన్మునిగణస్తవనీయ చరిత్రుఁడేనియున్
నా జనయిత్రి సర్వ భువనస్తవనీయగుణాఢ్యయేని ని
ర్వ్యాజ పరోపకారపరమై మది నాయది యెప్పునేని నా
కో జగదీశ ! నా జననియున్కి సమస్తము గోచరించుతన్,

(కన్నులు మూసికొని మరలఁ దెఱచి సంతోషముతో) ఆహా ! భగవదనుగ్రహమువలన సమస్తముం గరతలామలకముగఁ బొడ

మే లు కొ ల్పు

౧ మేలుకొనవెనిజగురుండనే । మిహిరుడుదయంబొచునుండెను
శీలులైజనులంతజాగ్రిత । జెందిరదుగోసుమీ॥ ఆత్మా మేలుకొనవే
౨ కండ్లకునుబలధనములనెపొర । గప్పిగర్వముచేతపెద్దల
కండ్లగానకపోతిబూరుగు । పండ్లభ్రమజూచీ ॥ఆత్మా॥
౩ వచ్చితివిగురుమూర్తితోనాక । ముచ్చటాడిపొయ్యెటందుకు
తుచ్ఛపనులలొప్రొద్దుబుచ్చితె । మెచ్చరెవరుసుమీ ॥ఆ॥
౪ ప్రొద్దుజరిగెనుబాలయవ్వన । వృద్ధవంబుసమీపమాయను
బద్ధమతివైమరచితివిగురు । వద్దజేరవలెన్ ॥ఆత్మా॥
౫ శుద్ధితోగురుమూర్తిపాదము । నద్దిపూజలుజేయవలెనని
బుద్ధిబొడముచునున్నదిప్పుడు । శిద్ధమగుదుసుమీ ॥ఆ॥
౬ పుట్టిచచ్చెటితనువుయెరుకల । పుట్టకుండగముంచివేయగ
దిట్టమాగురుబోధగనవలె । తెలివిబొందుసుమీ ॥ఆత్మా॥
౭ నేనుమేనులులేనిఅచలము । లోననేననిపలుకుచుంటివి
లేనియీయపవాదమెక్కడి । దోనెరుంగవలెన ॥ఆత్మా॥
౮ వున్నదేమొలేనిదేమొ । వుండజూచెటిదనుకనేనై
యున్నదానవెజననమరణము । లున్నవగునుసుమీ ॥ఆత్మా॥
౯ యెంతజెప్పిననీకుమూలం । బింతయైననులేకవచ్చిన
గంతకంబువెగురునిచేనిజ । మంతదెలిసెనికన్ ॥ఆత్మా
౧౦ విన్నవఅనుమానభూతము । నినుబట్టిదిప్పుచున్నది
పన్నుగనుగురుకరుణసోకితె । పారిపోవుసుమీ ॥ఆత్మా॥
౧౧ తన్నెరుంగనివివిధవిద్యల । న్నియోనేర్చితివిగనివక
టన్నవిలువకయడవిగాచిన । వెన్నెలాయసుమీ ॥ఆత్మా॥
౧౨ పుట్టితివిసకృతస్వబుద్ధిగ । బటితివిగురుమూర్తిచరణము
పట్టువిడవకపోతివాని । కష్టములుదొలుగున్ ॥ఆత్మా॥
౧౩ వాదభేదములేదునిరతము । ద్వాదశాక్షరితరచుచుంటివ
లేదుజన్మముమళ్లియిగగురు । బోధదెలియుసుమీ ॥ఆత్మా॥
౧౪ షోడశాక్షరిమంత్రమెప్పుడు । చూడుగురైరిగేశరీరము
తోడబ్రహ్మభ్రాంతియనెటిన । వాడమునిగెసుమీ ॥ఆత్మా॥
౧౫ అందమగుపొన్నాలరాజ । యార్యుచరణముపూజసలిపి
ఛందముక్తులులేనిబోధను । బొందవలెనుసుమీ ॥ఆత్మా॥
౧౬ కలలొనెక్కడలేకవచ్చిన । కలిమివేయనివీరచారికి
దెలిపినాడటమాటిమాటికి । తెలివిబొందుసుమీ ॥ఆత్మా॥

ఇదిగాక పారాశర్యుండుఁ గూడ నా వలెనే యిందు నియోగింపఁ దగిన వాఁడే కాని యన్యుండు గాఁడుగదా!

సత్య- తండ్రీ! సర్వధర్మము లెఱింగిన నీకు నేను జెప్పవలసిన దేమి యుండును. అతనివలననో నీ వలననో యీ వంశము వృద్ధినందఁ దగినది. లేనిచో నింతటితో విచ్ఛిన్నము కాఁదగినది.

వ్యాసు-(సమీపించి)

చ. బహుళత రామయమ్ములను బాపఁగఁ జాలెడు మాతృభక్తి దు
స్స్పృహదురిత ప్రచారము నసార మొనర్చెడి మాతృభక్తి తా
నిహపరశోభనంబు లుదయింపఁగఁ జేసెడి మాతృభక్తి నా
కహరహమున్ బ్రవృద్ధమగునట్లు లొనర్పుము తల్లి మ్రొక్కెదన్.

(నమస్కరించును.)

సత్య -(సంతోషముతోఁ దనలో) ఎంతధన్యాత్మురాలనోకదా! ప్రాజ్ఞుఁడగు పుత్రునింజూచి యానందింపఁగలిగితిని. విజితేంద్రియుండగు పరాశరుం డప్పు డీ నిసువు ననుగ్రహింప దేని యిప్పటి యవస్థం బట్టి నే ననపత్యురాలనే కావలసినదానను. నా కిట్టి సుయోగ ముండుటంజేసియే పరమవిరక్తుండగు న మ్మునికి ట్టి ప్రవృత్తి గలిగినది. (కౌఁగిలించుకొని ప్రకాశము) తండ్రీ! చిరాయుష్మంతుఁడవయి సర్వవిధముల వన్నె కెక్కుము. పుణ్యాతిరేకమ్మునం జేసి తిరిగియు నిన్నుఁ జూడగలిగితిని.

భీష్మ- (నమస్కరించి)

శా. వేదవ్యాసుఁడ వంచు సర్వజగతీవిఖ్యాత పాండిత్య స
మ్మోదస్వాంతుఁడ వంచు ధర్మవిదులం పూర్ణుండవంచున్ భవ
త్పాదద్వంద్వముగాంచు వారలకుఁ బాపం బుండదంచున్ శ్రవ
స్స్వాదార్హంబగు నీ చరిత్రము వినన్ సంతోష మయ్యెన్ మునీ!

ఉ. ఇట్టి మహానుభావుఁడ వహీనమహత్త్వాయుతుండ వీవు తోఁ
బుట్టినవాఁడ వౌదువఁట! పూర్వభవార్జిత పుణ్య మెట్టిదో?

నెట్టన నిన్ భరింప ధరణీతరుణీమణి యేమి నోఁచెఁ? నీ
పట్టణభాగ్యమేమొ? నినువంటి మహాత్ముని రాకఁ గైకొనెన్.

వ్యాసు-(గౌరవముతో) గాంగేయా! నీవంటి పావనచరిత్రులు మును లలోఁ గూడఁ గడు నరుదు. నీకు నాయందేకాదు. అందఱి యెడ లను మంచియభిప్రాయమే యుండును. (తల్లిదిక్కై గ-)

ఉ. ఎంతయొ కాలమాయె మునుపెన్నఁడు నన్నుఁ దలంపలేదు నేఁ
డింతగ నాపయిన్ దలఁపదేటికిఁ బుట్టె? వచింపుమమ్మ? యే
చింతయొ లోన నున్నటులు చెప్పఁ దొడంగెగదమ్మ నీ ముఖా
భ్యంతరదీప్తి దానిఁ దెలుపంగదవమ్మ యొకింత నీనికిన్.

సత్య- (విచారముతో) కుమారా! సర్వజ్ఞుండవయ్యును నన్నేల యడిగె దవు? నీ యనుజు లిరువురిలో జ్యేష్ఠుఁడు వివాహము కాకమున్న గతించె. ఇఁక రెండవవాఁడు వంశకరుండగునని తలఁచుచుండ నాతండును క్షయరోగగ్రస్తుండై వంశంబు నెగడింపకమున్న మృతిఁజెందె. ఇఁక నీతండు బ్రహ్మచర్యవ్రతస్థుఁడుగదా! చంద్రుఁడు మొదలుకొని యింతవఱకవిచ్ఛిన్నముగా నెగడుచున్న యిక్కురు వంశమునకు నేఁటికిట్టి దురవస్థ తటస్థించినది. (కన్నీరునించును)

వ్యాసు-(విచారించుట నటించి) తల్లీ! యీఅడిల్లుము. ఇందులకుఁ బ్రథమకారణము నీ తండ్రియగు దాశరాజు. నే నిట్లంటి నని నీ వన్యథా భావింపకుము.

ఉ. సర్వనిధమ్ములన్ మిగులఁ జాలినవాఁ డనవచ్చుఁ డన్నిటన్
ధూర్వహుఁ డీతఁ డుండఁ దన తోకముగన్న సుతుండు విశ్వభూ
నిర్వహణం బొనర్చుటది నీతియె? దేవుఁడు మెచ్చునే? గుణా
ఖర్వులు సమ్మతింతురె? యిఁకన్ గులవృద్ధియు సంఘటిల్లునే?

ఇఁక నొక కారణము మన గాంగేయుని నిరంకుశత్వము. ఈతఁడు సకల ధర్మవేదియు శాంతుండును మహాసత్త్వుండును నగుటకు సందియము లేదు. ఐనను దైవవశమ్మునఁ గాశీరాజ

ప్రధమదుహిత కవమానము ఘటించు టట్లుండఁ దనకుఁబలె బలాత్కార సన్యాస మిప్పించినాఁడు.

ఉ. కొంచెము గొప్ప యాపెయెడఁ గొండొక దోషము గల్గుఁగాక యీ
చంచలబుద్ధి స్త్రీజనులు సాజముగాఁ గలవార లెందు మ
న్నించు మటంచు భార్గవుఁ డనింద్యచరిత్రుఁడు చెప్పినప్పుడే
నించుక లోఁదలంచవలదే? కలదే? యబలాపకారముల్.

ఈయెడ నీవుఁగూడ సమ్మతి చూపితివే కాని వారింపవయితివి.

సత్య- (తనలో) ఏమో యిప్పట్ల నితనియభిప్రాయమే యనుకూలముగా నున్నది. ఐనను గోతించినదానికి వగచిన ఫలమేమి? (ప్రకాశము) కుమారా! దైవతంత్రము సర్వథా దుర్నివారముగదా! పరికృతోపచరివనివారణకై యత్నింపవలయును. అందులకై నిన్నుఁ దలంచితిని. నీవేమియుపాయము చెప్పెదవు?

వ్యాసు-(తనలో)తల్లి ఈనియోగము నాపై నిడుటకే సంసిద్ధురాలై యున్నది. భీష్ముండు నేను బ్రహ్మచారినని తప్పించుకొన్నాఁడు. నేనునుదప్పించుకొందునేని యిఁక నీవంశ ముచ్ఛిన్నము కావలసినదే! అదిగాక,

క. తన తను వెవ్వరివలనన్
జనియించునొ యట్టిజనని జనకుఁడునుం జె
ప్పినపని చేసి తనూజుఁడు
తన జననమునకుఁ గృతార్థతన్ గలిగించున్.

(ప్రకాశము) సర్వధర్మములు నెఱింగిన నీకు నేనేమి చెప్పఁగలను? నీవే యాజ్ఞాపింపుము.

సత్య- కుమారా! నీ యనుజుని కళత్రింబులలో జ్యేష్ఠురాలగు నంబిక యందు దేవరన్యాయమున నపత్యం బుత్పాదించి యీ కురువంశమ్ము నుద్ధరింపుము. ఇయ్యది సనాతనాచారంబును శాస్త్రచోదితంబును నగుట నీ వెఱుఁగనిది కాదుగదా!

వ్యాసు-తల్లీ! ఇది శిష్టాచారంబును శాస్త్రసమ్మతంబును నగుననుట నిక్కవమే. ఐనను నా వంటి తపస్వికిమాత్రము గైకొనఁదగినపనికాదు.

ఉ. ఎన్నఁడు గాని కామినుల హేలలపై మతి లేక నిష్ఠఁగై
కొన్నతపస్వి లేడ! తమకున్ గొడుకుల్ మఱికూఁతు లన్న భ్రాం
తి న్నశియించు సంసృతిగతి ప్రవణుల్ గృహదాసు లేడ? యీ
తెన్ని విరాగి కేగతి విధించెడి? రాగికిఁ గాని శాస్త్రముల్.

భవత్పాదసాక్షిగా నేను భూతభవిష్యద్వర్తమానములయందు స్త్రీ ముఖ వీక్షణమాత్రమునందేని యిచ్చ లేనివాఁడనయ్యెను.

క. తల్లియె వేదము శాస్త్రము
తల్లియె జపమున్ దపంబు తల్లియె గురువున్
దల్లియె సకలము తల్లియె
తల్లికి నెదిరించువాఁ డధమగతి నొందున్.

(గౌరవముతో) అందులో నెల్ల తల్లులవంటి తల్లివా?

ఉ. ధన్య వయోనిజాత వుచితజ్ఞవు రాజఋషీశ్వరుండు నా
మాన్యత కెక్కు నవ్వసుకుమారివి ధీవరుఁడై యఖండసౌ
జన్యము గన్న దాశనృపు సాఁకుడు కూఁతుర వార్యలోకమూ
ర్ధన్యవు నీ వచోరచన తప్పదు వేదము దప్పె నేనియున్.

సత్య - (సంతోషముతో) కుమారా! పితృభక్తికి గాంగేయునిం బలెఁ మాతృభక్తికి నిన్నుఁ బ్రపంచమెల్ల మెచ్చుకొనునట్లు వర్తించినందుకుఁ గడు సంతసించితిని. (భీష్మునితో) అబ్బాయీ! యీతని కంబికాంతఃపుర నికటగతోద్యానమ్మున నంద వసతి నేర్పఱచి యుపచారంబునకుఁ దగువారల నియోగింపుము. నే నంబికకడ కరిగి యిందుల కొప్పించి సుపుత్రుం డుద్భవించుటకుం దగిన సుకృతంబు నీఁదగు బ్రాహ్మణారాధ నాదికమం దప్రమత్తురాలనై యుండెదను.

(నిష్క్రమింతురు.)

గద్య

ఇది శ్రీ...తిరుపతి వేంకటేశ్వరులచే రచియింపఁబడిన
పాండవ జననమ్మునఁ జతుర్థాంకము.

ఓం

శ్రీమత్పరదేవతాయైనమః

పాండవజననము

పంచమాంకము

(తెరలో)

తే. గీ. రాత్రియెల్లను విరహాభారమున వేగి
వేగినంతన రాగ మావిర్భవింపఁ
బుష్పవతియైన పద్మిని పొందుఁ జేయఁ
బోవుచున్నాఁ డినుండు కాముకుఁడు వోలె.

[సూర్యుఁడు ప్రవేశించును]

సూర్య-(తనలో) ఎవ్వరీలతాంగి! నన్నుఁ దన మంత్రశక్తిచే నాకర్షించినది. (ధ్యానించుట నటించి) ఓహో! యీమె యాదవవంశప్రభువుఁడగు శూరుని పెద్దకుమారిత. వసుదేవుని చెలియలు. కుంతిభోజుని దత్తపుత్త్రిక. (పరికించి)

శా. ఆ నవ్వున్ మొగ మా కచావళిపసం దా నేత్రపున్ సోయగం
బా నాదారగు కౌను నా మిసిమిజెన్నొ చిన్నియొయ్యారపున్
మే నా గుబ్బలపొంక మా యధరపున్మె లెంతకేనిం దగున్
దీనిన్ గూడనివానిజన్మ మది యందీభూత మింతేటికిన్?

ఈ కన్నియ తన చెలికత్తియతో నేమో ముచ్చటించుచున్నది. ఈ లతాకుంజముదాపున నుండి వినియెదఁగాక (అట్లొనరించును.)

[కుంతి చెలికత్తెతోఁ బ్రవేశించును.]

కుంతి- సఖీ! ఇఁక మన మరుగ వచ్చును. నా సూర్యోపాస్తి యైనది.

(ఇరువురును బరిక్రమింతురు.)

సూర్య-(తనలో) ఔరా! ఈ కన్నియ యంద మిప్పటి యవస్థంబట్టి
యెంత పవిత్రతరముగా నున్నయది!

మ. జలకం బాడి మడుంగుగట్టియు నిశాంచద్దీప్తి పయ్యంటలో
వెలికిం బాఱఁగఁ గేశపాశ మురువై వెన్నంటి జాఱంగ మేల్
తిలకం బంతగ దిద్దకున్న నొసలపై దీపింప నిర్వ్యాజసౌం
పులు శృంగారరసాధిదైవతములై సొల్పొందు శుద్ధంబులై.

(పరికించి) ఈ మృదుశాంగి నన్నతిప్రయత్నమునఁ రప్పించియు
నావంక కేని చూడక తనంతన పోవుచున్నయది. (ఎదురుగాఁ జని)

ఉ. ఎక్కడి కేగుచుంటి తరళేక్షణ! వీని ననాదరించి నీ
మక్కువ విక్రమం బిటకు మంత్రబలంబునఁ జేసివచ్చితిన్
దక్కులకేమి నా మదనతాపము వాపు మనుగ్రహించి యీ
దిక్కు మరల్చు చూపు సుదతీ! యెద తీవర మాఁగ రాదిఁకన్.

చెలి - (అత్యాశ్చర్యముతోఁ జూచుచు నించుక తొలఁగును)

కుంతి- (తేజిపాఱఁజూచి తలవంచి తనలో) అక్కటా! నే నిపు డేమి
సేయుదును? ఈ యనఘుఁడు త్రయీమయుండగు సూర్యుండు.
మంత్రశక్తిం దిలకింపుటకై నా యొనర్చిన పరీక్ష తుదకిట్లు పరిణ
మించినది. (యోజించి) ఇట్లగుఁగాక (ప్రకాశము) దేవా! నా
తప్పులు సైఁచి నా మనవిఁ గైకొని నా కనుజ్ఞ యొసంగ వేఁడె
దను! మున్ను చిన్ననాఁడు దుర్వాసునికిఁ బరిచర్య సల్పుతఱి
నమ్మహాత్ముఁడు నాయందు మిగుల దయగలిగి యిప్పటి యీ
మంత్రి ముపదేశించి 'ఇద్దానిమహత్త్వమిట్టిది' యని చెప్పి
చనియె. నేఁ డీయ్యెడ స్నానం బొనర్చుతఱి నమ్మంత్రంబు
స్మృతికిం దగుల స్త్రీ స్వభావసులభమ్మగు చాపలమ్మున ని న్నుద్దే
శించి పఠించితి. అంతియకాని వేఱొక దురభిప్రాయము కలదా
నను గాను. సర్వజ్ఞుఁడ వగు నీకు నేను వచింపుట పునరుక్తి
యని యింతతో ముగించుచున్నదానను. నా యపరాధమును
సైఁపఁగోరెదను.

సూర్య-(అనురాగముతో)

క. కోరితివి వచ్చియుంటిని
నూరక యే నెట్లు పోవనోపుదుఁ దరుణీ!
నా రాక గాంచుదేవత
లాఱడిసేయరె? వృథాప్రయత్నుఁడ నైనన్.

చ. ఎఱుఁగుదు మంత్రమంచు నది యిచ్చినమౌని మహానుభావఁడం
చెఱుఁగుదు సర్వముం దెలిసి యీగతిఁ బల్కినయంతఁ బోవునే?
సరసిజనేత్ర మంత్ర మది సారము దప్పదె? యేను నీ వచ
స్స్మరణికి లోఁగి పోయిన, విచారణ సేయకు మింక నెచ్చెలీ!

ఇది యిట్లుంచుము.

ఉ. కోరఁగ లేదు నీవు నినుఁ గోరియె యేఁ జనుదెంతుఁ గాక పో
నీ రమణీ! యొకింత గరుణింపుము నింపుము పేర్మి నీదు నా
య్యారము మున్నునుంగని యహో! యని సొక్కుచునుందునేఁటికిన్
గౌరవపూర్వకమ్ముగఁ దగన్ బిలుపందియుఁ బోవ నేర్తునే?

(చేయి పట్టుకొనఁబోవును)

కుంతి-(తొలఁగి తనలో) ఈ యమలుఁడు నేను గన్యక నని యెఱిఁగియు ధర్మేతరంబగు పద్ధతికి దిగుచున్నాఁడు. ఇతనికి నే నేమి వచించినను మది కెక్కుట కడు దుర్లభముగా నున్నది. ఎట్లేని యియ్యనఘు నొప్పించి యి పాపమునకుఁ దొలఁగి కన్యకాత్వమును గాపాడుకొనవలయు. (ప్రకాశము) దేవా! యేను మానవజాతిదానను. నీవు దేవతలలోనివాఁడవు. ఇట్టిచోఁ గడు నీచురాల నగు నన్ను నీవు గైకొననెంచుట న్యాయమా? ఇదిగాక నేను గన్యకను. నీవంటి ధర్మజ్ఞునకు వ్రతభంగం బొనరించుటధర్మమెట్లగును?

సూర్య-(చిఱునవ్వు నవ్వి) తలోదరీ! ఊరక కాలయాపనం బొనర్చుటకు నీవిట్లు పల్కుచుంటివే కాని దేవతలకును మనుష్యులకును నిట్టి సంబంధమున్నట్టు లనేక దృష్టాంతములు గలవు. ఇఁక నీ కన్యకాత్వముంగూర్చి కొంత యోజింపవలసియే యున్నది కాని—

తే. గీ. మొన్న మొన్న పరాశర మునివరుండు
దాశకన్యకతో నిట్టి తగులొనర్చె
నతఁడు దప్పగునేని యెట్లనుమతించు ?
ధర్మశాస్త్ర మొనర్చిన ధన్యమూర్తి.

వారిరువురకును జనియించినవాఁడే ద్వైపాయనుఁడు. అమ్మహాసీయు కతముననే ధృతరాష్ట్రి పాండురాజ విదురు లుద్భవించిరి. కొలఁది కాలమున వారిలోఁ బాండుండు నీకు భర్తయగు. ప్రకృత రహస్య మేరికిని దెలియకుండఁ గాపాడఁగల భారము నాది. సంశయింపకుము. నీకన్య కాత్వమునకు భిన్నంబు గలుగకుండ నేను వర మొసంగెదను రమ్ము. (చేయిపట్టుకొనును)

కుం-తి- (స్పర్శసుఖమును సూచించి సిగ్గుతో) మహాత్మా! ధర్మవిరుద్ధంబని కాని లేనిచో నిన్నువంటి పురుషోత్తముం డెవ్వతెకు ఘటించెడిని ? (చేతితోఁజూపి) అదిగో నా పరిచారిక. దాని కీ రహస్యము దెలియకుండుట యెట్లు ? కావున నన్ననుగ్రహించి యనుజ్ఞ యొసంగుము.

సూర్య-(నవ్వి) లతాంగీ! సర్వసాక్షినగు నాకుఁ దెలియదనియా నీ విట్లు చెప్పుచుంటివి ? మీ రాజులలో స్త్రీలకేమి పురుషులకేమి నాకుఁ దెలియని రహస్యములేని యుండవచ్చును. గాని దాసీదాసాదులకుఁ దెలియని గోప్యము లుండవుగదా ?

ఉ. వారలె మీకు, మీరె మఱివారలు, వాంఛ్రకు మీకు నించుకే
నారయ భేదముండ, దిటులైననె మీ మరియాద సాఁగు. నా
చారమనాదిగా నిటు లెసంగుచునున్నది చంచలాక్షి ! న
న్నూరక యేఁచనేల ? దయయుంచి కృతార్థునిఁజేసి పంపుమీ.

మీకును బరిచారికలకునుంగల యాంతరంగికత్వ మిట్టిదట్టిదన వలనుపడదు. ఇది వినుము. సత్యవతి తన కోడండ్రలో జ్యేష్ఠురాలగు నంబికను వంశము నిల్పుమని వ్యాసునియొద్ద కనుప నాపె యమ్మౌని యెడ నేవము గలిగి కనులు మూయుటం జేసిం తత్పుత్రుండగు ధృత

రాష్ట్రిం డంధుండయ్యె. మరల సత్యవతి యంధుఁడు రాజ్యార్హుండు గాఁడని వ్యాసుని రెండవకోడలగు నంబాలికతో సంఘటించె. అయ్య తివయు వెలవెలఁ బోవుచు నజ్జటిలునియం దనాదరముఁ బ్రకటించె. అక్కతన నాపెకుఁ బాండురోగగ్రస్తుండగు పాండుం డుదయించె. పదఁపడి సత్యవతి విచారించి కొమరునిం జూచి.

క. పాయక నా యనుమతిచే
దాయాదులఁ గంటి వంధతాపాండుత్వా
పాయ సము పేతు లేగతిఁ
చేయఁగనగు రాజ్య మేమిసేయుదుఁ బుత్రా?

అని మరల నికనొక కొమరునిం గనుమని పెద్దకోడలికి నెట్టకేలకు నచ్చఁజెప్పిన నయ్యతివ, యాకృతి యేవమగు టట్లుండ శాస్త్రదూష్యము గూడనని యెంచి తన దాసిని సర్వాభరణ భూషితురాలుగా నొనర్చి తన కేళీగృహమ్ముననుండ నియమించె.

క. దాసియు వ్యాసుని మది కు
ల్లాస మ్మొదవింపఁదగువిలాసము లొప్పన్
జేసిన నంతట దానికి
వ్యాససముఁడు విదురుఁడనెడివాఁ డుదయించెన్.

ఆ విదురుఁ డిప్పుడు సర్వవిధముల వారితోపాటు గౌరవింపఁబడుచున్నాఁడు. దీనింబట్టి మీకును వాండ్రికునుం గల యైకమత్యము నీకుఁ బూర్తిగాఁ దెలిసియుండును. ఇంక నెందుకు జాల మొనరించెదవు. (చేతఁ జూపి) లతాంతసంతానదంతురం బగు నా నికుంజముఁ దిలకింపుము.

చ. దళముగ నల్లుకొన్నది లతాభవనం బది దానఁ బూలగు
త్తులు రతనంపుదీపములతోఁ దులఁదూఁగుచునున్న వింపుసొం
పులు గల పక్షిజంపతులు ముచ్చట లాడుచునున్న వయ్యెడన్
గలుగువిశేషముల్ గలయఁగాఁ గనుఁగొందము రమ్మ నెచ్చెలీ.

(కుంతి చేయిపట్టుకొని నిష్క్రమించును)

చెలి - (ఆశ్చర్యముతోఁ దనలో) ఆహా! నే నెట్టిపుణ్యము చేసికొంటిని? ఈపె చెలికత్తియ నగుటం జేసియే కదా! ప్రత్యక్షసూర్యునిం గాంచఁ గలిగితిని. (మరల యోజించి) అవునుగాని యీపె కియ్యనఘుకతనవేఁకటి యొదవినచో నయ్యది యెట్లు దాఁపనగును. అవురా! కన్నియలకు రజస్వలావివాహ మెంతటి దుర్దశ గలిగించుచున్నది. అతిబాల్య వివాహమువలెనే యియ్యదిగూడ దూష్యమే కాని వేఱొండుకాదు. (పరికించి తత్తఱపాటుతో) అత్యద్భుతముగనున్నదే? చిన్ని శిశువుం గైకొని కుంతియిటు వచ్చుచున్నది.

(శిశువుతోఁ గుంతి ప్రవేశించును.)

కుంతి- (విచారముతోఁ దనలో) అక్కటా దైవమా! ఈ పాపాత్మురాలి కింతటి చక్కని శిశువు నెందు కీవలెను?

చ. కలకలలాడు నెమ్మొగము కాంతులదొంతుల నీను మేను, సొం
పు లొలుకు ముద్దుకన్నుఁగవ పున్నమవెన్నెల నేలు పాలబు
గ్గలు నునుఁదేఁటిమొత్తమనఁగాఁదగు పెన్నెఱులున్ మృగేంద్రమున్
గెలిచెడి కౌను వీనికి సొగిన్ మృతి నేగతి సంఘటించితో!

(అతిదుఃఖముతో) అయ్యో నేనేమిసేయుదును? ఇయ్యెడ నీ చిన్ని శిశువు నీ నాముద్దులమూటను డించిపోయిన వీఁడు మృతి చెందక యెట్లు జీవింపఁగలఁగును?

ఆ. వె. ఎవ్వరెత్తుకొందు? రెవ్వ రాడింతు? రె
వ్వారు పాలనిత్తు? రేరు పెంతు
రకట? యెంత దుష్టురాల నైతిని దండ్రి!
నిన్నుఁ గనఁగనేల? నేను గుఱ!

అయ్యో కొడుక! నిన్ను నే నెట్లు వీడుదునోయి? చక్రవర్తివి కాఁదగిన లక్షణము లన్నియు నీకే కలవోయీ నాయినా! నా యనాథత్వము కారణముగా నీవు బాల్యమృతి నందుచుంటివి గాని నీకు నాయుర్దాయము లేకపోలేదు. తండ్రీ! యేమి సేయుదును? అయ్యో భగవంతుఁడ!

ఉ. సంతతిలేక పెన్వగల సారెకుఁ గుందుచు వందుచున్ మన
శ్శాంతి యొకింత గాన కొరు సాఁకఁదలంచియు సంశయించు సా
మంతులనేకు లుండఁ గొఱమాలినదానికి నాకు నిట్టి శ్రీ
మంతు నొసంగ నీకుఁ జలమా? యిల మానిను లెందు లేరొకో?

చెలి - (దగ్గఱఁజని) నెచ్చెలీ! సంతోషసమయమున విచారించెదవేల? నీ కొమరుని కించుకయు భయములేదు. ఏదేని యుపాయముచేసి పెంచెద. ఊఱడిల్లుము. (శిశువుంగైకొని) తండ్రీ! యెంత చక్కగా నుంటివోయి! (కుంతిదిక్కై) మొగము మూఁడు ముహూర్తముల నిన్నుఁబోలి యున్నది. తక్కిన లక్షణములు మాత్రము చాలవఱకు సూర్యునింబోలియున్నవి. (అని ముద్దు పెట్టుకొనును)

కుంతి- (శిశువుంగైకొని) చెలీ! ఈ శిశువు నీ వెట్లు గోప్యముగాఁ గాపాడినను నీ రహస్యమెట్లో బయలఁబడకమానదు. కావున వేఱొక యుపాయముఁ జూడుము! (మరల దుఃఖముతో) తండ్రీ! నీవిట్టి నిర్భాగ్యురాలి కడుపున నుదయించుట చేతఁగదా నీ కే యుత్సవములును నే రక్షలును లేకపోయినవి.

తే. గీ. అంతిపురముల నుండెడి యతివలేని
చట్టిపిల్లలరక్షకై జంకుచుంద్రు
కాన నేగతి డించెడిదాన నకట!
కనులు దెఱవని పసికూనకాన! నిన్ను.

(కోపముతో)

ఉ. ఏమని యొప్పినారొకొ? మునీంద్రులు ధాము రజస్వలాంగనల్
ధామములందుఁ బెండ్లికి నెదన్ దపియించెడిరీతి కక్కటా!
కామము గెల్వశక్యమె? యఖండమనీషులకేని యట్టిచోఁ
గామిను లేడ? కామునివికారములేడ? సతుల్ యతీంద్రులే?

ఔరా! అనుభవశూన్యులగు మాన్యులవలన జగంబున కెట్టి యిక్కట్టులుప్పతిల్లుచున్నవి. (సూర్యునుద్దేశించి) దేవాత్రయీమయ!

చ. అరిగితి వీవు నాదుగతి నారయవైతివి సిగ్గుకల్మిమ
న్నరయఁగఁజాలనైతి నిటులొంట; కటా! శిశుహత్య కేగతిన్
గరములువచ్చు? నెట్లు చనఁగల్గుదు నీ పసికూన డించి? యీ
మరణము నీకు సమ్మతమె? మానినులన్ బయలెక్కఁజేతువే?

(పుత్రు నుద్దేశించి తన్మయత్వముతో)

తే. గీ. ఏడువకు తండ్రి? యేడువ కేడ్వఁబోకు
మేను నిను డించిపోను నీయాన కూన!
కులము పోనిమ్మ బందుగుల్ చలముఁబూన
నిమ్మ కానిమ్మ మఱియు నేమేనివమ్మ.

అక్కటా! యెట్టిచిక్కు తటస్థించినది?

శా. దుర్వాసుం డరుదేరనేల? యతఁడీ దుర్మంత్రము న్నాకు నం
తర్వాణీశ్వరుఁడయ్యు నేటికొసఁగెన్? దచ్ఛక్తి గుర్తింప నే
సర్వాత్మకు వరింప నేమిటి కినున్? సర్వజ్ఞుఁ డద్దేవుఁ డం
తర్వర్తిన్నత్వవిచారణం బుడిగి చింతల్ గూర్పఁగా నేటికిన్?

చెలి - (పరికించి) రాజపుత్రి! భాగీరథివంకఁ జూడుము. ఏదో యొక పెద్ద పెట్టె యొడ్డు దరినుండి నీటఁ దేలిపోవుచున్నయది. మన మిప్పు డద్దానిం బట్టికొని యీ శిశువునందుఁ బదిలముగా నుంచి మరల విడిచితిమేని యియ్యెడ కసతి దూరమ్మనఁగల పల్లెలోని జనులెవ్వరేని యా పెట్టెఁ గైకొనవచ్చును. వదఁపడి యీ పసి బాలునిం జూచి పెంచి పెద్దఁగాఁ జేయుటకూడఁ దటస్థింపఁగలదు. ఇంతకన్న సదుపాయ మియ్యెడఁ గానరాదు. నే నరిగి యా పెట్టెను బట్టికొందును. నీ వీ శిశువుం గొని నావెంట రమ్మ.

(నిష్క్రమించును.)

కుంతి- (తనలో) ఇప్పటి కీ యుపాయమే కడు ననుకూలముగా నున్నది. ఇట్లొనర్తుఁగాక. (కొంత నడిచి విచారముతో)

సీ. ఏయదృష్టవతి నిన్నెత్తి పెంచికొనంగ
నోఁచుకొన్నదొ నాయనుంగుఁ గుఱ్ఱ

ఏభాగ్యవతికిఁ జన్నిచ్చి నిన్ బోషించుఁ
బున్నెమున్నదొ నాదు చిన్నికూన
ఏ పుణ్యవతి నీదు సేపుఁగాంచుచు మోద
మందనున్నదియొ నా యాత్మజాత
ఏ కృతకృత్యురా లీ వాడు తొలిపల్కు-
లాలింపఁగలదొ నాపాలిపంట
తే. గీ. ఏ మహాభాగ నీదు విద్యామహోద
యంబు నీ పెండ్లి నీ యపత్యాభివృద్ధి
యాదిగాఁగల సంపద లరసి నీదు
మన్ననలు గాంచఁగలదొ నా కన్నతండ్రి !
తే. గీ. ఏనె దురదృష్టవతిని నీ యెల్ల వగలు
గాంచఁగా నోఁచుకోలేని కారణమున
నెచట నీవున్న నీ యభివృద్ధిఁ జూడఁ
జాలు నాతండ్రి ! నీ తండ్రి సర్వసాక్షి.
మ. నిను రక్షించు సహస్కరుండు పగట న్నీతండ్రి నాతండ్రి ! ని
న్ననుఁబోషించు నిశాకరుండు నిశలందున్ ద్వత్పితృస్నేహి ని
న్ననుఁ గాపాడుతఁ బంచభూతములు నిన్నన్ జహ్నుకన్యాంబువుల్
మనుచున్ నిన్నెగడించుఁగాత సకలామ్నాయమ్ములున్ భూమియున్.
(తెరలో)

సఖీ ! రమ్మ తడయకుము. ఈ యేటివంపులో నెవరో కాని దంపతులు స్నాన మొనరించుచున్నారు. ఈ పెట్టె నీ శిశు సహితముగా వారు గైకొనఁ గలరు. దాన నీ కొమరునకు క్షేమంబు గలుగును. మనము వారి కగుపడకుండఁగనే పోవుటకుఁ గూడ వీలుగా నున్నది.

కుంతి- (దుఃఖముతో)

తే. గీ. మరల నినుఁ గాంతునో లేదొ కొఱఁత దీఱఁ
బాలు ద్రావుము నాతండ్రి ! జాలి లేని

కఠినురాలిది యని మార్మొగంబు గాకు
మన్న! నా చిన్ని యన్న! నా యాన నీకు.

(కౌంతవఱకు నడిచి)

చ. కనియును నిన్నువంటితగు కానుపు నెన్నఁడుగాని సంతతిన్
గనని యనాథవోలెఁ గొడుకా! యుడుకాఱెడివంత నెంతయున్
గనవలసెన్ బురాభవమునన్ సుతసంపద పెట్టి పుట్టకుం
డిన ననువంటిదాని కిడునే పరమాత్మ సుతున్ భవాదృశున్?

తండ్రీ! నీవు పెద్దవాఁడ వైనపిదప నెప్పుడేని నీకు నేను గనుపట్టినచో నన్నాదరింతువుగద! పోనీ యాదరింపవద్దు తండ్రీ! నీవు చిరాయుష్మంతుఁడవై వర్ధిల్లుము. ఇట్టి పాపాత్మురాలి నేల యాదరింపవలయును?

(శోకావేశముతో)

క. సహజంబగు కవచమ్మును
సహజములగు కుండలము లెసంగెడి నీ వి
గ్రహ మెట్లు మఱచిపోఁగల
నహహా! నిన్నెట్టు లేటి కర్పింతు సుతా!

(ధైర్యముతో)

ఉ. ఆకనుపట్టు దంపతులె యాత్మజ! నిన్ గనుఁగొంద్రు గాక వా
రే కనువారిరీతి నినుఁ బ్రేముడిఁ బెంతురుగాక! నాకు నీ
శోకము పోవునట్టు లొకచో నయినన్ భవదీయ మైన ది
వ్యాకృతి గాంచుభాగ్య మది యబ్బెడుఁగాక! పురాకృతంబునన్.

(నిష్క్రమింతురు.)

గద్య.

ఇది శ్రీ...తిరుపతి వేంకటేశ్వరులచే రచియింపఁబడిన
పాండవ జననమ్మునఁ బంచమాంకము.

ఓం

శ్రీమత్పరదేవతాయైనమః

పాండవజననము

షష్ఠాంకము

(తెరలో)

తే. గీ. ఓరి కఠినాత్మ ! యోరోరి క్రూర ! యోరి
చంద్రవంశాబ్ధిబడబాగ్ని ! సాధుదూర !
దంపతుల గ్రామ్యకర్మసందర్భగతుల
నడఁచితి విదేమిరోరి ! నీచాతినీచ !

(పాండురాజు చాపధరుఁడై ప్రవేశించును.)

పాండు-(తత్తఱపాటుతో దెసలు పరికించి) ఇది యేమి వింత ?

క. మృగమిధునం బని కొట్టితి
నగపడ దది యీమునీంద్రుఁ డతిరోషోగ్రుం
డగపట్టనేమి ? యకటా !
తగిలెఁగదా ! బ్రహ్మహత్య దైవముకలిమిన్.

(విచారముతో) ఆహా ! యెంతదుర్మార్గుఁడనైతిని ! ఈ తపస్వి ప్రళయకాలరుద్రుండో యన నాపైకి దుముకుచు వచ్చుచున్నాఁడు. కోపావేశంబుచే బాణపాతవ్యథ నించుకయు లెక్కింపఁడు సరిగదా తొరఁగెడి రుధిరమునేని గణించుటలేదు. ఇందేమి గతి ? (నివ్వెఱతో నిల్చును.)

కిందముఁడు-(యథోక్తముగాఁ బ్రవేశించి, "ఓరికఠినాత్మ" యనునది మరలఁ జదువును.)

పాండు-(వినయముతో) స్వామీ ! క్షమించి నా విన్నపమాలింపవలయు.

ఉ. మీరెకదా విధించితిరి మేదినికిన్ హితమంచు నెంచి యా
చారముగా నృపాలురకు సాజము వేఁట యటంచు దీనియా
ధారమునన్ జరింతు మిది ధర్మముగాఁదలపోసి మేము. నేఁ
డారయకున్కి యిట్టిపని యయ్యె మృగంబులె యంచు నేసితిన్.

అంతియకాని మీరని యెఱిఁగి చేసిన పనికాదు. మన్నింప వలయు. మీరు మృగాకృతితో నుంట నన్నీ మహాపాపమునకుఁ బ్రేరేపినది. నేనేమి సేయుదును. తమ కీ బాధ యుపశమింపఁ దగు నుపచారముం గావించెదను నన్నాశీర్వదింపుఁడు.

కింద - (కోపముతో) ఓరీ! దుర్మార్గా! ఇంకను మమ్మే యధిక్షేపించు చుంటివిరా! రాజులకు వేఁట యెందులకుఁ బెద్దలు విధించిరో యెఱుఁగుదువురా?

ఉ. క్రూరమృగంబు లేవయినఁ గుంభినికిన్ బ్రజకున్ దురంతమౌ
తీరు నుపక్రమింప నది తీర్చుటకై మృగయాపరత్వ మా
చార మటంచుఁ దెల్పి రిటు సాధుమృగంబులఁ బట్టిచంపు టా
చారమె? వీరధర్మమె? యశస్కరమే? పరమోపకారమే!

మే మే మైనఁ గ్రూరమృగముల యాకారమును ధరించి యుంటిమిరా?

క. కనుపట్టినంతనే యో
జనములకొలఁది బరుగిడెడు జంతువులఁ గృపా
ఘనుల నినుఁదక్క రాజులు
చెనఁకుదురే? లేళ్ళనెందుఁ జెనఁటివితమునన్.

అదిగాక స్వతంత్రేచ్ఛుల మగుమాకు నీయాజ్ఞయేమి! మా యిచ్ఛవచ్చిన చొప్పున వర్తింతుము.

చ. ఇది మృగకృత్యమంచు మదినెంచియొ లేక మదీయభార్య కి
య్యది హితమైనదన్నహృదయంబుననో మఱియొండు హేతువో
యొదవుటచేఁ గురంగగతి నుండి రమించుచు నుంటి మిట్టిచో
నదయుఁడవై వధింపఁదగవా! పగవారము రోరి దుర్మతీ?

ఓరీ పరమమూర్ఖుఁడా!

తే. గీ. మృగము లేవేనియును వధియించుపనికి
నృపతు లర్హులెయని వచియింతువేమొ
అఖిల జంతుసాధారణ మైన సుఖము
వేళఁ గొట్టఁగ నేల? వివేక మెడలి.

చ. పరుగిడలేనిదానిని వ్యవాయపరంబగుదాని నీనఁగా
మఱఁగినదాని రోగమున గ్రమ్మపడుదానినిఁ గొట్టనోడువా
రెఱుకులుగూడ నీవు మనుజేశుఁడవై యెటు లాచరించి తీ
మొఱకుఁదనం బిసీ! కులము ముందుకుఁ దెచ్చునె యిట్టి దుష్కృతుల్.

కానిమ్ము నీ కి శ్శాపమ్మునఁజేసి ప్రియాసాంగత్యమ్ము మృతి ప్రదంబగుఁగాక. ఇఁక నిచ్చెం జనుము. నాకుఁ బ్రాణములు కంఠగతములగుచున్నవి. నన్ను నింతకు మున్న గతప్రాణయై యున్న నా ప్రియురాలి కడకుం జేర్పుము; జాగు సేయకుము. (చతికిలఁబడును.)

పాండు-(తనలో) సంతాన మువయింపక మున్నే యిట్టి శాపము దటస్థించెఁగదా! (ధైర్యముతో) కానిమ్ము. ఇప్పుడీ విచారమునకుఁ దఱిగాదు. (ప్రకాశము) మునీంద్రా! నన్ను వృథాగా నెందులకు శపించెదవు? శాంతిం గైకొని యిప్పుడేని యిందులకు నిష్కృతి ననుగ్రహింపుము. రాజులకు వేఁట యనునది నిన్న నేఁట వచ్చినది గాదుగదా! అగస్త్యునంతటి మహాముని విధించినట్లు మీవంటి పెద్దలు సెప్పుదురు. అయ్యనఘుండు మృగమాంసంబు పితృప్రీతికరంబని వాక్రుచ్చెఁ గావున నిది ధర్మేతరంబని తలఁచి నన్నధోగతిపాలు సేయకుము.

ఉ. సంతతి లేదు నాకుఁ బెలుచన్ శపియించితి వేమిసేతు? నా
యింతులు నిన్ను దూఱుదు రి దేగతినైనను ద్రిప్పుమయ్య! నీ
యంతటివాని కింతటి మహాగ్రహ మొప్పునటయ్య? యౌవనం
బంతయు నేమిసేయవలెనయ్య మహాత్మ యిటుల్ శపించినన్?

కింద- (హీనస్వరముతో) రాజా! నీవు పశ్చాత్తప్తుండ వగుటచే ననుగ్రహింపఁబడితివి. నీకు సంతానముమాత్ర ముదయించు నిఁకఁ జింతింపకుము. నన్ను నా ప్రియురాలిం జేర్పుము.

పాండు-(తనలో) ఇయ్యనఘుఁడేమో యించుక కరుణించినాఁడు. కానిమ్ము. వివాహము సంతాన ప్రధానమైనదియే కదా? ఇఁక నితని నయ్యేడకుఁ జేర్పించెదఁగాక. (ప్రకాశము) ఎవరురా అక్కడ?

[మృగయుఁడు ప్రవేశించి]

మృగ- ఏమి సెలవు?

పాండు-త్వరలో ని మ్మహానీయు న య్యేడకుం గొనిపొమ్ము.

మృగ- చిత్తము. (దగ్గఱకు వెళ్ళును)

కింద - (కోపముతో) ఓరీ పరమదుర్మార్గ! నన్నీ నీచునిచే నీడ్పించెదవురా? (ధ్యానించి) కానిమ్ము. నీవేమి చేసెదవు? భావిగతి నీకిట్టి రాజసము నుత్పాదించుచున్నది. లేనిచో—

క. అనుచితమగు కృత్యము మొద
లొనరించియు బుద్ధిలేక యొకటికిఁ దోడాం
డొనరింతువె? రాజకులం
బునకున్ రాజ్యమ్ము మిగుల ముప్పొనరించెన్.

ఉ. భారతమాత యీపుడమి; పావను లిందు జనించువా రనా
చారులు నేఁటికిన్ బ్రబల సాఁగిరి రాజులు మిమ్ము బోఁటు లీ
కారణమై క్రమక్రమముగా మిము పీడఁగ నున్నదీ ధరా
భారము రాజసం బపుడె పాయు శిరోభరమంతఁ దగ్గెడున్.

శా. సోమార్కేతర వంశజుల్ తదితరుల్ శుద్ధైహికానందు లీ
భూమిం బాలనసేయు వారలపదంబుల్ మ్రొక్కుచున్ గౌరవ
శ్రీమూలన్ బడి కుందఁ బూర్వులకు దుష్కీర్తిం బొసంగించుచున్
సామాన్యుల్ బలె మీ కులీనులు చరించం గాల మేతెంచెడున్.

పాండు-(తనలో) అక్కటా! "గోరుచుట్టుపై రోఁకటిపో" టన్నట్లు లీ యపచారము గూడ సంభవించినదే! (ప్రకాశము) మహాత్మా!

ప్రభుత్వదోషసంజనితంబగు నీ యపచారము సహింపుఁడు. నేనే తమ్ము నయ్యెడకుం గొంపోయెదను. (ముటుకొనఁ బోవును)

కింద - (కోపముతో) నన్ను ముట్టుకొనకుము. యోజించి చూడ నీకన్న వీని తక్కువ యేమియును గనుపట్టదు.

ఉ. నీవును వీనిఁబోలె వని నిత్యమునుం జరియించుచున్ వృథా
గా వధియించుచుంటివి మృగంబుల నాఁకటికై, కృపారసం
బావలి కేగు నిన్నుఁ గనినంతనె జన్మముతోడనేమి? దు
ర్భావులు సర్వధా దురితభాక్కులు వాక్కులు పెక్కులేటికిన్.

(కిరాతుని దిక్కై) ఓరీ! నన్ను శీఘ్రముగా నిర్దిష్టప్రదేశమ్మునకుం గొనిపొమ్ము.

మృగ- చిత్తము. (తత్సహితముగా నిష్క్రమించును.)

పాండు-(పశ్చాత్తాపముతో)

తే. గీ. జంతుహింసయె పాపప్రశంసతెరువు
అందులో బ్రహ్మహత్య! స్త్రీహత్య! యిదియు
నిట్టులుండఁగఁ గ్రీడించుపట్టు దీని
కెంతయో దుష్కృతము నిర్ణయింపఁ దరమె?

అక్కటా! యెంత దుర్మార్గుఁడనైతిని.

ఉ. వేఁటకు రాఁగ నేల? యవివేకము నింత వహింపనేల? యి
చ్చోటను నింతకాలము పశుల్ పశుతుల్యులు తోడునీడలై
పాటిల నుండనేల? యిటు పాపపుఁ గృత్య మొనర్ప నేల? యా
రాట మిదేల? యెంతటి పరాభవమున్ గయికొంటి దీనిచే?

(శరీరమువంకఁ జూచుకొని)

మ. కనుఱెప్పల్ గడువంగి చూపడఁగి వక్త్రంబెంతయున్ హేయమై
తనువెల్లన్ వశులై శిరోజముల చందంబెల్ల నిందార్హమై
కనఁగా రోఁత జనించు వృద్ధులును వాక్కంపమ్ముతోఁ గామినీ
జనులం గూడఁగ నన్నుబోఁటికకటా! శక్యంబె వైరాగ్యముల్?

(స్మృతి నభినయించి) ప్రియా సాంగత్యమ్ము మృతిప్రదం
బగునని వచియించియు సంతానముమాత్రము కలుగునని యమ్ముని
యానతిచ్చెఁ గదా! ఇది యెట్లు సంఘటిల్లును? ఇయ్యది కేవల
మసంభవము. ఇఁక నే ననపత్యుఁడ నగుటయే ధ్రువము.
(యోజించి) ముని లమోఘవచస్కులుగదా? అట్టిచో నమ్ముని
చెప్పినచొప్పు తప్పుటెట్లు? (విరక్తితో) ఇట్టి దుర్మార్గకృత్య
మొనరించియును మరల నీ సంతానచింత యేల? నా కుదయించు
కొమరులు నా కన్నను దుష్టులు కావచ్చును. నా కిఁక సంసార
మును వలదు సంతానమును వలదు.

చ. పరమవిరక్తిమై నిచటి పాపముల్ క్షుద దీర్ప నిష్ఠమై
మరణముదన్క నియ్యెడనె మ్రాన్పడి యుండెదఁగాక—
(విచారముతో) అక్కటా! తరుణులు కుంతి మాద్రియు నెదన్
ననుదూఱరె?—(విరక్తితో) దూఱనిమ్ము: సం
సరణముకన్నఁ గ్లీబునకు సన్న్యసనంబె వరమ్ముగాఁదగున్.

ఔరా! నేను గ్లీబుండ నసఁ గ్లీబుండను గాకపోతిని. (కోప
ముతో) ఓ తపోధనా! నన్నుఁ గ్లీబునిఁగా శపింప కిట్లేల
శపించితివి? (తల పంకించి) అవును. ఎట్లొనర్చుట కేని నీవెవరు?
నే నెవరు? సర్వమును గర్మవశము.

తే. గీ. రుద్రుఁడు కపాలి చంద్రుఁడు రోగియాట
సూర్యుఁడు పరిభ్రమించు టించుకయు నన్య
కారణమ్మునఁ గాదది కర్మఫలము
సకలజగమును గర్మవశమ్ము సుమ్ము.

నే నియ్యెడనేయుండి తప మొనర్చుకొందునుగాక. (యోజించి)
నే నిచ్చటన యుంటినేని యిట కనతిదూరమ్మునన వసించు నా
ప్రియురాండ్రు నన్నెట్లేని గుఱుతింప వచ్చును. పదఁపడి వారల
వలన నా తపమ్ము విఘ్నమ్ము గావచ్చును. ఎన్నివిధమ్ములఁ
జూచినను నా యొనర్చిన లోపముల కంతము లేక యున్నది.
వేఁటకు వచ్చిన వాఁడను బ్రియురాండ్రం గూడ నెందుకు వెంటఁ

బెట్టుకొని రావలయును? కానిమ్ము గతజలసేతుబంధనముతో నేమి ప్రయోజనము? పరికృతము చూచుకోవలయును. (దృష్టి నిగిడ్చి) ఆ పర్వతప్రాంతమున నున్న వనంబులోని కరిగి య య్యెడ గూఢమ్ముగఁ దపమాచరించుకొందుఁగాక (పరిక్రమించి) ఈ పర్వతము గడు రమణీయముగ నున్నది. (లెక్కించి) దీని శిఖరములకుఁ బరిమితియే కానరాకున్నయది. శతశృంగ మను పర్వతం బిదియే కాఁబోలును.

ఉ. ఈదెసఁ బాఱుచున్న దొకయే అతినిర్మల మిందు నీరు మేల్
పాదపముల్ ఫలమ్ముల నపారముగా భరియించి యొద్దులం
దేదెసఁ బాదుకొన్న వది యే యొక పెద్ద తటాక మందు న
బ్జాదు లనేకముల్ సుమము లాత్మకు మెచ్చుదయింపఁజేసెడిన్.

ఇది సర్వథా వాసయోగ్యముగాఁ గన్పట్టుచున్నది. కావున నే నియ్యెడనె తపం బొనరించి కొనియెద. (తపోనిష్ఠను నటించుచుఁ గూర్చుండును.)

[అంతఁ గుంతియు మాద్రియుఁ బ్రవేశింతురు.]

కుంతి- (విచారముతో) చెలీ! ఆర్యపుత్రుండు మనల నెడఁబాసి యింత తడ వెన్నఁడును మసలుటలేదు. నేఁటి కొకటి గాదు. రెండుగాదు చాల దినములు గతించెఁగదా! ఇప్పటికేని రాని హేతువేమో?

మాద్రి-(విచారముతో) అక్కా! యేమి చెప్పుదును? ఎవరో యొక ఋషి శపించెననియు దానిచే విరక్తుండై శతశృంగమ్ము దాపున కరిగి యయ్యెడఁ దప మొనర్చుకొనుచుండెననియు నొక బోయత వలన నింతకు మున్నె వినియుంటిని.

కుంతి- (తత్తఱపాటుతో) ఎందుకు శపించెనో? ఏమని శపించెనో? కనుఁగొంటివా?

మాద్రి-నే నా మాట వినినతోడనే నిర్విణ్ణురాలనై యేమియు మాట లాడలేక మిన్నకుంటిని. వలసినచో నిపుడు కనుఁగొనవచ్చును. దాని యునికిపట్టయ్యదియే.

కుంతి- అక్కడి కరిగి కనుఁగొని దయితు నోదార్చి తేర్చి తత్సహిత
ముగాఁ బురి కరుగుదము ; రమ్ము. (నిష్క్రమింతురు.)

పాండు-(కనులు తెరచి) ఔరా ! తపోమహిమ !

ఉ. ఆస నశించెఁ, గామ మడుగంటెను, లోభము రూపుమాసె, ని
ష్కాసితమయ్యె మోహము, వికావికలయ్యె విచార, మెంతొ సం
తోసము నెంతయో దయయునున్ మదిఁబాదుకొనెన్ దపః క్రియా
భ్యాసము నిందుకే మునులు పాయరు రాజ్యము దీనిపాటియే ?

(స్మృతి నభినయించి) ఏమీ యీ పామరత్వము ? మరల
నను వెనుకకు లాగుచున్నదే ! (తలపంకించి) అవును

ఉ. పున్నమచందమామ నెఱిఁ బోలెడి నెమ్మొగముల్ సుతారపున్
వెన్నెల నేలు నవ్వులును వింతవగల్ తళుకారుపల్కులున్
వన్నెలుఁ జిన్నెలుం జెలఁగువాఁడిమిచూపులు వాల్చుకన్నులున్
జిన్నఁగఁబుచ్చి యేఁ దపము చేసియు నన్నెముఁజేసి యొక్కటే.

(పెదవివిఱిచి) కాక చేసెడిదేమి ?

ఉ. అంగన లన్నఁబెద్దపులు లైరిగదా మునిశాపభీతి, న
ర్ధాంగులపొందులేనియపు డన్నియుఁ ద్యాజ్యము లౌనటన్న రా
జ్యాంగము లేల ? తక్కిన విహారము లేల ? యొకంట నెట్టులో
కుంగి యడంగియుండుటయె కూడు మఱేదియుఁగూడ దెమ్మెయిన్.

(నిట్టూర్పుపుచ్చి)

మ. మతి నూహింప సతీసుతాదిగతసంబంధమ్ము సర్వమ్ము క
ల్పిత మవ్వారలరక్షణార్థమ కదా ? లెక్కింపఁగా రాని దు
ష్కృతులన్ దేహియొనర్చు టక్కటకటా ! యీ బంధమే యీజగ
త్స్థితికిన్ గావలెనే ? మఱొక్కగతి నీచేఁగాదె ? లోకేశ్వరా !

(ప్రేమావేశముతో) పరమపతివ్రతామణులగు నోప్రియసులారా ?

ఉ. ఏమియొనర్తు ? మీయెడల నేనువిరక్తుఁడఁగాను, వేఱుభా
మామణులన్ వరించి మిము మానినవాఁడను గాను మీరు న

న్నే మనుకొందురో యకట ! యెందులకుం గొఱగానివాఁడనై
యీమెయి నుంటి నొక్కముని యింతటిదుర్దశ దెచ్చె నాయెకన్.
కాదు కాదు తప్పుఁదలంచితిని.

మ. కరుణాసస్యము పాలి యూషర మమౌఘధ్వాంతపక్షాంత మీ
శ్వరసంసారవనీకుఠారము శుభాపస్మార మాయుష్య భా
స్కరరాహుగ్రహ మాధికారకము దుస్సంగంబు కూ్రిరక్రియాం
కుర మాఖేటక మిట్టిదుర్గతిని నాకుం గూర్చెఁ జల్పాదియై.

(దిక్కులు పరికించి) ఏమీ ! ఇయ్యెడఁ బ్రియురాండ్రు లేనే లేరా ? ఔరా మోహము నాకెట్టిభ్రాంతి పుట్టించుచున్నది. కానిమ్ము. ఇఁక నేనిఁ జిత్తమును గట్టిగా నిరోధము చేసికొని యీ తపస్స మాధియందుఁ బ్రివర్తింతుఁ గాక.

సీ. అవశుండనైతి మున్యపచారమును జేసి
కామమా ! నన్నింకఁ గలఁచఁబోకు
విజ్ఞానినైతి నే నజ్ఞానకృతిఁ జేసి
మోహమా ! నన్నింకముట్టఁబోకు
నీకారణముననే నాకీదశఘటించె
లోభమా ! నాలోవెలుంగఁ బోకు
నీదునునిక్కి మునీంద్రుఁ డాదరింపకపోయె
మదమ ! నన్నీమీఁదఁ గదియఁబోకు

తే. గీ. మెట్టులో కాలయాపన మిచటఁ జేసి
పరముఁగన నెంతు నాతోడఁ బంత మేల ?
రమ్మువైరాగ్యమా ! శాంతి ! రాఁగదమ్మ
దాంతిరో ! వేగ రావమ్మ తపమ ! రమ్మ.

(కనులు మూసికొని జపించును.)

[కుంతీ మాద్రులు ప్రవేశింతురు]

కుంతి- చెలియలా ? ఆ చెంచెత చెప్పినప్రదేశ మిదియే. మన మిచ్చటనే వెదకవలయును.

మాద్రి-అవును. ఇది తపస్విజనోచితమై యున్నది. ఇక్కడనే తప్పక యార్యపుత్రుం డుండవచ్చును. (పరిక్రమింతురు.)

కుంతి- (దృష్టినిగుడ్చి) అడుగో. ఆర్యపుత్రుఁడు తపస్విజనోచితమ్మగు వేషమున నొప్పుచున్నాఁడు. దగ్గఱకుఁ బోవుదము రమ్మ. (అట్లొనర్తురు)

మాద్రి-(విచారముతో) అక్కా! ఎంతలో నెంతటి మార్పు కలిగినది. అఖండ తపస్సమాధిలోనుండి నాథుండు మనవంకకై నను జూచినట్లు తోఁచదు.

కుంతి- అడుగో, కనులు విచ్చుచున్నాఁడు. చూచితివా?

పాండు-(తనలో)

చ. "వనితలపొత్తు చంచలము స్వప్నసమానము నాఁడు నాఁటికిన్
జను విరసమ్ముగా" ననుచు సారెకు నూఱువిధమ్ములన్ మనం
బునకు విరక్తిగల్గుటకు బోధ యొనర్చిన నప్పు డొప్పిన
ట్లనుమతిఁ జూపియున్ మఱవదంతర మేమియొనర్తు నింతులన్.

(దెసలు పరికించి ఆశ్చర్యముతో) ఏమీ! నాయనుంగు నెచ్చెలులు, నాపాలి భాగ్యదేవతలు, నన్నెట్టులో గుఱుతించి యియ్యెడకే వచ్చి యున్నారె! (విరక్తితో) ఛీ! మూఢచిత్తమా! యెందుకీ సంతోషము?

క. చండాలుభంగి దూర
స్థుండై వీఁడుండవలయుఁ దొయ్యలులకు నీ
గొండాట మింకనేటికి
దండుగ; వైరాగ్యమందుఁ దగులుము సుఖివై.

(తలవంచికొని) అక్కటా! వీరి నేమొగమ్మునఁ జూడఁగలను? వీరితో నాయపరాధము నేమని చెప్పుదును?

చ. తనియరు కామినుల్ పురుషదర్శనమాత్రముచేత నెందుఁగా
మినులను పేరె చెప్ప నినుమిక్కిలి కామ మటంచు స్త్రీలయం

దెనిమిదిరెట్లు కామగుణ మేర్పడుచున్ స్మృతు లక్కటా మనం
బున నను సేవగింపరాకొ ? మోము నెడఁ బ్రియమాడి చూచినఁ.
(తలవంచికొని విచారించును.)

కుంతి- (ఎదుటికరిగి) నాథా! నమస్కారము. మమ్మిరువుర నయ్యర ణ్యమున డించి తామొంటిగ నేగుదెంచి యిట్లుండుట న్యాయమా ? భార్య భర్తకు సగము శరీరమని చెప్పు శ్రుతిస్మృతులు తామెఱుఁగనివా ? ఇంతకు మే మొనరించిన యపరాధ మేమి ? ఏదేని గారణాంతరమున నిట్లుండవలసివచ్చినను ధర్మార్థకామముల యందు సహధర్మచారిణియగు కుటుంబిని ననాదరింపవలసిన యవసర ముండదుగదా ? మీరే యనాదరించిన మాకు గతి యెవ్వరు ? (అని కన్నీరుపెట్టుకొనును.)

పాండు-(తనలో) ఔరా! సంగ మెంత చెడ్డది !

ఉ. పుట్టినతోడనే శుకునిపోలిక భీష్మునిభాతి విష్ను రా
ట్టట్టులు నాంజనేయుగతి నంగనలం గయికోక మోక్షపుం
బట్టముకోసమై తిరుగువారికి స్వేచ్ఛయెసంగుఁగాని నా
యట్టిరు మోక్ష మందుటకు నైన మఱెందుల కైన రిక్తులే.

క. ఒకభార్యగలుగు మానవు
నకె స్వాతంత్ర్యమ్మెసున్న నాకిర్వురివీ
రకటా! తప మేగతి నా
కిఁక సిద్ధింపంగనిత్తు రీకంజాక్షుల్ ?

ఇందేమి గతి ? ఇట్లగుఁగాక (ప్రకాశము) రాజపుత్రీ! నాకుఁ దటస్థించిన దురవస్థ మీరును నారణ్యకులవలన వినియేయుందురు. కావున మీరు నన్ను నిరోధింపక నా వెనువెంట వేఁటకై వచ్చిన యనుచరులతో హస్తిపురికిం జని.

సీ. సత్యవతీదేవి సాన్నిధ్యమున కేగి
భీష్మునిఁజూచి యవ్విదురుఁ గాంచి
మాతల్లి దర్శించి మాయన్న నీక్షించి
మావధూనికకు నమస్కరించి

మా పురోహితుల సమ్మానించి మఱియును
పౌరవృద్ధులఁ బేర్మి గారవించి
అస్మదాశ్రితులగు నాగమవేత్తల
సత్కవిప్రవరుల సత్కరించి

తే. గీ. "అర్థమును గామమును సుఖ మఖిల మితర
మును బరిత్యాగ మొనరించి వనమునందుఁ
బాండుఁడున్నాఁడు వైరాగ్యపరత" నంచు
వినయమునఁ దెల్పు దోయలివేణులార !

ఇఁక నాకై విచారింపకుఁడు.

క. కృపణునివిత్తము, మూకుని
లపనము, విధవాంగనావిలాసము, పాథో
ధిపయఃపూరము, నాప్రా
యపుసొబగును, నొక్కరూప; యరుగుఁడు మీరల్.

కుంతి- నాథా ? మీకుఁ గలిగిన శాపంబు తెలం గెఱుఁగుదుము. దైవ వశమ్మున వచ్చు కష్టసుఖములకు మనము విచారించిన నేమగును ? ఇంతకును విచారించి చేసెడిదేమి ? కావునఁ దాము ధైర్యమవలంబించి తమ యిచ్చానుసారముగనే యివ్వనమ్మున మాతోఁ గూడ నివసింపుఁడు. మేము మీ తపోనిష్ఠ కించుకయు భంగముఁ గలిగించెడి తెఱఁగునకుఁబోక జాగరూకతగలిగి వర్తించుచుందుము. మమ్మువీడుట తమకు న్యాయముగాదు. మేము మిమ్ము వదలి రాజధానికరిగి మాత్రిము చేయవలసినదేమి ? వానప్రస్థాశ్రమమున భార్యాసహితముగఁ బ్రవర్తింపుటకుఁ గూడఁ గొందఱు ఋషుల మత మున్నదని వినియుంటిని. అక్కతమునేకదా వసిష్ఠాదు లందఱును గృహిణీసమేతులై వనమ్మున వసియించెదరు. తాము వృథాగా మ మ్మెందులకుఁ బరిత్యజించి విచారనీరనిధి ముంచెదరు ? మమ్ముఁగూడ నియ్యెడ నుండునట్లానతిండు. భార్య

యనునది భర్తతో సుఖము మాత్ర మనుభవించుటకే యేర్పాటుగాలేదు. దుఃఖభాగిని గూడఁ గావలయుననియే పెద్దలు సెప్పుదుదు.

పాండు-(తనలో) ఇప్పట్టి నీపె వాక్యము శాస్త్రసమ్మతముగను వ్యవహారోపయు క్తమ్ముగను గనుపట్టుచున్నది. కాని యిందు ముప్పెన్నఁటి కేని యున్నదిగాని లేకపోలేదు. కావున నిట్లుకూడఁ జెప్పిచూచెద. పదఁపడి వారల యిష్టమువచ్చినట్లొనర్తురుగాక. (ప్రకాశము) తలోదరీ!

చ. సహజవిర క్తిగల్గు మునిచంద్రులు భార్యలతోడఁ గూడియుఁ
గహనమునందు నిష్ఠమెయిఁ గాలముపుత్తురుగాక యేమి దు
ర్వహమగు ప్రాయమందిటు విరాగ మరాగకృతంబుఁబూని యే
రహిఁదుదముట్ట నేరుతు గరంబును మీ పరిచర్యలొందుచున్.

తే. గీ. వ్య క్తిగలదాన వీవు లోపంబు రాక
యుండఁ గాపాడఁ గలవని యొప్పుకొన్న
ముగుద యెంతయు నీ నవమోహనాంగి
మాద్రిపట్టున నాకు నమ్మకము లేదు.

కుంతి- నాథా! మీకీ సందియము లేశమును వలదు. ఈమె వయస్సున నాకన్నఁ జిన్నదయ్యు గుణాతిశయమున మిన్న యని మీకు నేను వేఱే చెప్పనక్కఱలేదు. మీ వ్రతమును మే ముభయుల మును సర్వవిధములఁ గాపాడుచుందుము. మా యునికికి సమ్మతించి మమ్ముఁ బ్రతికింపుఁడు.

పాండు-(ప్రేమతో) ప్రేయసీ! దుర్వారమగు నీ ప్రతిబంధకమ్మునఁ గాని నాకు మాత్రము మిమ్ముఁ బరిత్యజింపవలయునని యున్నదా? కానిండు. నే నేమఱినను మీ రేమఱక జాగరూకతఁ గలిగి యశమ్ము సంపాదింపుదురు గాక.

మాద్రి-(తనలో) ఈమెకతన నాథుని సందర్శనభాగ్యము లోపింపక నాకుఁ దటస్థించినది. నేను ధన్యురాలను.

[అపటీక్షేపమున నొక భటుఁడు ప్రవేశించును.]

భటు - జయము జయము. దేవా! సేనాపతి తమయాజ్ఞకై యెదురు చూచుచున్నాఁడు. ఏమి సెలవు?

పాండు-నీ వరిగి, "పాండురాజు సభార్యుఁడై కొంతకాల మీ యడవి యందే మునివృత్తి నుండఁదలఁచినాఁ" డని మాయన్న మొదలగు నార్యులతో నివేదించునట్లు సేనాపతికి నా యాజ్ఞఁ దెల్పుము పొమ్మి.

భటు - చిత్తము. (నిష్క్రమించును.)

కుంతి- నాధా! ఈ సమీపారణ్యమం దెచ్చటనేని మున్యాశ్రమము లుండకపోవు. కావున మనమయ్యెడ కరిగి వారలవలనఁ బుణ్యగాధలు వినుచు నారణ్యకాచారము లభ్యసించుచుఁ గాలము పుత్తము.

పాండు-నీవు వచియించెడి దెఱఁగు గడు రమణీయము. అల్లే యొనర్తము. మునుల మహిమము లగాధములు. వారలేదేని తెఱఁగున నా కపత్యోదయంబుఁ గూడఁ బ్రసాదింపవచ్చును. అమ్మని నన్ను శపించునప్పుడు గూడ సంతాన ముదయించుననియే వచించియున్నాఁడు. పదుండు పోవుదము.

(నిష్క్రమింతురు.)

గద్య.

ఇది శ్రీ...తిరుపతి వేంకటేశ్వరులచే రచియింపఁబడిన పాండవ జననమ్మనఁ షష్ఠాంకము.

ఓం

శ్రీమత్పరదేవతాయైనమః

పాండవజననము

సప్తమాంకము

[అంత నొక సిద్ధాంతి ప్రవేశించును.]

సిద్ధాం- (తనలో) "గాంధారీమహాదేవికి మొట్టమొదట వట్టి మాంస పిండమే యుదయించుననియుఁ దుద కయ్యది నూఱుగురు కొమరులుగాను నొక కుమారికగాను బరిణమించు" ననియు నేను మున్ను చెప్పినప్రశ్న నిజమగుటచే నాకు ధృతరాష్ట్రమహారాజుగా రగ్రహారాదిక మిచ్చి మిక్కిలి గౌరవించియున్నారు. వారి యనుగ్రహముచే సుఖముగా రాజువలె గార్హస్థ్యము నడపికొనుచుఁ బంచాగమును వారిపేరుగనే రచింప మొదలిడితిని. కాని మరల నేఁడేదో యొక యత్యావశ్యకమైన ప్రశ్న చెప్పవలసి యున్నదని కబురంపి యున్నారు. ఈ ప్రశ్నగూడఁ దగినంత తార్కాణముగా బుజువిచ్చినచో నా కింకను విశేషముగా బహుమానము తటస్థింపఁ గలదు. ప్రశ్నశాస్త్రము మంచిదే కాని దీనికొకదోషము కడుఁ బెద్దది తటస్థించినది. ఆ పార్వతి కీ జ్యోతిష్కు లేమి మహాప కారము చేసిరో కాని యీ శాస్త్రము దృశ్యాదృశ్య మగునట్లు శపించినది. ఆ హేతువుచే నొకప్పుడిది తప్పిపోవుటయుం దట స్థించును. దానితో వెనుకనున్న గౌరవముఁగూడ "కొత్తనీరువచ్చి పాతనీరును బోఁగొట్టిన" దన్నట్లు తుడిచిపెట్టుకొనిపోవును. అందుచేతనే వైద్యులకును జ్యోతిష్కులకును వేశ్యలకును బర మనోరంజనమే వృత్తికావునఁ బ్రతిదినగండమని చెప్పుదురు.

(వ్రేళ్ళులెక్కించి) ఇప్పటిగ్రహస్థితినిబట్టి చూడ నా జాతకము లాభకారిగనే యున్నది. కాననే "నాడిన దాటయుఁ బాడినది పాటయు" నగుటకు సందియములేదు. (పరిక్రమించి) అదుగో ధృతరాష్ట్రమహారాజు. పరమపూజ్యులగు భీష్మవిదురులతో నేదో ముచ్చటించుచున్నాఁడు. కొంచె మావిషయము పెదవియదల్పం బట్టి గుఱుతించుచు మెల్లఁగాఁ బోయెదను. ప్రశ్న విషయమున కిది యప్పుడప్పుడు కొంత సహాయమగుటయుం గలదు. (అట్లొనర్చును.)

[అంత ధృతరాష్ట్ర విదుర భీష్ములు ప్రవేశింతురు.]

విదు - అన్నా! ఈ స్వప్నము కడు శుభప్రదమే; ఏమో యతని కేదేవు ననుగ్రహముననేని యైదుగురు కొమరులును గలుగఁగూడదా? వెనుక యువనాశ్వుని గర్భమున మాంధాత యుదయింపలేదా? కాక యీ స్వప్నమునకీ విచారమేల? ఇది శుభప్రదమే కదా?

ధృత - (విచారముతో) తుదముట్ట వినుము. అనంతరమున నా శిశువుల బాల్యముననే యతఁడు— (అర్ధోక్తితో విరమించి కన్నీరునించును.)

భీష్మ - (ధైర్యముతో) సరే తెలిసినది. స్వప్నములో నెవరు మృతి చెందినట్లు కనుపట్టునో అది వారి కెన్నఁడును దటస్థింపదని వాడుక యొకటి కలదు. కావున నీవిఁక బొత్తిగా విచారింప నవసరము లేదు.

ధృత - (కన్నీరు దుడుచుకొని అవును. పెద్దలిట్టులే చెప్పుదురు. ఐనను మనసు నిల్వలేక ప్రశ్నపూర్వకముగా నీ విషయమును దెలియ నూహించి మన సిద్ధాంతిగారికిఁ గబురుచేసితిని.

సిద్ధాం - (సమీపించి)

మ. గురుఁడున్ సూర్యుఁడు జంద్రుఁడుంగుజుడు శుక్రుండున్ బుధుండున్ శనై
శ్చరుఁడున్ రాహువుఁ గేతువున్ మిగుల విశ్వాసమ్ముతో మంగళ
స్ఫురణంబుల్ బొనరింత్రుగాక నిరతంబున్ మీరు నవ్వారలన్
గర మారాధన సేయుచుండుటకునై కాంక్షించి సస్నేహులై.

ధృత - స్వామీ ! ఆసనము నధిష్ఠించి స్థిరచిత్తులరై యొక ప్రశ్నంబుం బురస్కరించుకొని యాలోచింపుడు.

సిద్ధాం- చిత్తము. (వ్రేళ్ళులెక్కించి యాకసమువంకఁజూచి) రాజా! ఈ ప్రశ్నము శుభాశుభమిశ్రఫలదంబుగా దోఁచుచున్నది. సావధానముగాఁ జిత్తగింపుదురుగాక.

ఉ. పాండునృపాలకుండటఁ దపం బొనరించుచు నుండి సంతు లే
కుండుటకై విచారమును నొంది పృథన్ గని యాజ్ఞ యీఁగ న
య్యండజయాన మంత్రబల మంది యమానిలజిష్ణులన్ మహో
ద్దండులఁగూడి తాఁగనె సుతత్రితయంబును ధర్మ్యపద్ధతిన్.

అంబరవాణి వారలకు ధర్మభీమార్జునులను నామధేయంబులొసంగె. పదఁపడి యయ్యనఘుం డింకను బుత్రులు గావలయునను తలంపున గుంతితో నిఁక నొక్కనిం గనుమన నాయమ ధర్మజ్ఞ గావున "నాథా ! ఆపత్తునందుఁ గులముద్ధరించుట కేర్పడిన యీ ధర్మము మూఁగురవఱకేగాని యటుపై శాస్త్రము లొప్పవు. ఈ ధర్మము ననుసరించి నాల్గవ కొమరునిఁ గన్నది స్వైరిణియు నైదవపుత్రునిం గన్నది బంధకియు నగును" అని బోధించి యంతతో విరమించె—

ధృత - దైవజ్ఞ శిరోమణీ ! కడుఁ జక్కగాఁ జెప్పితిరి. కాని, నాస్వప్నమునకును మీ ప్రశ్నమునకును స్వల్పభేద మగపట్టుచున్నది. మీరు మూఁగురనియే చెప్పినారు నా కేగురని కల చెప్పినది.

సిద్ధాం- రాజా ! నేఁజెప్పఁదగిన దింకను నవశిష్టముగ నుండఁగనే తాము సెప్పఁబూనుకొన్నారు. శేషము వినుఁడు. పిదప నొకనాఁడు మాద్రి కుంతి సన్నిధిని లేకుండఁ జూచి "నాథా ! తమకుఁ గలిగిన శాపప్రకారము నే నెఱింగియు నేను మిమ్ము నపత్యార్థమై వేడుకొనుచున్నందులకు మన్నింపుఁడు. మా యక్క కుంతి తనకుఁ జిన్ననాఁడు దుర్వాసుం డిడిన మంత్రప్రభావమునఁగదా మూఁగురఁ గొమరులఁ బడసె. సవతి నగు నా కయ్యది

యెంత దుఃఖకరమో యోజింపుఁడు. నా తోడికోడలగు గాంధారికిఁ బుత్రశత ముదయించినను నా కిందు శతాంశమేని చింతలేదు సరి కదా! పై పెచ్చు సంతోషము కూడఁ గలిగినది. ఇది సాపత్న్య దోషము. కావున మీ రెట్లేని యాపెకు బోధించి యా మంత్రము నా కుపదేశించునట్లు చేసితిరేని నేనుఁ గూడ మీ యానతింజేసి వంశకరులగు కొమరులఁ బడసి కృతార్థురాల నయ్యెద" నను టయుఁ బాండుఁడు సంతానమ్మున నింకను దనియనివాఁ డగుటం జేసి కుంతితోఁ జెప్పి యాపెకా మంత్రమిప్పించిన మద్రరాజ పుత్రియు నమ్మంత్రబలమ్మునంజేసి—

తే. గీ. అందమునయందుఁ దేజమ్మునందు మిగులఁ
బేరుఁ బెంపును గైకొన్న వేల్పు వెజ్జు
లిరువురంగూడ రప్పించి యిగురుఁబోఁడి
నకుల సహదేవు లనెడి పుత్రకులఁ గాంచె.

[విరమించుట నటించును]

ధృత - (తనలో) ఇక్కడికి శుభఫలము పరిసమాప్తమైనది కాఁబోలును. ఈ యనఘుఁడు చెప్పుట విరమించినాఁడు.

భీష్మ - సంశయించెదరేమి? శేషముగూడ వచింపుఁడు.

తే. గీ. కష్టమగుఁగాక సుఖ మగుఁగాక ప్రాప్త
మైనదానిని వచియింతు రంతె కాని
మీరు తెచ్చిపెట్టరుగదా? మీకు నేఁటి
సంశయము? సత్యమున కింత చర్చయేల?

విదు - (తనలో) పిదప నేమివిన్నను, "అతనికిఁ బుత్రు లుద్భవించి" రను వార్త వినుటచే నా శ్రవణములు కృతార్థము లైనవి.

సిద్ధా - మీరందఱును బ్రాజ్ఞులు గనుక వచించుచుంటిరికాని యితరుల కైనచో మంచియేకాని చెడ్డ చెప్పుటకు దైవజ్ఞు లొప్పరు. పదఁ పడి మాద్రింజూచి "మఱియు నొక్కకుమారుం గను" మని యాంబాలికేయుండు పలుక నాపె నాకమ్మంత్ర మొకసారికి

మాత్రమే యుపయోగించినది. కాని యింక నుపయోగించునట్లు కనుపట్టదనవుడు, గుంతింగని "యింకులకుఁ గారణమే" మన నాపె "యదిమంత్రిదోషముగాదు ఈమె బుద్ధిదోషము, ఏమన ఏకవార మిరువురఁ గోరుటచే నమ్మంత్రరాజంబు కుపితంబయ్యె" ననివచియింపఁ, దిరిగియు నుపదేశింపు మనుటయుఁ గుంతి"ఇట్టి యవివేకినుల కీమంత్ర మీఁదగ" దని నిష్కర్షగాఁ జెప్పుటయు నతండు మిన్నకుండె. పదఁపడియొక్కనాఁడు వసంతసమయ మునఁ గుంతి సన్నిధిని లేకున్నయెడ—

చ. వలదని మాటిమాటికి నివారితుఁడయ్యును గామబాణసం
చలితమనస్కుఁడై తపసిశాపము నెంచక మద్రరాట్సుతన్
గలిసి, గతాసుఁడై చనియెఁ. గాముకులై తగువారు చావునున్
దలఁప రటన్న వేతొకవిధం బగుహాని దలంప నేర్తురే?

ధృత– (దుఃఖముతో) హా! సోదరా! కురుకులమునకు వన్నె తెచ్చి యింత స్వల్పవయస్సునే యంతరించితివా?

చ. దిశలు జయించినావు ఘనతేజుల రాజుల నెల్ల నింతలో
వశముగఁజేసినావు బలవంతుల కెల్లను గుండె నీఱుగా
యశము గడించినా వకట! యమ్మునిశాపము చుట్టుముట్టి దు
ర్దశ ఘటియించెనే? యిటకుఁదమ్ముఁడ! మమ్మిఁకఁజూడరావుగా?

అయ్యో! సోదర! నీవు నాఁడు "తపస్వినైతి" నని తెల్పుచు ననుచరునిచే నంపిన నమస్కారమే మాకెల్లరకును దుదినమస్కారమా? నీవంటి భక్తిగల సోదరుఁ డెన్నిజన్మము లెత్తినను దటస్థింపఁడుగదా?

క. నేనంధుఁడనయ్యును నీ
చేనెల్లజగమ్ము నాకుఁ జేతికి వచ్చెన్
మానించి రెల్లనృపు లీ
పై నాకొక్కరుఁడుఁగూడఁ బలుకఁడు సుమ్మీ!

విదు – అన్నయ్యా! ఆయన శాస్త్రమును బట్టికదా చెప్పినాఁడు. అది

యొకప్పుడు నిజమైనను మఱొకప్పు డసత్యమును గావచ్చును. వృధాగా నెందులకుఁ జింతించెదవు ? మనచే నంపఁబడిన యను చరుఁడు వచ్చు దనుక ధైర్య మవలంబింపుము.

భీష్మ- కుమారా ! ఒక్కచో నిక్కమేయయినను విచారముతగదు. ఊఱడిల్లుము. (సిద్ధాంతి దిక్కుఁయి) పదఁపడి సంగతి నెలవిందు

సిద్ధాం- ఇఁకఁ జెప్పఁదగిన దేమున్నది. ఇట్లు తండు గతాసుండగుటయు,

తే. గీ. చెట్టువడినంతఁ జెట్టును జుట్టుకొన్న
తీవయునుబోలె నపుడు మాద్రిసుమాంగి
యానృపాలునిపైఁబడి యడలసాగెఁ
గాంతలకు నింతకన్న దుఃఖంబు కలదె ?

తే. గీ. కుంతియును నట్లొనర్చెఁ దత్సంతతియును
గరము దుఃఖించె మునివరు లరుగుదెంచి
వారి వారించి పాండుభూపతికి నుత్త
రక్రియలు దీర్చిరంత విధిక్రమమున.

మాద్రి, తనకతమున భర్తమృతి చెందెనను విచారముతోఁ బుత్రులఁ గుంతికప్పగించి యచ్చటిమునిజనులు వలదని యెన్ని విధములఁ జెప్పినను వినక సహగమనం బొనర్చె నేఁటి కీసంగతి జరిగి పదియేడు దివములైనది. ఇప్పుడో యిఁకనో ఋషివరులు గొందఱు పాండుపుత్రులను గుంతిని వెంటఁ బెట్టుకొని యిక్కడికే వచ్చుచున్నట్లు పొడకట్టినది. ఇది శాస్త్రము ననుసరించి నా వచించుట. ఆ యా గ్రహములన్నియు మీయెడలఁ గృపగల్గి మీకు సమస్తమంగళములను జేకూర్తురుగాక !

ధృత- మహాత్మా! ఇన్నిసంగతులు తెలిసిన మీకిది గోచరమగుట యొక కష్టముగాదు. కాన నడుగుచున్నాఁడను. మాతమ్ముని కొమరుల కించుమించుగ నిప్పుడెంత వయస్సుండునో?

సిద్ధాం- (లెక్కించి) రాజా ! ఇంచుమించేల ? సరిగానేచెప్పెద నవధరింపుము.

తే. గీ. పదియునా ఱేండ్లు ధర్మసంభవునివయసు
అంతకొకయేడు తక్కు వయ్యానిలజునకు
ఇంద్రసుతునకుఁ బదునాలుగేండ్లునిండెఁ
గవలకుఁ ద్రయోదశాబ్దముల్ కౌరవేంద్ర!

ధృత - అట్లయిన భీముఁడును దుర్యోధనుఁడును సమానవయస్కులు.

సిద్ధాం- సమాన వయస్కులనఁగా నొకఁడేదినమున నుద్భవించినారని యర్థము చెప్పికొనవలెను.

ధృత - ఔరా! ఈ సిద్ధాంతి పాండిత్యము! గడియలతోడను నిమిషములతోడను 'తూచా' తప్పకుండఁ జెప్పుచున్నాఁడు. కానిమ్మ. ఇందు నిజమెంతో అబద్ధమెంతో యిప్పుడే రాఁబోవు ఋషుల వలనఁ దెలిసికోఁదగు.

[ప్రతీహారి ప్రవేశించును]

ప్రతీ - జయము జయము దేవా! ఋషులుగొంద ఱొకవిధవాంగనయును నిరుపమానతేజస్కులగు నేవురుబాలురును వెంటఁజనుదేర వచ్చి ద్వారమున నున్నారు.

భీష్మ- (తనలో) ఆ బాలకులు పాండవులు. ఆమె కుంతి. నిస్సంశయము. (ప్రకాశము) ప్రవేశపెట్టుము.

ప్రతీ - చిత్తము. (నిష్క్రమించును)

[అంతఁ గుంతియుఁ బాండవులును ఋషులును బ్రవేశింతురు.]

విదు - (ఋషులతో) మహాత్ములారా! ఆ యాసనము లలంకరింపుఁడు.

(ఋషులందఱును గూర్చుందురు.)

భీష్మ- (నమస్కరించి) మహామహులగు నో ఋషిపుంగవులారా! భవద్దర్శనంబునఁ జేసి మా పుర మెల్లఁ బవిత్రమయ్యె. మా రాజ్యమును మేమును మీయధీనము. మీ రాకకుం గతమేమో? యానతీయ వేఁడుచున్నాఁడను.

విదు - (తనలో) మన సిద్ధాంతి వచించినదంతయు నిశ్చయమే. తగిన ప్రవేశమున్నచో శాస్త్రము లెన్నఁడును నసత్యములు కావు.

ఋషి- (లేచి) రాజా !

ఉ. పౌరవవంశవర్ధనుఁడు పాండునృపాలుఁడు మా వనంబులో
ఘోరతపంబుఁజేసి తనకున్ మృతికాలము రాఁగ మాద్రియన్
దారను గూడి శాపముకతమ్మున స్వర్గ మలంకరించె న
వ్వీరునిపుత్రు లేవురును విశ్వజనీనకళాధురంధరుల్.

[ధృతరాష్ట్రాదులు కన్నీరునింతురు.]

ఋషి- ఎందుకు విచారించెదరు ? అతనిం గూర్చి మీకన్న మాకు విచారింపవలసి యున్నను, విచారించి చేయునది లేక దిగమ్రింగితిమి.

తే. గీ. కొందఱకు నన్నగా మఱికొందఱకును
దమ్ముఁడుగ శిష్యభంగిఁ గొందఱకు గురువు
చందమునఁ గొందఱకు నాతఁడందు మాకు
నరమర యొకించుకయు లేక యధివసించె.

కుంతి- (తలవంచి కన్నీరు నించును.)

భీష్మ- (తనలో) వీరు దేవప్రసాదమ్మునఁ గలిగిన సంగతి యథార్థమే. అయినను లోకారాధనమునకై యీ ఋషులతోఁ గొంత ప్రసంగింపకమున్న యీ పసిబాలురను గైకొనుట యంత మంచిపని కాదు. (ప్రకాశము) స్వామీ ! మాకీ సందియముం దీర్పుఁడు. మా పాండురాజునకు మునిశాపంబు తటస్థించెఁగదా ! ఈ సంతాన మెట్లుదయించినది ?

ఋషి- మీరిట్లు సంశయింతు రని యోజించియే కదా మే మందఱమును నియ్యెడకు రావలసివచ్చినది. ఒక్కనాఁడు మే మెల్లరమును గలిసి బ్రహ్మలోకమ్మున జరుగు సభకుఁ బోవుచుండ మా తోడ నీతండు గొంతవఱకు వచ్చి రాఁజాలక మమ్ముంగాంచి, 'నే ననపత్యుఁడ నగుటచేఁ గాఁబోలు నాకీ మార్గమ్ము దుర్గమమ్ముగా నున్నది. 'అపుత్రస్య గతిర్నాస్తి స్వర్గోనైవచ' అని మీ వంటి పెద్దలు వచింతురని విచారించుచుండ, మే మాతనియెడ సస్నేహులమై దివ్యదృష్టిం జూచి "రాజా ! యెందుకు విచారించెదవు ?

నీకు దేవదత్తంబగు నపత్యంబు నిర్ణీతంబై యున్న" దని చెప్పితిమి. పదఁపడి యీ మహాభాగతో నాతండు యోజింపఁ దనకు దుర్వాసుం డిచ్చిన మంత్రంబుం జపించి యీమె యీ మూఁగురు కొమరులం గనియె. ఆ మంత్రబలముననే యీ యిరువు రను మద్రరాజపుత్రి ప్రసవించె. వీరలకు జాతకర్మము మొద లుపనయనము వఱకును మా వలననే యయ్యనఘుండు జరిగించె. (చేతఁజూపుచు)

ఉ. ఆతఁడు ధర్మరాజు యము నంశమునన్ జనియించినాఁడు ప్ర
ఖ్యాతగుణాకరుండు త్రిజగమ్ముల నీతనికీర్తి నిండు నిం
కీతనితోడఁ దుల్యుఁడు మఱెందు జనింపఁడు వాస్తవమ్ము; మీ
రీతనిచేఁ దరింతు రిది యేను దపంబునఁజేసి తెల్పితిన్.

ఉ. భీముఁడితండు లోకములు పెల్చన నొక్కట నెత్తివచ్చినన్
వే మడియించు నయ్యనిలవీర్యసముద్భవుఁ డొక్కనాఁ డితం
డీమె కరంబునుండి పడి యెత్తగు గ్రావము నుగ్గుఁజేసి నాఁ
డామెయిఁ బాలుద్రావునపు; డచ్చెరువందె మునీంద్రసంఘముల్.

మ. అతఁడే యర్జునుఁ డక్కుమారుజనకుం డాఖండలుం డింక నీ
క్షితియందొక్కటఁగాదు వీని కెచటం జేట్పాటు వాటిల్ల దు
న్నతమా చాపము చూచినంతన రిపుల్ నష్టాశులై కేలు మో
డుతు రి వ్వీరుపరాక్రమమ్మునకు నీడున్ జెప్పఁగా శక్యమే?

చ. నకులుఁ డితండు వీనిదగు నామము విన్న రిపుల్ హతాశులై
తికమక గాంత్రు; వాఁడె సహదేవుఁడు తగ్గఁడొకింతయేని య
న్నకు నొకటఁ, గవల్ కడుఁ గనందగు వీరల సొంపు దస్రపు
త్రకులు గుణాకరుల్ గడుఁదిరంబగు వీరియశంబు దిక్కులన్.

మీ కింకను ప్రమాణాపేక్ష కలదేని యద్దేవతలే సాక్ష్యమిత్తురుగాక?

[ఆకాశమువంకఁ జూచును]

(తెరలో)

చ. అగునది నిక్కవంబు ఋషు లాడుదురయ్య యసత్య మెల్లరున్
గగనమువంకఁ గన్గొనుఁడు కాలుఁడ నే ననిలుం డితండు దే
వగణవిభుండతండు సురవైద్యులు వీరు మునీంద్రు మంత్రమున్
మగువలు మమ్ముఁగూర్చి మననం బొనరింప జనించి రీసుతుల్.

[అందఱును ఆశ్చర్యముతో నాకసమువంకఁ జూచుచు నాకర్ణింతురు.]

ఋషి- (భీష్మాదులదిక్కై) ఇంతకన్నను మీకు మే మొనరింపఁదగు
ప్రియమేమి? అయిన నిట్లగుఁగాక!

[భరతవాక్యము]

మ. కలుగుఁగాక! యశమ్మనం బ్రజలకుం గాఢానురాగంబు భా
సిలెడుంగాక! సుఖమ్ము లెల్లరకు సుశ్రీ యెల్ల దేశమ్ములన్
వెలయుంగాక! యపాత్రులైన కుకవుల్ వేవేపరాభూతులై
తలవంపున్ గయికొంద్రుగాక! ఋతమే దైవారుఁగా కెల్లెడన్.

మఱియును.

ఆ. వె. పక్షపాతులైన కుక్షింభరుల యుచ్చ
యోగ మడఁగుఁగాక యోగ్యులైన
కవుల వాక్కులందుఁ గాళీమహాదేవి
నిలుచుఁగాక నిజమె గెలుచుఁగాక.

గద్య

ఇది శ్రీ కింకవీంద్ర ఘటాపంచానన విద్వత్కవి బాలకలానిధి
బాలసరస్వతీ శతావధాని తిరుపతి వేంకటేశ్వరులచే
రచియింపఁబడిన పాండవజననమ్మున
సప్తమాంకము.

ముఖ్యమగు సవరణలు.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
10	19	వసిష్ట	వసిష్ఠ
12	15	లేదో	లేదా
12	17	అనాఘా	అనఘా
13	22	వంతం	వంత
16	1	అపాద	ఆపాద
20	6	మెత	మెంత
30	25	ఒ్రిజ్ఞా	ప్రిజ్ఞా
32	23	కడిచి	కడచి
35	6	కొందుమ	కొందమ
35	6	యను	యనను
41	20	నటి	నట్టి
43	4	విలచు	వించు
43	20	దూచితే	చూచితే
46	24	హెహాయు	హైహాయు
47	8	స్పృహా	స్పహా
48	7	వంచింపు	వచింపు
53	6	భావఁ	భావుఁ
56	22	గుఱ	గుఱ్ఱ
56	24	నాయినా	నాయనా
65	21	దినిచే	దీనిచే
70	23	నేమ్మొగ	నేమొగ
76	27	సేయొ	సేయు
82	25	నెవచ	నైవచ
84	10	కలుగుఁ	కలుగుం